
వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 27 జనవరి 2026 16 పేజీలు



# మేడారంలో న్యూజిలాండ్ ప్రతినిధులు



అమ్మవార్లను సందర్శించిన మావోరి తెగ ప్రతినిధులు

గద్దల ప్రాంగణంలో హాకా నృత్య ప్రదర్శ కళాకారులతో కలిసి నృత్యం చేసిన మంత్రి సీతక్క

ములుగు బ్యూరో ప్రభాతవార్త : ప్రపంచ ప్రఖ్యాత శ్రీ సమ్మక్క-సారలమ్మ మహాజాతర సందర్భంగా సోమవారం న్యూజిలాండ్‌కు చెందిన మావోరి తెగ ప్రతినిధులు మేడారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మేడారం గద్దల ప్రాంగణంలో మావోరి తెగ వారి సంప్రదాయ నృత్యమైన హాకా" నృత్యాన్ని వారు ప్రదర్శించారు. హాకా నృత్యం అనేది మావోరి తెగలో యుద్ధానికి సిద్ధమయ్యే సమయంలో తమ సైనికుల్లో ఉత్సాహం నింపేందుకు, శత్రువుల్లో భయాన్ని కలిగించే విధంగా చేసే సంప్రదాయ నృత్యంగా ప్రసిద్ధి చెందింది.



2లో

# ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

## వరంగల్ కమీషనరెట్ కార్యాలయంలో పాల్గొన్న అధికారులు

వరంగల్ క్రైం ప్రభాతవార్త వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సీపీవో భవన ప్రాంగణంలో జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం పోలీస్ కమిషనర్ చిన్నారులు, ఇతర పోలీస్ సిబ్బందికి స్వీట్లను అందజేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



2లో

# సమగ్ర అభివృద్ధికి కృషి..





2లో

**సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం**

**రూ. 15 కోట్ల వివిధ అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు**

**అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు**

**తొర్రూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి...**

తొర్రూరు, ప్రభాత వార్త : రాష్ట్రంలోని మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని రాష్ట్ర గృహ రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డిలు అన్నారు. సోమవారం తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలో సుమారు రూపాయలు 15 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటత్ రామచంద్రునాయక్ జిల్లా కలెక్టర్ అద్వైత్ సింగ్‌లతో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శంకుస్థాపనలు చేశారు.

# మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధికి కృషి..

సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం..

రూ. 15 కోట్ల వివిధ అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు.....

తొర్రూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి.....

రాష్ట్ర హౌసింగ్, రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి....

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి...

**తొర్రూరు, ప్రభాత వార్త :** రాష్ట్రంలోని మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని రాష్ట్ర గృహ రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డిలు అన్నారు. సోమవారం తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలో సుమారు రూపాయలు 15 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటత్ రామచంద్రునాయక్ జిల్లా కలెక్టర్ అద్వైత్ సింగ్‌లతో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శంకుస్థాపనలు చేశారు. అనంతరం పట్టణంలో స్థానిక పాలకేంద్రం నుండి 1000 బైకులతో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు అనంతరం బిఆర్ కన్వెన్షన్‌లో స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన తొర్రూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ ఎన్నికల సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను, దశలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు నిర్మించుకొనుటకు ఐదు లక్షల నగదు, రెండు పడకల గదుల నిర్మాణం చేపట్టి అందించడం జరుగుతుం దన్నారు, ఈ నిర్మాణ పథకంలో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యం లో స్వయం సహాయక బృందాలలో సభ్యులుగా ఉన్న మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించి ఇల్లు నిర్మాణం కోసం ఇతర అవసరాల వ్యాపార అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు, తొర్రూరు పట్టణంలో రెండు పడకల గదుల నిర్మాణం పూర్తి చేసుకున్న బ్లాకులను ఆయన సందర్శించారు సాధ్యమైనంత త్వరగా లబ్ధిదారులకు అందించాలని అందుకు హౌసింగ్ అధికారులు రెవెన్యూ విభాగం సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, మున్సిపల్ పట్టణ పరిధిలో సుమారు 15 కోట్ల వ్యయంతో అంతర్గత రోడ్ల నిర్మాణం డ్రైనేజీలు, విస్తరణ తదితర పనుల ప్రారంభోత్సవం కోసం భూమి పూజ శంకుస్థాపనలు చేయడం జరిగిందని పట్టణాలు, గ్రామాలు అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి అధిక నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు, రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు సూచించారు ప్రతిపక్ష పార్టీకి అవకాశం ఇస్తే పట్టణ అభివృద్ధి ఆగిపోతుందని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇండ్లు ఇచ్చామని పాలకుర్తి నియోజకవర్గంకు 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని మున్సిపాలిటీలో 550 ఇవ్వడం జరిగిందని మంత్రి తెలిపారు రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి పేదవాడికి ఇండ్ల స్థలాలతో పాటు, ఇందిరమ్మ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు పేదవాడికి మంచి చేసే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు....అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం అని అన్నారు మున్సిపాలిటీల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అభివృద్ధి పనులు చేపడుతుందని తెలిపారు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని పేర్కొన్నారు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడమే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఎంపీ పిలుపునిచ్చారు పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారుఈ కార్యక్రమంలో, అదనపు కలెక్టర్ రెవెన్యూ అనిల్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, వ్యవసాయ శాఖ అధికారిని సరిత, సంబంధిత విభాగాల అధికారులు . రాష్ట్ర నాయకులు జాటోత్ నెహ్రు నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య ఉమా మురళి నాయక్, తొర్రూర్ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, నాయకులు కిషోర్ రెడ్డి, హరిప్రసాద్, డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు చాపల బాపురెడ్డి, పెదగాని సోమయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు సోమరాజశేఖర్, హమ్యా నాయక్, మేకల కుమార్ రాజేష్ యాదవ్ సురేందర్ రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# మేడారాన్ని సందర్శించిన న్యూజిలాండ్ మావోరి తెగ ప్రతినిధులు

గద్దల ప్రాంగణంలో హాకా నృత్య ప్రదర్శ కళాకారులతో కలిసి నృత్యం చేసిన మంత్రి సీత

**ములుగు బ్యూరో ప్రభాతవార్త :** ప్రపంచ ప్రఖ్యాత శ్రీ సమ్మక్క-సారలమ్మ మహాజాతర సందర్భంగా సోమవారం న్యూజిలాండ్‌కు చెందిన మావోరి తెగ ప్రతినిధులు మేడారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మేడారం గద్దల ప్రాంగణంలో మావోరి తెగ వారి సంప్రదాయ నృత్యమైన"హాకా" నృత్యాన్ని వారు ప్రదర్శించారు. హాకా నృత్యం అనేది మావోరి తెగలో యుద్ధానికి సిద్ధమయ్యే సమయంలో తమ సైనికుల్లో ఉత్సాహం నింపేందుకు, శత్రువుల్లో భయాన్ని కలిగించే విధంగా చేసే సంప్రదాయ నృత్యంగా ప్రసిద్ధి చెందింది. ఈ నృత్యంలో ముఖభావాలు, శరీర చలనలు అత్యంత ప్రభావవంతంగా ఉంటాయి. తెలంగాణ-న్యూజిలాండ్ సాంస్కృతిక మార్పిడి కార్యక్రమంలో భాగంగా పంచాయతీ రాజ్, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో మావోరి తెగ ప్రతినిధులు మేడారం మహాజాతరను సందర్శించారు. హాకా నృత్య ప్రదర్శన సందర్భంగా మంత్రి సీతక్క స్వయంగా కళాకారులతో కలిసి నృత్యం చేసి వారి ఉత్సాహాన్ని పెంచారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఆదివాసీ సంస్కృతికి దేశ సరిహద్దులు, భాషలు అడ్డుకావని, ప్రపంచంలోని ఎక్కడైనా ఆదివాసీలు అడవి, ప్రకృతి మీదే ఆధారపడి జీవనం సాగిస్తారని అన్నారు. ఆదివాసీ జీవన విధానం, విశ్వాసాలు ప్రపంచవ్యాప్తంగా ఒకే తత్వాన్ని ప్రతిబింబిస్తాయని ఆమె పేర్కొన్నారు. అనంతరం మావోరి తెగ ప్రతినిధులను గద్దల వద్దకు తీసుకెళ్లి వన దేవతల దర్శనం చేయించారు. సమ్మక్క-సారలమ్మ వన దేవతల వైభవం, చరిత్రను మంత్రి సీతక్క స్వయంగా వారికి వివరించారు. ఈ సందర్భంగా బంగారం, వన దేవతల ప్రసాదాన్ని అందజేసి మావోరి తెగ ప్రతినిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

## వరంగల్ కమీషనరేట్ కార్యాలయంలో పాల్గొన్న అధికారులు

వరంగల్ క్రైం జనవరి 26 ప్రభాతవార్త :

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సీపీవో భవన ప్రాంగణంలో జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం పోలీస్ కమిషనర్ చిన్నారులు, ఇతర పోలీస్ సిబ్బందికి స్వీట్లను అందజేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఈ రోజు మన అందరి హృదయాల్లో దేశభక్తి భావనను నింపే ప్రత్యేకమైన రోజని అన్నారు. ప్రతి సంవత్సరం జనవరి 26న మనం గణతంత్ర దినోత్సవాన్ని ఎంతో గౌరవంగా, ఆనందంగా జరుపుకుంటామని తెలిపారు. .ఈ రోజు కేవలం ప్రభుత్వ వేడుక మాత్రమే కాదు, భారతదేశంగా మనం కలిసి నిలబడి ఉన్న గర్వానికి ప్రతీక. స్వాతంత్ర్యం తర్వాత మనమే మనకు చట్టాలను రూపొందించిన రోజని గుర్తు చేశారు. గణతంత్ర దినోత్సవం వచ్చినప్పుడు ప్రతి భారతీయుడి మనసులో ప్రత్యేకమైన భావోద్వేగం కలుగుతుందని అన్నారు. ఇప్పటికే మనం 76వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటు



న్నాం. ఇన్ని సంవత్సరాలుగా భారతదేశం అనేక సవాళ్లను ఎదుర్కొంటూ, ఎన్నో విజయాలను సాధిస్తూ ముందుకు సాగుతోంది. రాజ్యాంగం చూపించిన మార్గంలో నడుస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుంటూ, ఒక బలమైన దేశంగా ఎదిగింది. ఈ రోజు మనకు గతాన్ని గుర్తు చేసే రోజు మాత్రమే కాదు, భవిష్యత్తుపై ఆశలను నింపే రోజు కూడా మనం ఎక్కడి నుంచి ప్రారంభించామో, ఈ రోజు ఎక్కడ ఉన్నామో ఆలోచించుకునే సందర్భమే ఈ గణతంత్ర దినోత్సవం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ కవిత, , అదనపు డీసీపీలు రవి, ప్రభాకర్ రావుతో పాటు ఏసీపీలు ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# కార్పొరేట్ శక్తులకు మోడీ ప్రభుత్వం ఊడిగం

## ఎస్ కె ఎం ఆధ్వర్యంలో రైతు సంఘాల బైక్ ర్యాలీ

వరంగల్ సిటి జనవరి26 ప్రభాతవార్త

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతు, కూలి వ్యతిరేక చట్టాలను రూపొందించి పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతూ ఊడిగం చేస్తున్నదని సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్ కె ఎం) రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్, జిల్లా కన్వీనర్లు సోమిరెడ్డి శ్రీనివాస్ రాచర్ల బాలరాజు ఏఐసిటియు రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నర్ర ప్రతాప్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి లు ఆందోళన వ్యక్తం చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా వరంగల్ లోని హెడ్ పోస్టాఫీసు సెంటర్ లో నిరసన చేపట్టి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వదేశీ నినాదం తో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ఒకే దేశం ఒకే విధానం అంటూ దేశాన్ని దోచుకునే పెట్టుబడుదారులకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాల రూపకల్పన చేస్తున్నారు. ఉత్పత్తిలో కీలక భూమిక పోషించే కార్మిక వర్గాన్ని వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ అధికార పబ్బం గడుపుకుంటున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వికసిత్ భారత్ జి రామ్ జి పథకంగా మార్చి కేంద్ర వాటాను 60 శాతానికి తగ్గించి రాష్ట్ర వాటాను 40 శాతానికి పెంచి వ్యవసాయ కార్మికులకు తీవ్రమైన నష్టాన్ని చేకూర్చుతున్నదన్నారు. నూతన విత్తన, విద్యుత్ చట్టాలను రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కార్మిక సంఘాల జిల్లా నాయకులు ఐతం నాగేష్, సోమిడి సాంబయ్య, మహమ్మద్ మెహబూబ్ పాషా, మొకిడే పీరయ్య, పరిమళ గోవర్ధన్, రాజు, ఎగ్గని మల్లికార్జున్, రఫీ, బొజ్జం కమలాకర్, రాజు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు



**బచ్చన్నపేట, జనవరి 26 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలకేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లోనూ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ హుస్సేన్ జెండా ఆవిష్కరించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మమతాబాయ్, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఎస్.కే.హమీద్ , పీఏసీఎస్ లో జనగామ అసిస్టెంట్ రిజిస్టార్ కోర్నియాలెస్, మండల వ్యవసాయశాఖ కార్యాలయం రైతువేదికవద్ద వ్యవసాయశాఖ అధికారి విద్యాకర్‌రెడ్డి, మండల ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ శ్రీనివాస్, సెంట్రల్ బ్యాంక్‌లో మేనేజర్ గోపీనాయక్, ఐకెపి కార్యాలయంలో ఏపీఎం రవి, ఎంఈఓ కార్యాలయంలో వెంకట్ రెడ్డి, బచ్చన్నపేట గ్రామపంచాయతీలో సర్పంచ్ అల్వాల నర్సింగరావు, మండలకేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ గద్దెవద్ద మహాత్మచారి, బీఆర్ఎస్ పార్టీ గద్దెవద్ద గంధమల్ల నరేందర్, బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మహేష్, సీపీఎం కార్యాలయంవద్ద బెల్లంకొండ వెంకటేష్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు వద్ద మేనేజర్ రాజు, పశు వైద్యశాల అధికారి నాగ ప్రసాద్, ఎస్సీ హాస్టల్ లో వార్డెన్ గొర్రె మహేందర్, పలు గ్రామాలలోనూ గ్రామపంచాయతీల వద్ద నూతన సర్పంచులు, పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ కేంద్రాల వద్ద అంగన్వాడీ టీచర్లు జెండా ఆవిష్కరణలు ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**రఘునాథపల్లి, జనవరి 26 ప్రభాతవార్త :**

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. రఘునాథపల్లి మండలంలో పల్లె పల్లెల్లో వాడవాడల్లో జాతీయ జెండాలు రెపరెపలాడాయి. రూరల్ సర్కిల్ కార్యాలయం వద్ద సిఐ శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ కార్యాలయం వద్ద నాయబ్ తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో శ్రీనివాస్ గుప్తా, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై నరేష్ యాదవ్, మండల గ్రామపంచాయతీవద్ద సర్పంచ్ బొల్లం ఉమారాణి, బస్టాండ్ సమీపంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ వై.కుమార్‌గౌడ్, మాజీ జెడ్పిటిసి బొల్లంఅజయ్ మణికంఠ, కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండలపార్టీ అధ్యక్షులు రవిగౌడ్ జాతీయ జెండాను ఎగురవేశారు.

– సీఐ శ్రీనివాసరెడ్డికి ఉత్తమ సేవాపురస్కారం..:

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పోలీస్ శాఖలో విశేష సేవలందించిన జనగామ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డిని ప్రభుత్వం ఉత్తమ సేవా పురస్కారంతో గౌరవించింది. సోమవారం జనగామ జిల్లాకేంద్రంలో నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో భాగంగా జనగామ జిల్లా కలెక్టర్, డిసిపి చేతుల మీదుగా ఆయన ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా సీఐ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పోలీస్‌శాఖలో వృత్తిపరమైన నైపుణ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుంటూ ప్రజలకు మరింత చేరువగా ఉండి సేవలు అందిస్తానని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.

## క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి

**బచ్చన్నపేట, జనవరి 26 ప్రభాతవార్త :**

క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని మాజీ సర్పంచులఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల మాజీఅధ్యక్షుడు, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు చల్లా శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బచ్చన్నపేట మండలంలోని గోపాల్‌నగర్ గ్రామపంచాయతీలో సంక్రాంతి సంబరాల సందర్భంగా సర్పంచ్ పేరబోయిన కళ్యాణి పరుశురాములు, ఉపసర్పంచ్ చింతల కర్ణాకర్‌లు ఏర్పాటుచేసిన ఆట పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సర్పంచ్ ఫోరం మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, రైతు సమన్వ సమితి మాజీ అధ్యక్షుడు చల్ల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి గ్రామ ప్రజలతోపాటు పెద్దలు సహకరించాలని కోరారు. గ్రామంలో ఎలాంటి సహాయం చేయడానికి ముందు ఉంటానని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతల కరుణాకర్, మాజీ సర్పంచ్ మధుప్రసాద్, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు బోమ్మ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## రెయిన్‌బో యూత్ అధ్యక్షుడిగా గోరంతల రాజేంద్రప్రసాద్

**తరిగొప్పుల, జనవరి 26 ప్రభాతవార్త :**



రెయిన్బో యూత్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా గోరంతల రాజేంద్రప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు సమావేశమై, యువత ఐక్యత, సామాజిక సేవా కార్యక్రమాలు, విద్య–ఉద్యోగ అవకాశాలపై దృష్టి సారించాల్సిన అవసరాలపై చర్చించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు గోరంతల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, రెయిన్బో యూత్ అసోసియేషన్‌ను మరింత బలోపేతంచేసి యువతకు మార్గదర్శకంగా నిలుస్తామని, సామాజిక సేవలు, అవగాహన కార్యక్రమాలు, యువత సంక్షేమ కార్యక్రమాలను ప్రాధాన్యంగా చేపడతామని తెలిపారు. సంఘం సభ్యులందరి సహకారంతో సంస్థ పేరు ప్రతిష్టలను పెంచేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ ఎన్నికల సందర్భంగా సంఘం సభ్యులు గోరంతల రాజేంద్రప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో రెయిన్బో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వారు పేర్కొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందచేత



**నర్మెట, జనవరి 26 ప్రభాతవార్త :**

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అద్విత్ ఫ్యామిలీ రెస్టారెంట్ నర్మెట్ట పోలు రాజు ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల ఆగపేట గ్రామంలో విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా గెలిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో అగపేట సర్పంచ్ డా.పగిడిపాటి రాజు, ఉపసర్పంచ్ సోక్కం అనిల్, గ్రామపంచాయతీ సెక్రటరీ పూలశ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండీ. మొహస్సిన్, ఉపాధ్యాయులు, గ్రామ వార్డ్ మెంబెర్స్ యువత పాల్గొన్నారు.

## కలెక్టర్‌చే ఉత్తమ అవార్డులు అందచేత



**నర్మెట, జనవరి 26 ప్రభాతవార్త :**

నర్మెట మండల కేంద్రంలోని 108 పైలెట్స్‌కు 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా రాజేష్, రఘు ఉత్తమ పైలెట్‌లుగా




సోమవారం ప్రశంసాపత్రాలు అందుకున్నారు. అలాగే ఎంఈఓ ఐలయ్య సేవలను గుర్తించి కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు.

## నేరాలు-దారుణాలు

### ఉరివేసుకుని వ్యక్తి మృతి

**నెల్లికుదురు, జనవరి 26, ప్రభాతవార్త**



మండల కేంద్రానికి చెందిన వ్యక్తి ఉరివేసుకుని మృతి చెందినట్లు స్థానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపారు. ఎస్సై విలేకరులతో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి....మండల కేంద్రానికి చెందిన మృతుడు వీరగాని ఉప్పలయ్య(45) సోమవారం మండల కేంద్రానికి చెందిన పులికుంట చెర్వు శివారులో సర్కారు తుమ్మచెట్టుకు ఉరివేసుకుని మృతిచెందాడని, మృతుడు ఇటీవల తనకు పెద్దమ్మ అవుతున్న మండల కేంద్రానికి చెందిన వీరగాని రాధమ్మ హత్యకేసులో జైలుకు వెళ్ళి వచ్చినాడని తెలిపారు. జైలుకు పోయి వచ్చినప్పటినుండి మృతురాల పాలివాండ్లు వీరగాని వెంకన్న, సూధగాని ఉపేందర్‌లు కలిసి రాధమ్మ హత్య కేసులో తరచూ గొడువపడ్తుండే వారని, ఈ క్రమంలో ఈ నెల 21న సదరు వ్యక్తులు మృతుడితో గొడవపడ్డారని, ఈ విషయంలో సదరు వ్యక్తులు ఎప్పటికైనా తనను చంపుతారని మనస్సులో పెట్టుకుని భయపడి క్షణికావేశంలో ఉరివేసుకుని చనిపోయినట్లు తెలిపారు. మృతుని బార్య వీరగాని సోమక్క ఇచ్చిన పిర్యాధి ప్రకారం...మృతుని మృతునిపై అఇద్దరు వ్యక్తులు చంపి ఉండొచ్చని అనే అనుమానం ఉందని, మరే ఇతర కారణాలతో ఐనా మృతుడు చనిపోయి ఉండొచ్చని అనుమానం ఉందనే విషయంపై కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా ఆర్ట్స్ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు





**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 26 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విభాగాలకు చెందిన విద్యార్థులు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశప్రజలకు ఇచ్చిన హక్కులు, బాధ్యతలు, ప్రజాస్వామ్య విలువలను విద్యార్థులు అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వేడుకల్లో కళాశాల వైస్ ప్రిన్సిపల్, రెహమాన్, సహాయక రిజిస్ట్రార్ శ్రీలత, విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ విలువలు కాపాడాలి

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 26 ప్రభాతవార్త :**



కేయూ ఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణ అనంతరం ఎన్జీవో ప్రెసిడెంట్ బూర నవీన్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ విలువలను కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వల్లాల తిరుపతి, మొహ్మద్ యునస్, ఎతిరాజుల సతీష్ బాబు, తాటి దామోదర్, బి. కృష్ణ వేణి, ఫైనాన్స్ ఆఫీసర్ హబీబుద్దీన్, ఆడిట్ ఆఫీసర్ ఎల్.రాము, రిటైర్డ్ ఉద్యోగనాయకులు నారాయణరావు, చుక్కరావు, ఎల్లయ్య, నాల్గవ తరగతి ఉద్యోగ సంఘం నాయకులు గుమ్మయ్య, బొక్క మొగిలి, అంకుష్, తిరుమల్‌సింగ్, వలిపాషా, ఉద్యోగులు పాల్గొన్నారు.




# భక్తుల సౌకర్యార్థం కాటారంలో 'మేడారం' ప్రత్యేక బస్సులు

-భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందు

-మేడారం జాతర ప్రత్యేక బస్టాండ్ ప్రారంభం

కాటారం, జనవరి 26, ప్రభాతవార్త

ప్రపంచ ప్రసిద్ది గాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం కాటారం మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సు స్టాండ్‌ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. జాతరను పురస్కరించుకొని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ అధికారుల అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈప్రారంభోత్సవ



కార్యక్రమంలో భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్(డిఎం) ఇందు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..జాతరకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిఃఉంచుకుని ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచామని, ప్రయాణికులు సురక్షితంగా మేడారం చేరుకోవడానికి ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలని కోరారు. భక్తుల కోసం తాగునీరు. నీడ వంటి కనీస సౌకర్యాలు బస్టాండ్ వద్ద కల్పించాలని స్థానిక నాయకులు అధికారులను కోరారు. జాతర ముగిసే వరకు ఈ ప్రత్యేక బస్సు సర్వీసులు నిరంతరాయంగా కొనసాగుతాయని ఆర్టీసీ అధికారులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిపో సూపర్‌వైజర్‌లు రాంప్రసాద్, జీఆర్ రెడ్డి, కాటారం, ప్రతాపగిరి సర్పంచ్‌లు పంతకాని సడవలి, పూర వెంకటేశ్వర రావు, కాటారం ఉపసర్పంచ్ కొంగొర్ల బానయ్య, వార్డు సభ్యులు మానెం రాజబాబు, మంత్రి సునీల్‌తో పాటు బుర్ర లక్ష్మణ్, ఇతర అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం సామాన్యుడి వజ్రాయుధం

-కాటారం డిఎస్పీ సూర్యనారాయణ

-ఘనంగా ఆర్టీఐ కార్యలెండర్ ఆవిష్కరణ

కాటారం, జనవరి 26, ప్రభాతవార్త



ప్రభుత్వ పాలనలో పారదర్శకతను పెంపొందించడానికి, అవినీతి నిర్మూలనకు సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ) ఒక శక్తివంతమైన ఆయుధమని కాటారం డిఎస్పీ సూర్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం కాటారం డిఎస్పీ కార్యాలయంలో 'యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ' రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ సూర్యనారాయణ మాట్లాడుతూ..సామాన్య పౌరుడు సైతం ప్రభుత్వ కార్యకలాపాలను ప్రశ్నించేలా, జవాబుదారీతనం కోరేలా ఈ చట్టం తోడ్పడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈచట్టంపై అవగాహన పెంచుకోవాలని, ప్రజాస్వామ్య బలోపేతానికి ఇది ఎంతో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఆర్టీఐ కాటారం సబ్ డివిజన్ కన్వీనర్ చింతల కుమార్ యాదవ్, జిల్లా సభ్యుడు ముక్కెర వెంకటస్వామి గౌడ్, ఇతర పోలీస్ సిబ్బంది, ఫోరం ప్రతినిధులు పాల్గొన్నారు.

## దేశ భక్తిని చాటుకున్న పద్మశాలీలు

-పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ

కాటారం, జనవరి 26, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈకార్యక్రమంలో సంఘం నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పద్మశాలి కుల సంఘం నాయకులు మాట్లాడుతూ..అనేక మంది త్యాగధనుల పోరాట ఫలితంగా మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని, బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం వల్లనే నేడు మనమందరం సమాన హక్కులతో జీవిస్తున్నామని కొనియాడారు. కుల వృత్తుల వారు, ముఖ్యంగా పద్మశాలీలు విద్యా, ఆర్థిక రంగాల్లో రాణించాలని, రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం పద్మశాలి సంఘ సభ్యులకు, స్థానిక ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈకార్యక్రమంలో పద్మశాలి కుల సంఘం రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పలి అశోక్, దాసరి గట్టయ్య, మాచర్ల రాజేందర్, వలుస వెంకటేశ్వర్లు, దోమల సత్యనారాయణ, రాజబాబు, రాజశేఖర్, పల్నాటి రాజయ్య, బలరాంలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## బాబు పారామెడికల్ కళాశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కరస్పాండెంట్ తాటి శ్రీనివాస్ గౌడ్

కాటారం, జనవరి 26, ప్రభాతవార్త



బాబు పారామెడికల్ కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈకార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ తాటి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్, డైరెక్టర్ షకీల్ అహ్మద్, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, బాపురెడ్డిలు హాజరయ్యారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, బృంద ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ షకీల్ అహ్మద్ మాట్లాడుతూ..ప్రస్తుత కాలంలో పారామెడికల్ కోర్సులకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. పారామెడికల్ కోర్సులు చదవడం వల్ల విద్యార్థులు అతి తక్కువ కాలంలోనే మంచి ఉపాధి అవకాశాలను పొందవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కళాశాల సాధించిన విజయాలను గుర్తు చేశారు. ముఖ్యంగా గ్రూప్-2, డిఎంఎల్‌టి కోర్సులు పూర్తి చేసిన తమ కళాశాల విద్యార్థులు, 100కు పైగా ప్రముఖ ఆసుపత్రులలో సుమారు 300మంది పైగా ఉద్యోగాలు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

-కాటారం పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక

-పిహెచ్‌సీలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..

-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక

కాటారం, జనవరి 26, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సీ)లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక ఆవిష్కరించారు. అనంతరం ఆమె జాతీయ జెండాకు సెల్యూట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మౌనిక మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల త్యాగఫలమే నేటి స్వేచ్ఛా భారతావని అని కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. వైద్య వృత్తిలో ఉన్నవారు రోగులకు సేవలందించడమే పరమావధిగా భావించాలని, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి తమ సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం అందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌనికతో పాటు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ తిరుపతి రెడ్డి, సుమన్, స్టాఫ్ నర్స్ కృపావరం, మహిళా హెల్త్ సూపర్వైజర్లు పద్మావతి, సరళ పాల్గొన్నారు. అదేవిధంగా హెల్త్ అసిస్టెంట్లు సమ్మయ్య, కాపర్తి రాజు, మహిళా హెల్త్ అసిస్టెంట్లు సుజాత, మనోరమ, లక్ష్మి, నాగరాణి, పద్మ, కుమ్మరి రజిత, శ్యామల, జె.శ్యామల, ఇతర పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాటారం మండలంలో మిన్నంటిన గణతంత్ర దినోత్సవ వేడుకలు

-ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

-గ్రామ గ్రామాన దేశభక్తి చాటిన కాటారం మండల ప్రజలు

కాటారం, జనవరి 26, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును పురస్కరించుకుని అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు.

-ప్రభుత్వ కార్యాలయాల్లో..



మండల పరిషత్ కార్యాలయం ఎంపిడిఓ అడ్డూరి బాబు, తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నాగరాజు, పోలీస్ స్టేషన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయాల్లో మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య, ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

-గ్రామ పంచాయతీల్లో..: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు వేడుకలను నిర్వహించారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని దేశభక్తిని చాటారు. ఆయా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో అలరించగా, అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.

-రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో..: మండలంలోని వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద ఆయా పార్టీల అధ్యక్షులు, ముఖ్య నాయకులు జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టారు. దేశ సమగ్రతను, ఐక్యతను కాపాడడంలో రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, పోలీసులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# పురపోరుకు సిద్ధమవుతున్న పార్టీలు

**-గెలుపు గుర్రాల కోసం కసరత్తు**

**-ఇంటింటా ప్రచారం**

**నిర్వహిస్తున్న ఆశావాహులు**

నర్సంపేట, జనవరి 26, ప్రభాతవార్త

మున్సిపల్ ఎన్నికల నిర్వాహణ కోసం ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్న క్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎంతో ప్రాధాన్యత కలిగిన నర్సంపేట మున్సిపాలిటీపై జెండా ఎగరవేయడం కోసం ప్రధాన పార్టీలు అయిన కాంగ్రెస్, బిఆర్ఎస్ తీవ్ర ప్రయాత్నాలు మొదలుపెట్టాయి, గతంలో 24 వార్డులున్న నర్సంపేట మున్సిపాలిటీలో ప్రభుత్వం పట్టణ పరిధిని పెంచడం కోసం 8 గ్రామాలను విలీనం చేసింది.దీంతో ఆరు వార్డులు కొత్తగా ఏర్పడగా మొత్తం 30 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నారు. 2013 మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోగా మొట్టమొదటి చైర్మన్‌గా పాలాయి రవికుమార్ నియమించబడ్డారు. అనతి కాలంలోనే రామ్‌చందర్ పార్టీ పిరాయింపు చేసి బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లారు. ఆ కొద్ది రోజులకే రామ్‌చందర్ హఠాత్తుగా మరణించడంతో నాగెల్లి వెంకటనారాయన చైర్మన్ పదవి చేపట్టారు. తిరిగి 2020లో జరిగిన ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటిని కైవసం చేసుకోగా గుంటి రజిని కిషన్ చైర్మన్ పదవి చేపట్టారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగుతుండగా ఈ సారి ఎలాగైనా మున్సిపాలిటిని కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర ప్రయత్నం చేస్తుండగా ప్రతిపక్ష పార్టీ అయిన బిఆర్ఎస్ సైతం మున్సిపల్‌పై గులాబి జెండా ఎగురవేయాలని కసరత్తు చేస్తుంది. సుమారు 60వేల జనాభ కలిగిన నర్సంపేట మున్సిపాలిటి పరిధిలో 40968మంది ఓటర్లు ఉన్నారు. 30 వార్డులలో 16వార్డులు గెలిచి పార్టీ చైర్మన్ కైవసం చేసుకోనుంది. నేడో రేపో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందనే ఊహాగానాలు వెలువడుతుండటంతో ఆయా పార్టీల నాయకులు వార్డులలో ఇంచార్జులను నియమించి బలమైన అభ్యర్థుల కోసం వెతుకులాట మొదలుపెట్టారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నిర్వహించి సూచనలు చేశారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సైతం పట్టణ స్థాయి సమిక్షా సమావేశాలు నిర్వహించి నాయకులకు తగిన సూచనలు ఇచ్చారు. ఎమ్మెల్య దొంతి మాధవరెడ్డి ఇటీవల కాలంలో రూ.85 కోట్ల నిధులు మంజూరి చేయించి పట్టణంలోని అన్ని వార్డుల్లో సీసీ రొడ్లు సైడు కాల్వల నిర్మాణాలు చేపడుతుండగా బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ ఇంటింటా బాకీ కార్డులను పంపిణి చేస్తుంది. అనుకోని విధంగా పట్టణంలో మహిళల కోసం మాధవరెడ్డి పట్టణ పేదరిక నిర్మూలనలో భాగంగా రూ.60 కోట్ల రుణాలతో పాటు రూ.కోటిన్నర పావులా వడ్డీని సైతం మంజూరి చేయించారు. అదేవిధంగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలందరికి చీరల పంపిణి కార్యక్రమంతో పాటు నీటి సౌకర్యం కోసం పనులను మొదలు పెట్టడంతో పట్టణంలోని మహిళలంతా ప్రభుత్వంపై నమ్మకంతో ఉంటూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. పదేండ్ల కాలంలో బిఆర్ఎస్



పార్టీ కోట్ల నిధులు తెచ్చి అభివృద్ది చేశామని చెబుతున్నప్పటికి కంటికి కనవడే పనులు కానరాకపోవడం, పట్టణంలో ఒక డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని పరిస్థితి ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి పట్టణంలో 700 ఇండ్లు మంజూరి చేయించి, అర్హులైన వారికి రేషన్ కార్డులు సైతం మంజూరి చేయించారు. ఆరు గ్యారంటీల అమలు తమను తప్పనిసరి గెలిపిస్తాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు భావిస్తుండగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాత్రం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ విస్మరించింది. పట్టణ ప్రజలు తమనే ఆదరిస్తారనే నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ పోరును ఎంతో ఛాలెంజ్‌గా తీసుకున్న ఇరు పార్టీల నాయకులు పకడ్బంధీ ప్రణాళికతో ముందుకు సాగుతూ ఇప్పటికే పలు వార్డులలో అభ్యర్థుల ఎంపికను చేపట్టారు. నోటిఫికేషన్ రాగానే తాడోపేడో తేల్చుకోవడం కోసం రెండు పార్టీలు సిద్దం అవుతుండగా ఈ సారి తమ బలాన్ని చాటుకోవడం కోసం బిజెపి పార్టీ సైతం అభ్యర్థులను బరిలో నిలిపేందుకు సన్నాహాలు చేస్తుంది. ఏదేమైనప్పటికి ప్రధాన పోటి రెండు పార్టీల మధ్యనే ఉంటుంది. ఇదిలా ఉంటే చైర్మన్ బీసీ మహిళకు రిజర్వేషన్ రావడంతో ఈ పదవి ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే.

## చికిత్స కోసం ఆర్థిక సహాయం అందజేత



చెన్నారావుపేట, జనవరి 26, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో యువకుడి వైద్య ఖర్చు లనిమిత్తం దాతలు సోమవారం ఆర్థిక సహాయం అందించారు. గ్రామ కొసనాడ కి చెందిన రాధారపు గణేష్ గత కొద్ది రోజుల క్రితం గ్రామంలో జరిగిన గొడవలో తీవ్రంగా గాయపడి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో వైద్య ఖర్చుల నిమిత్తము ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని గ్రామంలోని ప్రజలు ,చందాలు వేసుకొని ముందుకు వచ్చారు వచ్చిన రూ 64000 వేలు గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో వారి కుటుంబానికి అందించి మనోధైర్యాన్ని కల్పించారు. మెరుగైన వైద్యం అందేలా తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు రాసమల్ల రజితసతీష్, రాజు రాధిక, మూడు రమేష్, యువకులు ఉప్పునూతుల రాజు, ననుమాస సాయికుమార్, రాయరాకుల శ్రీకాంత్,వర్ధె వంశీ, వైనాల అశోక్, గుగులోతు రాజేందర్,భుక్య రాజు,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఖాదర్‌పేటలో గ్రామ సభ



చెన్నారావుపేట, జనవరి 26, ప్రభాతవార్త

మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. మేరగావ్ మేరీ దరోహర్ సాంస్క ృతిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ కూడా సంధ్య మహేందర్ అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటు చేశారు. గ్రామానికి సంబంధించిన పాలు అంశాల పైన ముందుగా చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. సమస్యలు పరిష్కరించి మౌలిక వసతులు కల్పించడం లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కాదా అంతముందు సర్పంచ్ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జండా ఆవిష్కరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చాపల మధుకర్, పంచాయతీ కార్యదర్శి రమేష్, వార్డు సభ్యులు లతా రమేష్, వడ్డే కూసా కోమల, అరిగెలా అరుణ, కేశపాక కొమ్మలు, పెండ్లి ఐలయ్య, వడ్డే లలిత, అరిగెల రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పెంతల రాజు, కూస వెంకట్ రెడ్డి, ఉప్పుల దేవేందర్, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు రాజేందర్, మేడిద అశోక్ పాల్గొన్నారు.

# మండలంలో రెపరెపలాడిన జాతీయ జెండా

చెన్నారావుపేట, జనవరి 26, ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామాల్లో జాతీయ జెండా సోమవారం రెపరెపలాడింది 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ అబిద్‌అలీ మండల పరిషత్ లో ఎంపీడీవో వెంకట సాయి శివానంద్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ లక్ష్మణమూర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని డాక్టర్ సరోజ వ్యవసాయ కార్యాలయంలో ఏవో గోపాల్ రెడ్డి, ఐకెపిలో ఏపిఎం తిలక్, కస్తూర్బాలో స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, మోడల్ పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, చెన్నారావుపేట అమీనాబాద్ సహకార



సంఘాల్లో సీఈవోలు రవి, రమేష్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం పావమ్మ చెన్నారావుపేట గ్రామపంచాయతీలో సర్పంచ్ కంది శ్వేతలు జాతీయ జెండాలు ఎగురవేశారు. అలాగే సిద్ధార్థ గురుకులంలో కరస్పాండెంట్ కంది గోపాల్ రెడ్డి, జాగృతి విద్యానికేతన్ లో కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ, కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి కార్యాలయాల్లో అధ్యక్షులు



సిద్దన రమేష్, బాల్నే వెంకన్న, రాజశేఖర్‌లు జెండావిష్కరణ చేశారు. అలాగే అన్ని గ్రామ పంచాయతీలు ఆటో యూనియన్, హమాలి, మహిళా సంఘాలు, తాపీ మేస్త్రి సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేశారు.

## దొంతి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన మాజీ చైర్మన్

నెక్కొండ, జనవరి 26, ప్రభాతవార్త



శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారితో పాటు గరికపాటి కృష్ణ రావు, రావుల భాస్కర్ రెడ్డి, దుగ్గి వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రావు, మల్లంపాటి సంజీవ రెడ్డి, మువ్వా పిచ్చి రెడ్డి, రాపాక శ్రీనివాస్, తంగిరాల మోహన్ రెడ్డి, దుగ్గి రమణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బేతెల్లి మహేష్, ఇదునూరి శ్రీనాద్, మోడమ్ రాజు, వజ్రాల లింగారెడ్డి, ఇదునూరి రామచంద్రర్, బికిరెడ్డి, శేషి రెడ్డి, మాలోత్ వీరన్న, గణేష్ రవి, రాజేష్, మాలోత్ రవి, ఇండ్ల కిషోర్, ఇదునూరి కృష్ణ, రామరావు లక్ష్మినారాయణ వీరికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లో కి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాధవరెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజా పాలన లో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మండల అధ్యక్షులు బక్కి అశోక్, సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కోశాధికారి కెవి సుబ్బారెడ్డి, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మార్కెట్ డైరెక్టర్లు రావుల మైపాల్ రెడ్డి, బొమ్మెర బోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు

## గణతంత్ర దినోత్సవ జాతీయ పతాకాన్ని ఎగురవేసిన 63వ డివిజన్ కార్పొరేటర్

కాజీపేట జనవరి26(ప్రభాతవార్త)

కాజీపేట మండలం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసిన 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి తో పాటు 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల.రవీందర్ యాదవ్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పసునూరి.మనోహర్ హనుమకొండ జిల్లా మైనార్టీ వైస్ చైర్మన్ ఎం.ఏ.షబ్బీర్ 63వ డివిజన్ మైనార్టీ అధ్యక్షులు, మహ్మద్ బిలాల్ ఖురేషి సయ్యద్, ఆసిఫ్ ఎండి.షాకీర్ ఓగుల పోగుల.రాకేష్, రాజేందర్, లంబు.రాము అస్మ తైసిన్ బొందియాల్,యాదవ్,రాము, పాల్గొన్నారు.

### ఆర్ డి ఓ కు ఉత్తమ ఎన్నికల అధికారి పురస్కారం.

చందూరు,జనవరి26,ప్రభాతవార్త:

జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఆదివారం హైదరాబాదులోని రవీంద్ర భారతి లో జరిగిన కార్యక్రమంలో ఓటరు నమోదు,ఓటరు అవగాహన,ఎన్నికల నిర్వహణలో ఉత్తమ ప్రదర్శన కనబరిచినందుకుగాను చ ఆర్‌డిఓ వందనపు శ్రీదేవికి మునుగోడు నియోజకవర్గస్థాయి ఉత్తమ అవార్డును రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని చేతుల మీదుగా అందజేశారు.

## భారత రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలి



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 26 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ వివేకానంద పరిశోధక విద్యార్థుల హాస్టల్లో 77వ గణతంత్ర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ హాస్టల్ సంచాలకులు డాక్టర్ ఎల్పీ రాజకుమార్ హాజరై జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ భారత రాజ్యాంగ ఫలాలు అందరికీ అందే విధంగా యూనివర్సిటీ స్కాలర్స్ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ పరిశోధక విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# మద్దులపల్లిలో మిన్నంటిన గణతంత్ర వేడుకలు

-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ ఎల్పుల సరిత
-విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ చేసిన సర్పంచ్ దంపతులు



**మహదేవపూర్, జనవరి 26, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మద్దులపల్లి గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం నాడు అత్యంత వైభవంగా జరిగాయి. గ్రామవ్యాప్తంగా దేశభక్తి ఉప్పొంగింది. ఉదయాన్నే మద్దులపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. "భారత్ మాతాకీ జై" అంటూ విద్యార్థులు చేసిన నినాదాలు, ఆలపించిన జాతీయ గేయంతో మద్దులపల్లి పురవీధులు మార్మోగాయి.

**-ఘనంగా జెండా ఆవిష్కరణ..**

ర్యాలీ అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయానికి చేరుకున్న సర్పంచ్ ఎల్పుల సరిత, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు మరియు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గుర్తెరిగి నడుచుకోవాలని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

**-సాంస్కృతిక ప్రదర్శనలు..విద్యార్థులకు ప్రోత్సాహం...**

పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలాపనలు హాజరైన వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను చూసి సంతోషించిన సర్పంచ్ ఎల్పుల సరిత, తన సొంత నిధులతో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లను పంపిణీ చేశారు. చదువులో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆమె విద్యార్థులను కోరారు. సర్పంచ్ చేసిన సేవా కార్యక్రమాలను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందిస్తూ ఆమెకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, యువకులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# ముప్పన్నెల నీడన మురిసిన బాల్యం..

-దేశభక్తిని చాటుకున్న ఉపసర్పంచ్ సుధీర్ కుమార్
-చిన్నారులతో కలిసి ముప్పన్నెల జెండా పండుగ..



**మహదేవపూర్, జనవరి 26, ప్రభాతవార్త** దేశవ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా కాళేశ్వరం ఉపసర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. కేవలం అధికారిక కార్యక్రమంగా కాకుండా, రేపటి పౌరులైన చిన్నారుల్లో దేశభక్తిని నింపేలా ఆయన ఈ వేడుకలను నిర్వహించారు.

**-చిన్నారులతో కలిసి ఉత్సాహంగా..**

ఉదయాన్నే జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఉపసర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్ చిన్నారులతో కలిసి జెండా పట్టుకుని గ్రామంలో నిర్వహించి పాల్గొన్నారు. చిన్నారులు దేశభక్తుల వేషధారణలో అలరించగా, వారితో కలిసి సుధీర్ కుమార్ ఫోటోలు దిగి, వారిని ఉత్సాహపరిచారు. "భారత్ మాతా కీ జై" అన్న నినాదాలతో గ్రామం మారుమోగింది.

**ఈ సందర్భంగా ఉపసర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్ మాట్లాడుతూ..**

"మన దేశ భవిష్యత్తు ఈ చిన్నారుల చేతుల్లోనే ఉందన్నారు. వారికి చిన్నతనం నుంచే దేశం పట్ల గౌరవాన్ని, రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను తెలియ జేయాలన్నారు. ఈ రోజు చిన్నారుల ముఖాల్లో కనిపిస్తున్న ఉత్సాహమే మన దేశానికి అసలైన బలం" అని పేర్కొన్నారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు, విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. సుధీర్ కుమార్ తీసుకున్న చొరవను, చిన్నారులతో ఆయన మమేకమైన తీరును గ్రామస్తులు ప్రశంసలతో ముంచెత్తారు.

## పశు వైద్యశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన పశువైద్యాధికారి డాక్టర్ రాజబాబు గౌడ్

**మహదేవపూర్, జనవరి 26, ప్రభాతవార్త** మహదేవపూర్ మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. స్థానిక పశు వైద్యశాల ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పశువైద్యాధికారి డాక్టర్ రాజబాబు గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గుర్తెరిగి నడుచుకోవాలని పిలుపునిచ్చారు.

**-సేవలకు గుర్తింపు: ఎం. తిరుపతికి సన్మానం..**

ఈ వేడుకల్లో భాగంగా పశువైద్య శాఖలో విశేష సేవలు అందిస్తున్న సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యంగా అన్నారం జేవివో సబ్ సెంటర్‌లో అంకితభావంతో పనిచేస్తూ, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎం.



తిరుపతిని పశువైద్యాధికారి రాజబాబు గౌడ్ శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. విధి నిర్వహణలో తిరుపతి ప్రదర్శిస్తున్న చొరవ మిగతా సిబ్బందికి ఆదర్శమని ఆయన కొనియాడారు. దేశభక్తి గీతాల మధ్య సాగిన ఈ వేడుకల్లో సిబ్బంది అందరూ కలిసి మిఠాయిలు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న పారా స్టాఫ్, హాస్పిటల్ సిబ్బంది, గోపాల మిత్రలు, పశుమిత్రలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగిగా మహేందర్ రావు ఎంపిక..

-సిఎండి చేతుల మీద ప్రశంసా పత్రం అందజేత

**మల్హర్‌రావు, జనవరి 26, ప్రభాతవార్త** మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామంలో విద్యుత్ శాఖలో జూనియర్ లైన్మెన్‌గా విధులు నిర్వహిస్తున్న మహేందర్ రావును 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం




గణతంత్ర వేడుకల్లో భాగంగా ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది. గ్రామ ప్రజలతో స్నేహపూర్వకంగా ఉండే మహేందర్ రావును ఉత్తమ ఉద్యోగి అవార్డు వరించడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు.

# ములుగు వార్త

## బాల చెలిమి జాతీయ కథల పోటీకి కేజీబీవీ విద్యార్థినీ ఎంపిక

**మల్హర్‌రావు, జనవరి 26, ప్రభాతవార్త**



మండలంలోని మల్లారం గ్రామపంచాయతీ పరిధిలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో పదో తరగతి చదువుతున్న గాదంపల్లి గ్రామానికి చెందిన ఎస్ శ్రీ వాణి అనే విద్యార్థి బాల చెలిమి జాతీయ కథల పోటీలు 2025 కోసం రాసిన యోగ్యత కథను బాల చెలిమి కథల పోటీకి పంపించడం జరిగింది. అందుకుగాను శ్రీ వాణి కథ ఎంపిక కావడంతో బాల చెలిమి 2025 కథల పుస్తకంలో ముద్రించి విద్యార్థికి ప్రశంసా పత్రాన్ని మరియు పుస్తకాన్ని పాఠశాలకు బాల చెలిమి కథల పోటీ హైదరాబాద్ వారు పాఠశాలకు పంపించడం జరిగింది. ఈ సందర్భంగా జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున విద్యార్థినికి స్పెషల్ ఆఫీసర్ భవాని మరియు ఈ కథకు ప్రోత్సాహాన్ని అందించిన తెలుగు ఉపాధ్యాయురాలైన కొత్తూరి రాధికలు విద్యార్థిని అభినందిస్తూ ప్రశంస పత్రాన్ని మరియు బాల చెలిమి కథల పుస్తకాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఉత్తమ ఉద్యోగిగా మల్లిఖార్జున్ రెడ్డి ఎంపిక

-జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేత



**మల్హర్‌రావు, జనవరి 26, ప్రభాతవార్త** మండల కేంద్రమైన తాడిచర్ల మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి చెలిమల మల్లికార్జున్ రెడ్డిని ఉత్తమ ఉద్యోగిగా గుర్తించారు. సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సంకిర్త్ మరియు భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. గ్రామ ప్రజలతో స్నేహపూర్వకంగా ఉండి గ్రామ సమస్యలపై తక్షణం స్పందించే సెక్రటరీకి ఉత్తమ ఉద్యోగిగా అవార్డు రావడం పట్ల గ్రామ సర్పంచ్ బండి స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్, గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

## కాళేశ్వరంలో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

-గ్రామ పంచాయతీలో జెండా ఆవిష్కరించిన సర్పంచ్ మోహన్ రెడ్డి

**మహదేవపూర్, జనవరి 26, ప్రభాతవార్త** మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, ఉపసర్పంచ్ చెమ్మలా సుధీర్ కుమార్, కార్యదర్శి సత్యనారాయణలతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వార్డు సభ్యులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు అందరూ జాతీయ గీతాలు పాడారు. దేశభక్తి భావాలతో కూడిన ఈ కార్యక్రమం అందరినీ ఆనందంతో ముంచెత్తింది. కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానం ఆలయ కార్యనిర్వహణధికారి కార్యాలయంలో కూడా గణతంత్ర దినోత్సవం జరిగింది. ఈఓ ఎస్.మహేశ్, దేవస్థానం అర్చకులు, సిబ్బందితో కలిసి జెండాను ఎగురవేశారు. మిఠాయిల పంపిణీలు చేసుకుంటూ సంబారాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు, తదితరులు వపెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కర్రెగుట్టలో రెపరెపలాడిన జాతీయ జెండా

వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:



ములుగు జిల్లా మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండల పరిధిలోని పాముసురు గ్రామ సమీపంలో ఉన్న కర్రే గుట్ట పైన గణతంత్ర దినోత్సవాణ్ని పురస్కరించుకొని సి ఆర్ పి ఎఫ్ 39 బేటాలియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా పామూనురు గ్రామస్తులకు దుస్తులు పంపిణీ చేశారు అనంతరం గ్రామంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలోసి ఆర్ పి ఎఫ్ కామండెంట్ ప్రశాంత్ కుమారు శ్రీవత్స సెకండిన్ కమాండెంట్ పంచము లాల్ మరియు ఏస్ ఎం ఓ డాక్టర్ తారకేశ్వరి అసిస్టెంట్ కామండెంట్లు అనీష్ మరియు శ్రీనివాస్ డి ఏస్ పి ప్రశస్త్ సి ఆర్ పి ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఆర్యవైశ్య ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు.

వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:



77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వెంకటాపురంలోని శ్రీ పొట్టి శ్రీరాములు మహాత్మా గాంధీ విగ్రహం ప్రాంగణంలో వెంకటాపురం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ముందుగా శ్రీ మహాత్మా గాంధీ పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వెంకటాపురం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వేల్పూరి లక్ష్మీనారాయణ గారు జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేశారు అనంతరం మిఠాయిలు పంచిపెట్టి బోలో స్వతంత్ర భారత్ కి జై అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వేల్పూరి లక్ష్మీనారాయణ గారు ఉపాధ్యక్షులు బచ్చు రవిచందర్ మహిళా మండల అధ్యక్షురాలు బచ్చు జ్యోత్స్న ఉపాధ్యక్షురాలు మడుగు సుమతి వెంకటాపురం మండలం ఆర్యవైశ్య సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు మీడియా ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా 77వ రిపబ్లిక్ డే వేడుకలు.

గోవిందరావుపేట ప్రభాతవార్త



77వ రిపబ్లిక్ డే వేడుకలను మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలలో మరియు రాజకీయ పార్టీలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, తాహసిల్దార్ కార్యాలయంలో సృజన్ కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చిలువేరు వరుణ్ కుమార్, ప్రభుత్వ దవాఖానాల లో డాక్టర్ చంద్ర కాంత్ , డాక్టర్ మధు లు గ్రామ పంచాయతీల పరిధిలో నూతన సర్పంచులు పతాకావిష్కరణ చేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం జనవరి 26:** మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఐటిడిఏ కార్యాలయంలో ప్రాజెక్టు అధికారిని చిత్రా మిశ్రా ఐఏఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు అఫ్జల్ పాషా, మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు బచ్చు సతీష్ కుమార్, జాతీయ జెండాను ఎగరవేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల లో జాతీయ జెండాను ఎగురవేశారు. వివిధ పార్టీ కార్యాలయాల్లో నాయకులు జాతీయ జెండాను ఎగరవేశారు. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో నాయకులు వెలగందుల మాధవ్, బచ్చు సత్యనారాయణ, నూక ప్రభాకర్, బొలుసాని గౌరీ శంకర్, శివాలయం కమిటీ చైర్మన్ మదు గురి ప్రసాద్, గంజి రమేష్, సాంబశివరావు, గందే శివశంకర్, చంద్రశేఖర్, సిరిపురపు చందు, గుంత రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతర అభివృద్ధి పనులు వేగవంతం ఎస్.ఐ.నాగరాజు

గోవిందరావుపేట ప్రభాతవార్త



జాతర సమీపుస్తుండడంతో ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా పలు అభివృద్ధి పనులను వేగవంతంగా నిర్వహిస్తున్నట్లు పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగరాజు తెలిపారు. సోమవారం మండలంలోని పసర గ్రామం సమీపంలోని దెయ్యాలవాగు వద్ద లోతుగా ఉన్న గుంతలను జెసిబి సహాయంతో పూడ్పించి. విద్యుత్తు లైన్లో పునరుద్ధరణ వేగవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ నాగరాజు మాట్లాడుతూ జాతర సందర్శకులకు ఎలాంటి ప్రమాదాలు ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలన్న ఉన్నతాధికారుల సూచన మేరకు ప్రమాదకరమైన ప్రదేశాలను గుర్తించి నివారించేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేయడం జరిగిందని దీనిలో భాగంగానే నేడు దెయ్యాల వాగు సమీపంలో రహదారి వెంట ట్రాన్స్ఫార్మర్ సమీపంలో లోతైన గుంట ఉండడం వల్ల ప్రమాద రహితంగా మార్చేందుకు జెసిబి సహాయంతో మొరంతో పూడ్చివేయడం జరిగిందని అన్నారు. పనులను వేగవంతంగా పూర్తి చేయడంతో సహకరిస్తున్న ఇతర శాఖల సిబ్బందికి ప్రజలకు ఎస్ ఐ నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు.

## పగిడిద్దరాజు రాక కోసం ముస్తాబవుతున్న లక్ష్మీపురం

గోవిందరావుపేట ప్రభాతవార్త

మేడారం సమ్మక్క భర్త పగిడిద్దరాజు ను మహబూబాద్ జిల్లా గంగారం మండలం పూనుగోండ్ల గ్రామం నుండి జనవరి 27 మంగళవారం నాడు బయలుదేరి గోవిందరావుపేట మండలం లక్ష్మీపురం గ్రామం నందు గద్దె వద్ద బస చేయుట కొరకు విచ్చేయుచున్నారు. ఇట్టి పగిడిద్దరాజు రాక కోసం లక్ష్మీపురంలోని పెనక వంశీయులు,వడ్డెలు మరియు సర్పంచ్ ,ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది ఏర్పాట్లు చేయుచున్నారు. కావున పగిడిద్దరాజు మంగళవారం సాయంత్రం 6 గంటలకు లక్ష్మీపురం గద్దెకు విచ్చేయుచున్నారు.కావున భక్తులు సందర్శించి మొక్కులు చెల్లించుకోవాల్సిందిగా గ్రామస్తులు తెలియజేసినారు.



## ఏటూర్‌నాగారం వార్త

## జర్నలిస్టుల ఆధ్వర్యంలో త్రివర్ణ పథకావిష్కరణ

**వెంకటాపూర్ (రామప్ప): ప్రభాతవార్త :** మండలంలోని పాలంపేట గ్రామంలో గల జర్నలిస్టు కాలనీ వద్ద 77 గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు.. రామప్ప జర్నలిస్టు సొసైటీ ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి శివ జండా పథకాన్ని ఎగరవేసి మాట్లాడుతూ... భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం అందరూ రాజ్యాంగ స్ఫూర్తిగా అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణ ధ్యేయంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రంగిశెట్టి రాజేందర్, కేతిరి బిక్షపతి, ఆకుల రామకృష్ణ, బానోత్ యోగి, గట్టు ప్రశాంత్, దండేపల్లి సారంగం, సామల విక్రమ్ ఎనగందుల శంకర్, ఆలుగొండ రమేష్ మామిడిశెట్టి ధర్మ తేజ, దేశిని వినీల్ మామిండ్ల సంపత్, రవిరాజా రమేష్, కందికొండ అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ ఏలూరీ విక్రమ్, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ,పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయపతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ దివాకరటి.ఎస్



**ములుగు బ్యూరో ప్రభాతవార్త** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ములుగు కలెక్టరేట్ ఆవరణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. ఎస్పి సుధీర్ రామ్ నాథ్ కేకన్, అసిస్టెంట్ కలెక్టర్లు, డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు బహూకరించారు.

## కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

వికలాంగుల శ్రేయస్సు కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది.

వికలాంగులకు మూడు చక్రాల స్కూటీలను అందజేసిన మంత్రి సీతక్క

**ములుగు బ్యూరో ప్రభాతవార** ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నాడు ఘనంగా77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు రాష్ట్ర మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ,అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీ ,అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ సంపత్ రావు ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు మూడు చక్రాల స్కూటీలను మంత్రి సీతక్క అందచేశారు.ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాకంగా సుమారు 50 కోట్ల రూపాయలతో వికలాంగుల సంక్షేమం కోసం మూడు చక్రాల స్కూటీలను అందచేస్తుందని, ఈ నాడు ములుగులో వికలాంగులకు స్కూటీలను అందిస్తున్నామని, రాబోయే రోజుల్లో వికలాంగుల శ్రేయస్సు కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి సీతక్క అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు వికలాంగులు,తదితరులు పాల్గొన్నారు



## మేధా హై స్కూల్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కాజీపేట్ జనవరి26(ప్రభాతవార్త)**

కాజీపేట్ రహమత్ నగర్ లోని మేధా హైస్కూల్ లో 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మేధ హైస్కూల్ చైర్మెన్, వి. మధుకార్ రెడ్డి, సెక్రటరీ, దివ్యశ్నతి రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం జనవరి 26ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుతారు. 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి (1935) బదులు భారత రాజ్యాంగం దేశపరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారు. భారత రాజ్యాంగ సభలో 1949 నవంబరు 26న రాజ్యాంగం ఆమోదం పొందగా భారతదేశం స్వతంత్ర గణతంత్రంగా ఆవిర్భవించేందుకు 1950 జనవరి 26లో దీనిని ఒక ప్రజాతంత్ర పరిపాలన



పద్ధతితో పాటుగా అమలులోకి తీసుకురావాలని నిర్ణయించారు. జనవరి 26 నే ఇందుకు ఎంచుకోవడానికి చారిత్రికమైన కారణం ఉంది. 1930లో భారత జాతీయ కాంగ్రెస్ పూర్ణ స్వరాజ్ని ఆ రోజే ప్రకటించుకుంది. అందుకు సంపూర్ణ స్వరాజ్యమైన రాజ్యాంగం అమలు ఈ రోజున చేయాలని నిర్ణయించారు. అన్నారు. ఈ కార్యక్రమంలో మేథ హైస్కూల్ స్కూలు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న రీజినల్ మేనేజర్ డి విజయభాను**

**జనవరి 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఆర్టీసీ ఉద్యోగాలు ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నో త్యాగాల ఫలితంగా ఎందరో మహానుభావుల ప్రాణధర్పణ ఫలితంగా స్వతంత్రం సిద్ధించిందని, అలాంటి స్వతంత్రాన్ని అనుభవించుటకు అంబేద్కర్ లాంటి మహానుభావుల నాయకత్వన రాజ్యాంగాన్ని రచించి అమలు చేసిన రోజును రిపబ్లిక్ డే గా జరుపుకుంటున్నామని, వారి రాజ్యాంగం వల్లే మనం స్వేచ్ఛ స్వాతంత్రాలను అనుభవిస్తున్నామని అన్నారు. దేశాన్ని కాపాడటానికి మన వంతు కృషిగా ఎప్పుడూ సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ పరంగా బుధవారం నుండి జరిగే సమ్మక్క, సారలమ్మ జాతరను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఆర్టీసీకి మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు. జాతరలో ప్రయాణికులే మన సంస్థకు దేవుళ్ళని, ప్రయాణికులను క్షేమంగా వారి గమ్యస్థానం చేర్చుటలో పూర్తిగా నిమగ్నమై మంచి సర్వీసు వారికి ఇవ్వాలని ఆర్టీసీ కార్మికులకు



ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) కేశరాజు భానుకిరణ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) పి. మహేష్, ఏవో రవీందర్, హనుమకొండ బస్టాండ్ ఎటిఎం మల్లేశం, సెక్యూరిటీ ఎస్ఎస్ఐ ఆర్ కోటాజి, పిఓ ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ వీరన్న, ఆర్ ఎం ఆఫీస్ ఎం.ఎఫ్ గోపాల్ రెడ్డి ఆర్టీసీ అండ్ ఫోర్స్ మెంట్ స్క్వాడ్ ఇంచార్జ బద్రు, ఏవో ఆఫీస్ సూపర్నెంట్ సురేందర్, ఆర్ఎం ఆఫీస్ పిఎ రమేష్, డిప్యూటీ ఆర్ ఎం (ఓ) పిఎ వీరేష్,, ఆర్.ఎం ఆఫీస్ సెక్యూరిటీ హెడ్ గార్డ్ బాసని రవి లతోపాటు ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నాయకులు, బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, రీజనల్ మేనేజర్ కార్యాలయ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భవాని నగర్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కాజీపేట్ జనవరి26(ప్రభాతవార్త)**

పశ్చిమ నియోజకవర్గం కాజీపేట మండలం 47వ డివిజన్ డీజిల్ కాలనీ భవాని నగర్ లో 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ జెండాను ఎగురవేసిన 47 వ డివిజన్ కాంటెస్ట్‌కార్పొరేటర్, సందెల. విజయ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగాజరుపుకుంటున్నామని, స్వాతంత్ర్య ఫలాలు భవిష్యత్ తరాలకు అందించే విధంగా , రాజ్యాంగాన్ని పరిరక్షి ంచుకుంటూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే అందరూ ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల విద్యాసాగర్ కాసర్ల నాగేష్,



సురేందర్, చిన్న, సమ్మయ్య, జార్జి, భవాని నగర్ కాలనీ పెద్దలుఎల్లయ్య, మల్లయ్య, మాచర్ల శేఖర్, ఏకాంబరం మేక రాజు, సదానందం, వెంకట స్వామి, పాస్టర్ యోహాను, నాగరాజు, శంకర్, రాజేష్, యూత్ మెంబర్స్ వినోద్, అబ్బో, సుమన్, నరేష్, అఖిల్, రంజిత్, ఫోర్కాన్, బన్నీ, రంజిత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన విత్తన చట్టాన్ని ఉపసంహరించాలి

**యూరియా ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని రద్దు చేయాలిఏఐకేఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వల్లెపు ఉపేందర్ రెడ్డి**

**జనవరి 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :.**

.ఎస్ కే యం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా ఏఐ కెఎఫ్ ఆధ్వర్యంలో వెయ్యి స్తంభాల గుడి నుండి కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ చేసి కలెక్టరేట్ ముందు నిరసన తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా అ ఖిలభారత రైతు సమాఖ్య ఏఐకేఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఉపేంద్ర రెడ్డి మాట్లాడుతూ రైతులకు హాని కలిగించి విత్తన వ్యాపారులకు పెట్టుబడుదారులకు మేలుచేసే కేంద్ర నూతన విత్తన చట్టాన్ని తక్షణమే ..ఉపసంహరించుకోవాలని అని డిమాండ్ చేశారు. రైతులకు యూరియా అందకుండా ఇబ్బందులకు గురిచేసే ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. సమాజం మనుమడకు జీవనాధారమైన వ్యవసాయరంగాన్ని రైతులను ఆదుకోవడం కోసం పాలకవర్గాలు కృషి చేయాల్సింది పోయి వ్యవసాయాన్ని రైతులకు దూరం చేసి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను విధానాలను పొందిస్తూ చిన్న సన్న కారు రైతులను దివాలా తీస్తూ ఆత్మహత్యలకు ప్రేరేపిస్తున్నారని నూతన విత్తన చట్టాన్ని తీసుకొచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు సరిపడా విత్తనాలు ఎరువులు రుణాలు అందించకుండా కృత్తిమ కొరత సృష్టిస్తూ కుంటి సాకులతో అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని యూరియా సబ్సిడీ ఎత్తివేసేందుకు కుట్ర చేస్తున్నారని అందులో భాగంగానే యూరియా కోసం ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని తీసుకు వచ్చారని దాంతో కౌలు రైతులు ఇతర రైతాంగం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యూరియా దొరకకా పంటల దిగుబడి తగ్గుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది వ్యవసాయ అధికారుల పోస్టులు ఖాళీగా ఉన్న భర్తీ చేయకపోవడంతో క్షేత్రస్థాయిలో రైతులకు తగిన సహకారం అందడం లేదని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు హాని కలిగించే నూతన విత్తన చట్టాన్ని యూరియా ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని తక్షణమే రద్దుచేసి వ్యవసాయ శాఖలో ఖాళీగా ఉన్న సిబ్బందిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ,ఏ ఐ కె ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు నీల రవీందర్, కర్ర సీతారామరెడ్డి, కూతురు ఇంద్రారెడ్డి, ఏ ఐ సి టి యు జిల్లా కార్యదర్శి మొగిలి శ్రీనివాసరావు, ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి రైతు సంఘం సభ్యులు మహేష్, భూక్య లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.






## తండ్రి ఆశయాలను కొనసాగిస్తా

**గంగారపు అజయ్ ఆదాం**



**ధర్మసాగర్, జనవరి 26 (ప్రభాతవార్త)**

:తన తండ్రి కీర్తిశేషులు గంగారపు ఆదాము ఆశయాలను నిరంతరం కొనసాగిస్తానని గంగారపు అజయ్ ఆదాం తెలిపారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ధర్మసాగర్ మండలంలో (జి.ఏ.ఎస్.ఎఫ్) గంగారపు ఆదాము శాంత ఫౌండేషన్‌ను గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా, ఉప సర్పంచ్ కొంత కొమురమ్మ చేతుల మీదుగా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గంగారపు అజయ్ ఆదాం మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు తన తండ్రి గంగారపు ఆదాము ఆశయాలను కొనసాగిస్తూ ఆయన స్మారకార్థంగా నిరుపేదలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. సమాజ సేవే లక్ష ్యంగా ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు పొలిమేర గోపాల్, అడ్వకేట్ పొలిమేర చిరంజీవి, గ్రామ వార్డు సభ్యులు గంగారపు శ్యామ్, పుట్ట లావణ్య, ప్రదీప్, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు మొట్టే యామిని, సురేష్, స్థానికులు మాచర్ల ప్రవీణ్, పోలుమారి ప్రవీణ్, సిలువయ్య, ప్రేమన్న, గంగారపు శ్యాంసుందర్ రాజు, మధు, అరుణ్, మాచర్ల మాలకి, మధులిక, శిరీష, మానస తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గణతంత్ర దినోత్సవ వేడుకలలో నారాయణగిరి విద్యార్థులు



**ధర్మసాగర్ జనవరి 26( ప్రభాతవార్త)**

:77వ గణతంత్ర దినోత్సవం లో భాగంగా సోమవారం హనుమకొండ జిల్లాలోని పోలీస్ పెరడ్ గ్రౌండ్స్ లో సాంస్కృతిక కార్యక్రమాల లో భాగంగా నారాయణగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి దాదాపు 100 మంది విద్యార్థులు దేశభక్తి గీతానికి నృత్యం చేయడమైనది. విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రామ్ ధన్ అన్నారు. దీనికి కృషి చేసినటువంటి ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలియజేసారు. ఇటువంటి కార్యక్రమాలు చేయడం వలన విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందుతుందనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పాఠశా పాఠశాల కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

# గంగాదేవి పల్లి ఉన్నత పాఠశాలలో అలరించిన సాంస్కృతిక చిన్నారులు

గీసుగొండ ప్రభాతవార్త

గీసుగొండ మండలంలోని గంగాదేవి పల్లె ఉన్నత పాఠశాలలోఖి హెచ్ఎం మహమ్మద్ రజాక్ఖి అధ్యక్షతన గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ ఉత్సవానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ స్వరూప , గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కూసం రాజమోళి , పాఠశాల విద్యా కమిటీ అధ్యక్షురాలు, వార్డుమెంబర్స్,ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం, ఆటల పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది.



గత సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో 546 మార్కులు సాధించిన ఖిఎం .రక్షి త ఖికు "కల్లూరి వెంకటేశ్వర్లు స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లిష్ ",వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 2000రూపాయలు, డిక్షనరీ ఇవ్వడం జరిగింది.స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్వరూపారాణి విద్యార్థిని విద్యార్థులందరికీ బ్యాగులను పంపిణీ చేశారు. ములుక రఘునాథం రాష్ట్రస్థాయికి, జిల్లా స్థాయికి వెళ్లినటువంటి విద్యార్థులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో చందు ఏడవ తరగతి విద్యార్థి అల్లూరి సీతారామరాజు ఏకపాత్రాభినయం చేసి అందరి మన్ననలు పొందాడు. విద్యార్థులు దేశభక్తికి సంబంధించినటువంటి స్కిట్స్, నృత్య ప్రదర్శనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన గ్రామ సర్పంచ్ , వార్డు మెంబర్స్ కి పాఠశాల పక్షాన సన్మానం చేశారు.




## కలెక్టర్ చేతుల మీదుగా గీసుగొండ సిఐ కి ప్రశంసా పత్రం అందజేత



గీసుగొండ ప్రభాతవార్త

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా కలెక్టర్ , గీసుగొండ సిఐ విశ్వేశ్వర్ కు ప్రశంసా పత్రం అందజేశారు. వీరు వృత్తిరీత్యా విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ కనబరిచి నందులకు కాను ఈ ప్రశంసా పత్రంతో జిల్లా మెజిస్ట్రేట్ సత్కరించారు. విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేస్తూ శాఖ ప్రతిష్టను నిలబెట్టడంలో ఎస్ హెచ్ ఓ చేసిన సేవలు ప్రశంసనీయమని కలెక్టర్ కొనియాడారు.

## ఘనంగా కేయూలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 26 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్లే దిశగా సమిష్టిగా కృషి చేద్దాం" అని కేయూ వైస్ చాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం సారథ్యంలో పరిపాలన భవన ప్రాంగణంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వైస్ చాన్సలర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్సీసీ కాడెట్ల గౌరవ వందనం స్వీకరించి, జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి బోధన, బోధనేతర ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. విశ్వవిద్యాలయంలో పరిపాలనా, అకడమిక్, నిర్వహణ పరమైన సంస్కరణలు అమలవుతున్నాయని తెలిపారు. యూనివర్సిటీ లక్ష్యాలు వికసిత్ భారత్, రైజింగ్ తెలంగాణ దిశగా ఉన్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీరాజ్ వల్లాల సంయోజకులుగా వ్యవహరించారు.




## గీసుగొండలో ఉత్సాహంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

గీసుగొండ ప్రభాతవార్త.



గీసుగొండ మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, ప్రజాసంఘాల్లో జాతీయ పతాకావిష్కరణలు నిర్వహించి దేశభక్తిని చాటారు. ఎంఆర్ఓ కార్యాలయంలో ఎం.డి. రియాజుద్దీన్, ఎంపీడీవో కార్యాలయంలో కృష్ణవేణి జెండాను ఆవిష్కరించారు. జెడ్పీహెచ్ఎస్ గీసుకొండలో ప్రధానోపాధ్యాయులు సుభాష్, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు నమ్రత, బీసీ హాస్టల్‌లో అర్జున్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వీరగోని రాజ్‌కుమార్, సొసైటీ కార్యాలయంలో కోల ప్రదీప్, గ్రంథాలయంలో లైబ్రేరియన్ చిన్నబాబు, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో దౌడు ప్రకాష్ పతాకావిష్కరణ చేశారు. దేశభక్తి నినాదాలు, ఐక్యత సందేశాలతో వేడుకలు ఉత్సాహంగా సాగాయి.

## గీసుగొండలో గంజాయి మత్తుకు చెక్ - ఆటో డ్రైవర్ అరెస్ట్

గీసుగొండ ప్రభాతవార్త.

గీసుగొండ మండలంలో మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసులు చేపట్టిన చర్యల్లో భాగంగా గంజాయి సేవిస్తున్న వ్యక్తిని పట్టుకొని అరెస్ట్ చేశారు. ఈ ఘటన సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకున్నట్లు గీసుగొండ పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ కె. కుమార్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం, 26012026న మధ్యాహ్నం 12 గంటల సమయంలో కట్టమల్లన్న గుడి సమీపంలో తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పోలీసులను గమనించిన బండారీ క్రాంతి కుమార్ (32), ఆటో డ్రైవర్, గొర్రెకుంట గ్రామానికి చెందిన వ్యక్తి, అక్కడి నుంచి పారిపోవడానికి యత్నించాడు. అనుమానం రావడంతో అతడిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా అతని వద్ద 10 గ్రాముల ఎండు గంజాయి లభ్యమైంది. విచారణలో ఈ గంజాయిని తిలక్ అనే వ్యక్తి వద్ద నుంచి కొనుగోలు చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు. తిలక్ బీహార్ రాష్ట్రానికి చెందినవాడిగా, ప్రస్తుతం ఎన్టీఆర్ నగర్‌లోని మిర్చి మిల్లుల్లో హమాలీగా పని చేస్తున్నాడని, అతడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడని పోలీసులు తెలిపారు. పంచుల సమక్షంలో గంజాయిని స్వాధీనం చేసుకొని నిందితుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు మత్తు , మాదకద్రవ్యాల నియంత్రణ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. నిందితుడిపై గతంలో దొంగతనానికి సంబంధించిన కేసులు ఉన్నట్లు వెల్లడించారు. మత్తు పదార్థాల అక్రమ వినియోగం, రవాణా, విక్రయాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. అలాగే ఇలాంటి కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.

## క్యాంపు స్కూల్లో గణతంత్ర వేడుకలు

వరంగల్ సిటీ జనవరి26 ప్రభాతవార్త



ఖిలా వరంగల్ మండలం మామునూరు క్యాంపు స్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అబ్రహం,తిమ్మాపూర్ గ్రామ ప్రముఖులు బోగవెళ్ళి మధుకర్ రావు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జన్ను సంతోష లు గణతంత్ర వేడుకలకు హాజరు కాగా, ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరసింహారావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా దూరప్రాంతాల నుండి పాఠశాల కు వస్తున్న విద్యార్థులకు ఎన్ అర్ ఐ లు బోగవెళ్ళి నందిని, రామారావు లు 13సైకిళ్ళు, పాఠశాల ఉపాధ్యాయురాలు అనిత లత వారి తండ్రి కూచన సత్యనారాయణ జ్ఞాపకార్థం ఒక సైకిల్ లను బహుకరించారు.అలాగే పూర్వ విద్యార్థి జరీనా, ఆక్స్ఫర్డ్ హైస్కూల్ ఛైర్మన్ పారుపల్లి వెంకటరమణ సైకిళ్ళు అందచేశారు.ఈ విధంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు సంబురాలు,ఆటలు, సాంస్కృతిక అంశాల తో ఘనంగా నిర్వహించారు. అనంతరం పోటీల లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.201415 బ్యాచ్ విద్యార్థులు హేమంత్,సాహిల్,ప్రవళ్ళిక మిత్ర బృందం విద్యార్థుల కు తినుబండారాలు అందచేశారు.ఈ వేడుకలలో పాఠశాల ఉపాధ్యాయ బృందం గోవిందరావు, కుంజ కళ్యాణి,వన్నం రవీందర్,బోగవెల్లి సంపత్,మణిమాల,ఆరి సుజాత, రాజు,అనితాలత, పెద్దిరాజు,సుతారి. రవీందర్,శ్రీనివాస చార్యులు, క్షీ రసాగర రవికుమార్,ప్రసూనరాణి, శాంతకుమారి పాల్గొన్నారు.

## శాయంపేట(హ)లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

గీసుగొండ ప్రభాతవార్త

గీసుగొండ మండలంలోని శాయంపేట లో ఘనంగా77వ గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. గ్రామంలో సంక్రాంతి రోజున ముగ్గుల పోటీలు నిర్వహించి గెలిచిన మహిళలకు బాహుబతులు ఈరోజు ఇవ్వడం జరిగింది. అదే విధంగా 6వ వార్డు మహిళలు అయిన శి. రజిత, గి.విజయ, గి. దీప్తి,గి. లావణ్య,గి. సుమతి ,వి. సింధు శ్రీ రి. నికిత గార్లకు 6వ వార్డు మెంబర్ అయిన జూల. రమేష్ బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు,శ్రీబీళీ హై స్కూల్ హెడ్ మాస్టర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుమాజీ సర్పంచ్,మాజీ ల్ట్మీ, మహిళా గ్రూప్ దితి లు , అంగన్వాడీ టీచర్లు,ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

అన్నిరంగాల్లో జిల్లా గణనీయంగా అభివృద్ధి జరుగుతుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. సోమవారం భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని 77వ గణ తంత్ర దినోత్సవ వేడుకలు జిల్లాలో ఘనంగా జరిగాయి. ముందుగా కలెక్టరెట్‌లో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా జాతీయజెండాను ఆవిష్కరించి అనంతరం స్థానిక ధర్మకంచ మినీస్టేడియంలో ఏర్పాటు చేసిన వేడుకలకి హాజరయ్యారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. పరేడ్ నిర్వహణ ముగిసిన అనంతరం జిల్లా లోని వివిధశాఖల ద్వారా జరిగిన అభివృద్ధి గురించి సమగ్ర సందేశాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా జిల్లా ప్రజలకు తెలియజేశారు. చేనేత రుణమాఫీ పథకం క్రింద 293 మందిలబ్ధిదారులకు గాను రూ.2,06,25,000 విలువైన చెక్కుని అందించారు. ఆ తర్వాత వివిధ పాఠశాలల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. అనంతరంవివిధ శాఖలలో ఉత్తమ సేవలందిస్తున్న జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులకు, వారి సిబ్బందికి కలెక్టర్ చేతులమీదుగా ప్రశంస పత్రాలను అందించారు. చివరగా పోలీస్, వ్యవసాయం, ఉద్యనవన, జిల్లా గ్రామీణభివృద్ధి, మెప్మా తదితర శాఖలవారు పెట్టిన స్టాల్స్‌ని కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు, డీసీపీ పరిశీలించి ఏర్పాటు తీరును అభినందించారు. ఈ కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజ్వశ్వర్‌రెడ్డి, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, బెన్‌షాలోమ్, డీసీపీ బి. రాజ మహేంద్రనాయక్, ఆర్డీవో లబ్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతీ నృత్యం ఓ కళాఖండం



**జనగామ టౌన్, జనవరి 26 ప్రభాతవార్త :**

ప్రతీ నృత్యం ఓ కళాఖండంగా ఉందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా కొనియాడారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరెట్‌లోని కాన్ఫెరెన్స్ హల్ లో మధ్యాహ్నం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో కేజీబీవీ లింగాలఘనపూర్, స్టేషన్‌ఘనపూర్, కార్మెల్ కాన్వెంట్ స్కూల్, కేజీబీవీ చౌడారం, రఘునాథ్పల్లి చేసిన నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ సందర్బంగా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ ప్రతీనృత్యం ఓ కళాఖండంగా ఉందన్నారు. చదువుతో పాటు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం వల్ల విద్యార్థుల కళాత్మక వ్యక్తీకరణకు ప్రత్యేకమైన అవకాశాలను అందిస్తుందన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాన్ని నిలబెట్టుకోవడం చాలా అవసరమని విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి వీలుగా సాంస్కృతిక కార్యక్రమాలలో క్రమం తప్పకుండా పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు పింకేష్‌కుమార్, బెన్ షాలోమ్, జీసీడి ఓ గౌసియా బేగం, వివిధ శాఖలకి చెందిన అధికారులు పాల్గొన్నారు.

### - వీవర్స్‌కాలనీలోని విద్యార్థులకు ప్రతిభాపురస్కారం అందచేత..:

జనగామ పట్టణం వీవర్స్‌కాలనీ లోని ఎంపీపీఎస్ పాఠశాలలోని 5వ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు స్థానిక వాస్తవ్యుడయినా ఎనగందుల కృష్ణ వారి తల్లితండ్రుల జ్ఞాపకార్థం ప్రథమ రూ.2500, ద్వితీయ రూ.1500, తృతీయ రూ.1000 నగదు బహుమతిని విద్యార్థులకు అందచేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతీ ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదగాలని, ఇందుకు ఉపాధ్యాయుల సహకారం ఎంతో అవసరం అని, అలాగే తమవంతు సామజిక బాధ్యతగా విద్యార్థుల కు సహకారం అందిస్తామని, ఈ కార్యక్రమాన్ని గత కొద్దీ సంవత్సరాలుగా కొనసాగిస్తున్నట్లు, ఇకముందు కూడా కొనసాగిస్తానని కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లీ దండ్రులు ఉపాధ్యాయులకు, ఆర్థిక సహకారము అందించిన ఎనగందుల కృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమ ఉద్యోగి అవార్డు గ్రహీతలు వీరే..

**బచ్చన్నపేట, జనవరి 26 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలాల్లో 2026 సంవత్సరానికి గాను, గణతంత్ర దినోత్సవం, ఇతర వేడుకల సందర్భంగా విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన అధికారులు, ఉద్యోగులకు ఉత్తమ సేవా పురస్కారాలు ప్రకటించారు. పోలిస్, రెవెన్యూ, వైద్యఆరోగ్యశాఖ, ధర్మదేవదాయా శాఖ, ఐకేపి శాఖ, పంచాతిరాజ్ శాఖలలో విశేష సేవలందించిన వారికి ఈ అవార్డులు అందజేశారు. అవార్డు అందుకున్నవారు బచ్చన్నపేట సిహెచ్‌సి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎ.శ్రీనివాస్, సిద్దేశ్వర దేవస్థానం ఈవో చిందం వంశీకృష్ణ, ఐకేపి ఏపిఎం రవి, రెవెన్యూశాఖ సర్వేయర్ నర్మద, పోలీస్‌శాఖ నుండి కానిస్టేబుల్ రామన్న, కానిస్టేబుల్ రాకేష్, వైద్యఆరోగ్య శాఖ నుండి సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ బొట్టు జాస్మిన్, హెల్త్ సూపర్వైజర్ గాదే అరుణ, ఐకెపి నుండి సీసీ సదానందం, పడమటికేశ్వపూర్ పంచాయతీకి కార్యదర్శి నరేష్ జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డులు అందుకున్నారు.

## మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు




**తరిగొప్పుల, జనవరి 26 ప్రభాతవార్త :**

తరిగొప్పుల మండలంలోని ఆయా గ్రామాలలో 77వ గణతంత్ర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్ఓ ఎం.మహిపాల్ రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ జి.శ్రీదేవి, ఎంపిడిఓ ఆఫీస్‌లో ఎంపీడీవో బి.లావణ్య, రైతు వ్యవసాయ విస్తరణ కార్యాలయంలో అధికారి విక్రమ్ మనోహిత్, మండలకేంద్రంలో పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మీ, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, వివిధ రాజకీయపార్టీ మండల అధ్యక్షులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సాధన అనంతరం భారతదేశం తన రాజ్యాంగాన్ని ఆమోదించి గణతంత్ర దేశంగా అవతరించిందని, దీనినే గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలుపుతూ అందరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రెపరెపలాడిన ముువ్వన్నెల జెండాలు



**నర్మెట, జనవరి 26 ప్రభాతవార్త :**

నర్మెట మండలకేంద్రంతో పాటు పలు గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో, యువజన సంఘాల ఆధ్వర్యంలో మువ్వన్న జెండాల ఆవిష్కరణతో రెపరెపలాడాయి. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రామానుజాచార్యులు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కావ్య శ్రీనివాస్, పోలీస్‌స్టేషన్లో ఏఎస్ఐ వెంకట్‌రెడ్డి, ఎంఆర్సి కార్యాలయంలో ఎంఈఓ ఐలయ్య, జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో హెచ్ఎం నీలం వేణు, గిరిజన ఆశ్రమపాఠశాలలో హెచ్ఎమ్ కృష్ణ, ఆదర్శ పాఠశాలలు ప్రిన్సిపాల్ పుష్పకుమారి, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ సుధాకర్ రెడ్డి, పశు వైద్యాధికారి కార్యాలయంలో డాక్టర్ కుర్ర జితేందర్, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గోపగోని శ్రీధర్‌గౌడ్, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో కరుణాకర్‌రెడ్డి, పలుపార్టీల నాయకుల ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండాలు ఎగురవేశారు.

# జనగామ వార్త



## జాతీయజెండా ఎగురవేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ

**జనగామ టౌన్, జనవరి 26 ప్రభాతవార్త :**



77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ జిల్లాకోర్టు ప్రాంగణంలో సోమవారం జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం గణతంత్ర దినోత్సవం ను పురస్కరించుకొని ఆటలు పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానాలు గెలుచుకున్న వారికి బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ మాట్లాడుతూ ఈ గణతంత్ర వేదికను ఒక పెద్ద పండగగా చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తితో పాటు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.శశి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దండబోయిన హరిప్రసాద్ యాదవ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, గవర్నమెంట్ లీడర్స్, న్యాయవాదులు కోర్టు సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## గురురత్న అవార్డుసాధించిన ఉపాధ్యాయురాలు చంద్రకళ

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



సిద్దిపేట జిల్లా మద్దూరు మండలంలోగల తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఇంగ్లీష్ పీజీటీగా విధులు నిర్వహిస్తున్న జనగామ వాసి బి.చంద్రకళని విద్యార్థులకు అందిస్తున్న విశిష్ట సేవలకు గాను గురురత్న -2026 అవార్డుతో సత్కరించారు. చెన్నైలోని ఏఎంఈటి యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారిని ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలిగా ఎంపికచేసి ఈ అవార్డును అందజేశారు. చంద్రకళ సేవలు, విద్యారంగంలో ఆమెచూపుతున్న నిబద్ధత, కృషిని గుర్తించి ఈ అవార్డును ప్రధానం చేసినట్లు యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ జె.రామచంద్రన్ తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత బి.చంద్రకళ మాట్లాడుతూ తనకు ఈ గౌరవం దక్కడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ అవార్డును అందజేసిన ఏఎంఈటి యూనివర్సిటీ యాజమాన్యానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ నరేందర్ రెడ్డితోపాటు ఉపాధ్యాయ బృందం చంద్రకళని అభినందించారు. విద్యార్థులకు ఉన్నతమైన విద్యతోపాటు నైతిక విలువలు నేర్పడంలో మరింత కృషి చేస్తానని, ఈ అవార్డు తనపై ఉన్న బాధ్యతను ఇంకా పెంచిందని చంద్రకళ తెలిపారు.

## నూతన గ్రంథాలయ భవనం ఏర్పాటుకు చర్యలు

**జనగామ కల్చరల్, జనవరి 26 ప్రభాతవార్త :**




మరికొద్దిరోజుల్లోనే జనగామలో నూతన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించడం జరుగుతుందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు తెలిపారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు హాజరై జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రతీ ఒక్కరికి కూడా గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ పెద్దలు గ్రంథాలయ అభివృద్ధికి, తమకు తోడుగా ఉంటున్నందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ మరికొద్దిరోజుల్లోనే జనగామలో నూతన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది గాలి మహేందర్‌రెడ్డి, వీవర్స్‌కాలనీ పెద్దలు, యువకులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు



**నర్సంపేట, జనవరి 26, ప్రభాతవార్త**

77వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని నర్సంపేట పట్టణంతో పాటు డివిజన్‌లోని పలు గ్రామాలలో ప్రభుత్వం ప్రైవేటు కార్యాలయాల్లో ఘనంగా జెండావిష్కరణ నిర్వహించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జెండావిష్కరణ చేసిన అనంతరం మాట్లాడుతూ భారత రాజ్యాంగం మన దేశానికి దిశా నిర్దేశం చేసే మహాగ్రంధమని స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన మహనీయుల వల్లనే నేడు మనం స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్య వ్యవస్థలో జీవిస్తున్నామన్నారు. గణతంత్ర దినోత్సవం ప్రతి భారతీయుడిలో దేశభక్తి, ఐక్యత, సోదరభావాన్ని బలపరిచే పర్వదినమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పీసీసీ సభ్యులు పెండెం రామానంద్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, జిల్లా మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, కాంగ్రెస్ పట్టణ అద్యక్షులు బత్తిని రాజేందర్, మహిళా అధ్యక్షురాలు దోని కీర్తన, తదితర నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో ఉమారాణి, మండల రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రవిచందర్‌రెడ్డి, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ రవీందర్‌రెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ కాట భాస్కర్, పోలిస్టేషన్‌లో సీఐ శ్రీనివాస్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ నవీన్‌లతో పాటు ఆయా ప్రభుత్వ, పార్టీ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణలు చేశారు.

**-నల్లబెల్లిలో....**

77వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా జరిగాయి. నూతనంగా గెలుపొందిన సర్పంచ్‌లు ఆయా గ్రామాలలోని పంచాయతీ ఆవరణంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపిడివో కార్యాలయంలో సూపరిండెంట్ అబీద్‌అలీ, పోలీస్టేషన్‌లో ఎస్ఐ వీ.గోవర్ధన్, మథర్‌థెరిస్సా మండల సమాఖ్యలో ఏపీఎం సుధాకర్, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. ఆ యా పార్టీ కార్యాలయాల్లో మండల అధ్యక్షులు జెండా ఆవిష్కరించగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. మండల కేంద్రంలోని బస్టాండు కూడలీలో గల అంబేద్కర్ విగ్రహానికి వివిధ పార్టీల నాయకులు, వివిధ సంఘాల నాయకులు పూలమాల వేసి ఆ మహానుభావున్ని కీర్తించారు.

**-దుగ్గొండిలో...**

మండలంలోని 34 గ్రామాల్లో 77వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజేశ్వర్‌రావు జాతీయ జెండాను ఎగురవేశారు. మండల పరిషత్‌కార్యాలయంలో ఎంపిడివో డా.లెక్కల అరుందతి జెండాను ఎగురవేశారు. స్థానిక పోలిస్టేషన్‌లో ఎస్ఐ రావుల రణదీర్‌రెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి శ్యామ్, ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘంలో సీవో బిక్షపతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా.కిరణ్‌రాజ్, ప్రశాంతి మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం రమేష్‌కుమార్, ఎస్‌బిఐ బ్యాంకులో బ్యాంకు మేనేజర్ డా.మహేష్, దుగ్గొండి హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి, దుగ్గొండి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కామిశెట్టి ప్రశాంత్, మల్లంపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు భద్రమ్మ, కస్తూర్బా బాలికల పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మంజుల, గిర్నిబావి మహాత్మగాంధీ జ్యోతిబాపూలే గురుకులంలో ప్రిన్సిపాల్ ఓదెల మల్లయ్య, గిర్నిబావిలో సర్పంచ్ వెంకటేశ్వర్లు, తిమ్మంపేట మోడెం శ్రీలత మల్లేష్, నారాయణతండాలో సర్పంచ్ అజీనమర నిర్మల వంశీనాయక్, మర్రిపల్లి సర్పంచ్ ద్యాగం సుజాత సుధాకర్, బొబ్బిరోనిపల్లి సర్పంచ్ శంకేషి కమలాకర్, నాచినపల్లి సర్పంచ్ పెండ్యాల రాజు, మందపల్లి సర్పంచ్ మారేడుగొండ శ్రీమాలత రాజేశ్వరచారి, చాపలబండ సర్పంచ్ అల్లాటి ప్రభు, లక్ష్మీపురం సర్పంచ్ కన్నం అలీమా చిరంజీవి, శివాజనగర్ సర్పంచ్ సుకినె నాగరాజు, చంద్రయ్యపల్లి సర్పంచ్ లత వీరేషంగౌడ్, రాజ్యతండా సర్పంచ్ అజ్మీర రజిత తిరుపతి, పోనకల్ సర్పంచ్ బొమ్మగాని వెంకటేశ్వర్లు జెండా ఎగురవేశారు. గిర్నిబావి పార్టీ కార్యాలయంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, తిమ్మంపేట హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడు రామ్మోహన్, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, చలపర్తిలో సర్పంచ్ కోటగిరి భాస్కర్ జెండాలను ఆవిష్కరించారు.




## మద్దిమేడారం జాతరకు ఎమ్మెల్యే దొంతికి ఆహ్వానం

**నల్లబెల్లి, జనవరి 26, ప్రభాతవార్త**



మండలంలోని నాగరాజు పల్లి శివారు మద్దిమేడారం జాతరకు రావాలని కోరుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి సోమవారం జాతర చైర్మన్ పబ్బు రాజేష్‌తో పాటు స్థానిక సర్పంచ్ ఎరుకల లలిత రఘున ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్టాడుతూ మద్దిమేడారం జాతరలోని సమ్మక్క-సారలమ్మ గద్దెలకు చేరుకున్న అనంతరం జాతరకు వస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వారాహీ దేవాలయ నిర్మాణానికి శ్రీకారం



**నర్సంపేట, జనవరి 26, ప్రభాతవార్త**

మండలంలోని మహేశ్వరం గ్రామ పరిధి మదిర గ్రామంలో మేచర్ వ్యాలీలో నిర్మిస్తున్న శ్రీశ్రీ వారాహీ అమ్మవారి దేవాలయ నిర్మాణానికి సోమవారం శ్రీకారం చుట్టారు. సుప్రభ డెవలప్పర్స్ యాజమాన్యం డీటీ వెంకటసుబ్బయ్య, చిదిరాల రఘునాథ్‌లు దేవాలయ నిర్మాణంలో భాగంగా బంగారు మైసమ్మ దేవాలయానికి కావాల్సిన స్థలాన్ని ఇచ్చారు. అంతేగాక నిర్మాణానిక కావాల్సిన పరికరాలను సైతం అందిస్తామన్నారు. స్థల శుద్ధి కార్యక్రమ పూజలో శ్రీనివాసశివానంద స్వామి, ములుక ఇందిర, గుండెబోయిన ఎల్లమ్మ, కొప్పు అశోక్, రంజిత్, శశి, కొండేటి హరీష్, శ్రీవాణిలతో పాటు దేవాలయ చైర్మన్ నాంపెల్లి కవిత నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## లంబాడ జాతి వేషాదరణతో పథకావిష్కరణ

**నల్లబెల్లి, జనవరి 26, ప్రభాతవార్త**



ఇటీవల సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ తమ జాతి మనుగడను గుర్తు చేసుకుంటూ లంబాడ జాతి వేశాదారణత జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన ఘట్టం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం బుచ్చిరెడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన భూక్య భద్రమ్మ, బావుసింగ్ ఇటీవల జరిగిన స్థానిక సంస్థలైన సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందారు. సోమవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సర్పంచ్ హోదాలో తమ లంబాడ జాతి వేశాదారణను గురునత చేసుకుంటూ ఆ వేశాదారణతో జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సర్పంచ్ భద్రమ్మ మాట్లాడుతూ అంతరించిపోతున్న తమ జాతి వస్త్రదారణ మళ్లి వెలుగులోకి రావాలని ఆకాంక్షిస్తే తమ బంజార జాతి వేశాదారణతో జాతీయ పథకాన్ని ఎగురవేయడం ఆనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు.

# జాతర ఏర్పాట్లలో తీవ్ర నిర్లక్ష్యం

## -బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సారగపాణి

**నల్లబెల్లి, జనవరి 26, ప్రభాతవార్త**

మండలంలోని టేకులమేడారం, మద్దిమేడారం జాతర ఏర్పాట్లలో తీవ్ర నిర్లక్ష్యం కనపడుతుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మద్దిమేడారం, టేకులమేడారం జాతరను సందర్శించిన బిఆర్ఎస్ శ్రేణులు వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సారంగపాణి మాట్లాడుతూ రూపాయలు 29.23లక్షల నిధులు ఉన్న భక్తులకు కనీస సౌకర్యాలు లేవని ఆయన దుయ్యబట్టారు. నాసీ రకం పనులు చేపట్టిన గుత్తేదారులపై సంబంధిత శాఖా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జాతరకు కేవలం రెండు రోజులు మానరతమే మిగిలి ఉన్నప్పటికి భక్తులకు కనీస అవసరాలైన త్రాగునీటి సౌకర్యం అస్థవ్యస్థంగా ఉందన్నారు. బోర్లు వేసినా నీరు రాకుండా మోటర్లు దించడం వాస్తవానికి ఉపయోగం లేకపోయినా కేవలం బిల్లుల కోసమే ఈ పనులను చేపట్టినట్లుగా కనిపిస్తుందన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే విద్యుత్ సౌకర్యంతో పాటు జాతరకు వచ్చే ప్రధాన రహదారి సైతం



ఆందోళన కరంగా ఉందన్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖా ఉన్నతాధికారులు ఈ పనులపై ప్రత్యేక చొరవ చూపి నాసీ రకంగా పనులు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యనరకమంలో ఫ్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి కోటిలింగాచారి, మాజీ వైస్‌ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, జాతర మాజీ చైర్మన్ చిట్యాల సీతారామ్‌రెడ్డి, స్థానిక నాయకులు కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయికి ఎంపికైన బాలికకు ఘనసన్మానం

**నల్లబెల్లి, జనవరి 26, ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన రామిని అర్చన వెంకటేష్ దంపతుల పెద్ద కుమార్తె స్నేహిత ఇటీవల జిల్లా స్థాయి రగ్బీ క్రీడలో రానుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన స్నేహితులు నల్లబెల్లి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించడంతోపాటు మండల అధ్యక్షుడు నీల వెంకటేశ్వర్లు గుప్తా నగదు పారుతోషికాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సంఘం అధ్యక్షులు మురికి రవీందర్ యువజన సంఘం అధ్యక్షులు రాముని సంతోష్. గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా. పురాం. సతీష్ పుల్లూరి శివప్రసాద్. రామిని చంద్రమోళి అరుణ. వెంకటేష్ తదితరులు పాల్గొని ఆ బాలికకు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు దేశస్థాయి అంతర్జాతీయ స్థాయికి క్రీడల్లో ఎదిగి ఉన్న ఊరికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని



వారు శుభాకాంక్షలు తెలియజేశారు. బిజెపి ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన రామిని స్నేహిత రగిబీ క్రీడలో రానుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన సందర్భంగా నల్లబెల్లి మండల బిజెపి శ్రేణులు సోమవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం బిజెపి మండల అధ్యక్షుడు తడక వినయ్ గౌడ్ మాట్లాడుతూ. పాఠశాల స్థాయి నుండి క్రీడల్లో రాష్ట్ర స్థాయికి ఎదిగిన స్నేహిత మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



జిల్లాస్థాయి మండల స్థాయి గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి నాయకుల పరామర్శ

**నెక్కొండ, జనవరి 26, ప్రభాతవార్త**

తొపనపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తరాల వెంకటయ్య గుండెపోటుతో మరణించగా ఆయన కుటుంబ సభ్యులను నెక్కొండ మండల పార్టీ సీనియర్ నాయకులు గటిక అజయ్ కుమార్ వారిని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. పార్టీలో చేరిన వారిలో కొమ్ము రమేష్ యాదవ్, గుండవరపు రవీందర్ రావు, తొపనపల్లి గ్రామ పార్టీ బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# మెరుగైన ఫలితాలను సాధిస్తున్న సింగరేణి సంస్థ

**విద్యుత్, సోలార్**
**ఉత్పత్తిలో ముందంజ**
**సింగరేణి జీఎం**
**ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి**
**ముఖ్య అతిధిగా**
**హాజరైన ఎంఎల్ఏ గండ్ర**



**భూపాలపల్లి, జనవరి26, ప్రభాతవార్త**

సింగరేణి సంస్థ వివిధ రంగాల్లో నిరంతరం తన స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ అన్ని ప్రభుత్వ రంగ సంస్థల కంటే మెరుగైన లక్ష్యాలను నిర్దేశించుకుంటూ తన వంతూ పాత్రను పోషిస్తుందని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి జీఎం కార్యాలయంలో జాతీయ పతాకంను ఆవిష్కరించిన అనంతరం పలు రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. అనంతరం సుభాస్‌కాలనీ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్, విద్యార్థుల గౌరవ వందనంను స్వీకరించారు. కార్యక్రమంకు ముఖ్య అతిధిగా భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు హాజరై గణతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని సింగరేణి కార్మిక కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జీఎం రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఏటాటా మెరుగైన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలతో పాటు స్వయంగా ధర్మల్ విద్యుత్, సోలార్ ఉత్పత్తిని కూడా చేస్తూ రాష్ట్ర, దేశ విద్యుత్ కొరతను నివారించటంలో ప్రధాన భూమిక పోషిస్తున్నామన్నారు. కంపనీ విస్తరణలో భాగంగా నైనీ బ్లాక్ నందు త్వరలో ఉత్తత్తి ప్రారంభం కానుందని, గత సంవత్సరంతో పోల్చితే ఈ ఏడాది కూడా ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా అంశాల్లో సమిష్టి కృషితో మెరుగైన అభివృద్ధి సాధిస్తూ లక్ష్య సాధనలో ముందుకు పోతున్నామన్నారు. 2016లో సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి మాత్రమే చేసి బొగ్గు పరిశ్రమగా గుర్తింపు సాధించినప్పటికి తదుపరి విద్యుత్ తయారీ రంగంలో ప్రవేశించి 1200 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూ తెలంగాణ రాష్ట్రానికి అందిస్తుందని అన్నారు. అతి త్వరలో మరో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్‌ను ప్రారంభించుటకు కృషి జరుగుతుందని, ఈ ప్లాంట్ ప్రారంభం ద్వారా దేశాభివృద్ధికి సింగరేణి సంస్థ దిక్సూచిగా మరింత గుర్తింపు సాధించగలదనే విశ్వాసం ఉందన్నారు. సోలార్ పద్ధతిలో 300 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు ప్రతిపాదించగా 224 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయటం జరుగుతుందని, మరో 76 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి కృషి జరుగుతుందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు ఉత్పత్తి లక్ష్యం 56.33మిలియన్ టన్నులు కాగా 47.28 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధించామన్నారు. అండర్‌గ్రౌండ్ గనులలో ఎస్‌డిఎల్ యంత్రాల పనితీరు, ఇసుక కొరత, వివిధ సమస్యలు, మెడికల్ ఇన్‌వాలిడేషన్ ద్వారా నైపుణ్యం కలిగిన ఉద్యోగులు అత్యధికంగా పదవీ విరమణ పొందటం, యువ ఉద్యోగుల గైర్హాజర్ వలన అనుకొన్న స్థాయిలో ఉత్పత్తిని సాధించలేక పోతున్నామన్నారు. భూపాలపల్లి ఏరియాలో నష్టాలను తగ్గించుకోవటంతో పాటు ఉత్పత్తి పెరుగుదలకు ప్రణాళికలను రూపొందించటం జరిగిందని వెల్లడించారు. ఉత్పత్తితో పాటు కార్మిక సంక్షేమంకు సింగరేణి సంస్థ కట్టుబడి ఉందని, ఇందులో భాగంగా 1545 మందికి కారుణ్య నియాకాలను చేపట్టి నియామక పత్రాలను అందించామని, 25 లక్షల ఏక మొత్తంను 135 మందికి, 45 మందికి ఎంఎంసి ఇవ్వటం జరిగిందన్నారు. వడ్డీ మాఫీ పథకం కింద 754 మందికి శాంక్షన్ ఆర్డర్స్ ఇవ్వటం జరిగిందని వెల్లడించారు. సింగరేణి సేవా సమితి ద్వారా ప్రాజెక్టు ప్రభావిత గ్రామాలు, పరిసర గ్రామాల యువతకు సోలార్ టెక్నాలజీ, డ్రోన్ టెక్నాలజీ, కంప్యూటర్ డిటిపి కోర్సులలో శిక్షణ ఇవ్వటం జరిగిందన్నారు. నూతనంగా సింగరేణి ఉద్యోగుల కోసం ఆదునిక హంగులతో జిమ్ ఏర్పాటు చేశామని, ప్రమాదాల నివారణకు మల్టి డిపార్ట్‌మెంట్ టీంల ద్వారా నియంత్రణ చేస్తున్నామని వెల్లడించారు. భూపాలపల్లి ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని జీఎం రాజేశ్వర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు.

**ఉత్తమ ఉద్యోగులకు సన్మానం:** భూపాలపల్లి ఏరియా ఉత్తమ ఉద్యోగులను సింగరేణి యాజమాన్యం ఎంపిక చేయగా రిపబ్లిక్ దినోత్సవంను పురస్కరించుకొని ఉత్తమ ఉద్యోగ కుటుంబాలను భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. కేటికే 1వ గనిలో ఫోర్‌మెన్ అదేం సంతోష్‌కుమార్, లైన్‌మెన్ జడల శ్రీనివాస్, కేటికే 5వ గనిలో సీనియర్ మైనింగ్ సర్ధార్ గటిక స్వామి, ఎలక్ట్రిషియన్ దొంగరి రఘు, కేటికే 6వ గనిలో టెండల్ సూపర్‌వైజర్ పి వెంకటేశ్వర్లు, కోల్‌కట్టర్ అగ్గు బాపు, కేటికే ఓసీపీ 02లో ఫోర్‌మెన్ వి రాజమొగిలి, జనరల్ అసిస్టెంట్ మదీరా కోమురయ్య, కేటికే ఓసీపీ 03లో ఫోర్‌మెన్ మొహ్మద్ వజీద్ అలీ, చైన్‌మెన్ కొండే సాంబమూర్తి ఆయా గనుల ఏజంట్‌లు, గని మేనేజర్‌లు, వెల్ఫేర్ ఆఫీసర్‌ల సమక్షంలో సన్మానం చేశారు. అనంతరం పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సేవా అద్యక్షురాలు సునిత రాజేశ్వర్‌రెడ్డి, ఎస్ఓటుజీఎం కవీంద్ర, అధికారులు జోతీ, మాటూరి రవీందర్, తిరుపతి, రవికుమార్, సల్ల శ్యాంసుందర్, క్రాంతికుమార్, శ్రావన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర్య దినోత్సవ వేడుకలు

**భూపాలపల్లి, జనవరి26, ప్రభాతవార్త**

గణతంత్ర్య దినోత్సవాలను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ ఈ జోన జాతీయ పతాకంను ఆవిష్కరించగా అడిషినల్ కలెక్టర్ విజయలక్ష్మి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. బిఆర్ఎస్ కార్యాలయంలో పట్టణ అద్యక్షులు కటకం జనార్థన్, బీజేపీ కార్యాలయంలో జిల్లా అద్యక్షుడు ఏగునూతుల నిషిధర్‌రెడ్డి జాతీయ పతాకంను ఆవిష్కరించగా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తీరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్ తదితరులు హాజరయ్యారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అద్యక్షుడు రవిపటేల్ ఆద్వర్యంలో జరిగిన వేడుకల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాల అద్యక్షుడు పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ జాతీయ జండాను ఆవిష్కరించారు. ఐఎన్‌టియుసి బ్రాంచీ కార్యాలయంలో జాతీయ పతాకంను వైస్ ప్రసిడెంట్ బేతెల్లి మధుకర్‌రెడ్డి ఆవిష్కరించగా కేంద్ర కమిటీ, బ్రాంచీ కమిటీ నాయకులు జోగ బుచ్చయ్య, పసునూటి రాజేందర్, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. బీఎంఎస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంకు వర్కింగ్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరు కాగా వైస్ ప్రసిడెంట్ వెలబోయిన సుజేందర్ జాతీయ పతాకంను ఎగురవేశారు. ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ డెన్ కార్యాలయంలో 77వ గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకంను ఇంచార్జీ వాసినేని శ్రీనివాసరావు ఆవిష్కరించారు. సింగరేణి సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆవరణలో అద్యక్షులు సెగ్గెం సిద్దూ జాతీయ పతాకంను ఎగురవేయగా ప్రధాన కార్యదర్శి కెక్కర్ల శ్రీనివాస్, కోశాధికారి లక్కం మదుసూదన్ ఇతర కాంట్రాక్టర్‌లు పెద్ద ఎత్తున హాజరు కాగా, పద్మశాలీ పరపతి సంఘం కార్యాలయం వద్ద ఆ సంఘం ప్రధాన కార్యదర్శి అడ్డగట్ల శ్రీధర్ జాతీయ పతాకంను ఆవిష్కరించారు. టిఎన్‌జివో కార్యాలయం వద్ద జిల్లా అద్యక్షుడు బూరుగు రవికుమార్ జాతీయ జండాను ఆవిష్కరించగా పలువురు జిల్లా నాయకులు పాల్గొన్నారు. అనంతరం నర్సింగ్ ఆఫీసర్స్ టేబుల్ క్యాలండర్‌ను మెడికల్ సూపరెండెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, టిఎన్‌జివో జిల్లా అద్యక్షుడు బూరుగు రవికుమార్ ఆవిష్కరించారు. తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో సీనియర్ కార్మిక అధికారి ఎం మారుతి జాతీయ జండాను ఆవిష్కరించగా సంఘం రాష్ట్ర అద్యక్షులు కామెర గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.





## జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా కొనసాగించాలి

**లక్ష్మారెడ్డిపల్లిలో తీర్మానానికి మద్దతుగా**
**సంతకం చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్**
**గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఇది వెన్నెముకలా నిలుస్తోంది**
**పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వాల**
**ధ్యేయంగా ఉండాలన్న ఎమ్మెల్యే**

**భూపాలపల్లి, జనవరి 26, ప్రభాతవార్త**



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ, ఈరోజు భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో కీలక తీర్మానం చేశారు. కాగా, ఈ తీర్మానానికి మద్దతుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి పాల్గొని సంతకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఉపాధి హామీ పథకం ద్వారా లక్షలాది కుటుంబాలకు ఉపాధి లభిస్తోందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఇది వెన్నెముకలా నిలుస్తోందన్నారు. పథకంలో ఎలాంటి కోతలు విధించకుండా, కూలీలకు సమయానికి వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ కూలీలకు వేతనాలను పెంచాలని, పనిదినాల సంఖ్యను కూడా పెంచాలని ఎమ్మెల్యే కోరారు. పేదల సంక్షేమమే ప్రభుత్వాల ధ్యేయంగా ఉండాలని స్పష్టం చేశారు. !!భూపాలపల్లిలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే......77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జాతీయ పతాకమును ఆవిష్కరించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం, ప్రెస్ క్లబ్, జంగేడు ఆటో స్టాండ్, జిల్లా గ్రంథాలయం మరియు అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మహాముత్తారం, జనవరి 26, ప్రభాతవార్త**

మహాముత్తారం మండలంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో దండు శ్రీనివాస్ త్రివర్ణ పతాకాన్ని ఎగురావేశారు. మండల ప్రజా పరిషత్ లో ఎంపీడీఓ నిశాంత్, సబ్ స్టేషన్‌లో ఎఈ గుర్రాల ప్రశాంత్ కుమార్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సందీప్ కుమార్, పోలీస్ స్టేషన్ లో మహేందర్ కుమార్ యాదవ్, ఇందిరా క్రాంతి పథకం లో వనిత, ప్రాథమిక సహర సంఘములో సీఈఓ మార్క శ్రీధర్ గౌడ్, పశువుల ఆసుపత్రిలో పశు వైద్యధికారి భరత్, జిల్లా పరిషత్ సెకండరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి, మండల పరిషత్ పాఠశాలలో ప్రభాకర్ చారి, గౌతమ్ మోడల్ ప్రైవేట్ స్కూల్ ప్రిన్సిపాల్ రాంచందర్ రెడి, గ్రామ పంచాయితీలో కార్యదర్శి శ్రీకాంత్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పక్కల సడవలి, గ్రామ పంచాయతీలో, ప్రైవేట్ పాఠశాలలో పాటు వివిధ ఆఫీస్‌లలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు కొండగొర్ల బాపు, సింగారం సర్పంచ్ బెల్లంకొండ సమ్మయ్యలు బహుమతులు అందజేశారు.



# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**-జెండా ఆవిష్కరించిన**

**కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్.టి.ఆర్ స్టేడియంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుకు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ఎస్పి శబరీష్‌తో కలసి గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఫలితంగా 1950జనవరి26న గణతంత్ర దేశంగా అవతరించిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు చేరువగా పాలన అందిస్తుందని, అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 20ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 173సబ్ సెంటర్లు, ఒక పట్టణ ఆరోగ్య కేంద్రం, ఒక బస్తీ దవాఖాన, రెండు కమ్యూనిటి హెల్త్‌సెంటర్‌లు, ఒక వైద్య కళాశాల, ఒక నర్సింగ్ కళాశాల ద్వారా జిల్లా ప్రజలకు సత్వర ఆరోగ్య సేవలు అందించబడుతున్నాయన్నారు. అదేవిధంగా విద్యాశాఖలో జిల్లాలో 1034పాఠశాలల్లో మొత్తం 1,00,078మంది విద్యార్థిని విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, ఉచిత పాఠ్యపుస్తకాల



పంపిణీ తదితర కార్యక్రమాలు నిర్వహిండబడుతున్నాయన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా 2025-26వానాకాల సీజన్‌కు గాను 2,11,810మంది రైతులకు 4.46లక్షల ఏకరాలకు గాను 268.08 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. రైతు భీమాలో 1,46,052మంది రైతులు నమోదు చేసుకోగా 210మంది రైతులు మరణించగా వారి నామిని ఖాతాల్లో 10.50కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. యాసంగి సీజన్‌కు 32,276టన్నుల ఇతర ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆయిల్‌ఫామ్ సాగుకు భౌతిక లక్ష్యం 4500ఎకరాలు, ఆర్థిక లక్ష్యం 1364లక్షలు కాగా ఇప్పటి వరకు భౌతికంగా 1027ఎకరాలు, ఆర్థికంగా 311లక్షల ప్రగతి సాదించబడిందన్నారు. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం ద్వారా 2,36,000మంది కూలీలకు జాబ్ కార్డులు జారీ అయ్యాయని, 2025-26కు గాను 23.04లక్షల పనిదినాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 10670ఇందిరమ్మ ఇళ్లు కేటాయించగా 10,181గృహాలు మంజూరై 8506గృహాలు వివిధ దశలో నిర్మాణంలో ఉన్నాయన్నారు. పౌరసరఫరాల శాఖ ద్వారా కార్డు లేని వారికి 558 చౌకధరల దుకాణాల ద్వారా 2,59,729ఆహార భద్రత కార్డులు, 16,815 అంత్యోదయ కార్డులు, 2అన్నపూర్ణ కార్డుదారులకు 5219టన్నుల బియ్యం కేటాయించ డం జరిగిందన్నారు. ధాన్యం సేకరణలో భాగంగా 260 కొనుగోలు కేంద్రాల ద్వారా 46,920రైతుల నుండి 2,32,570టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 528కోట్లు చెల్లించడం జరిగిందని సన్నరకం ధాన్యానికి రూ.500బోనస్ ద్వారా 64.47కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. జిల్లా పోలీస్ శాఖ ద్వారా గుడుంబా, నల్లబెల్లం, గంజాయి సాగు, రవాణా జరుగకుండా నియంత్రణ చర్యలు



చేపట్టడం జరుగుతుందన్నారు. అటవీశాఖ ద్వారా తెలంగాణ హరితహారం పథకం ద్వారా 50లక్షల మొక్కలు నాటి 100శాతం లక్ష్యసాధన చేయడం జరిగిందన్నారు. మహబూబాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు ప్రభుత్వ కార్యక్రమాలల్లో జిల్లాను అగ్రభాగాన నిలబెట్టేలా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ వేడుకల్లో ఆయా శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట పంచాయతీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**బయ్యారం,జనవరి26,ప్రభాతవార్త:**



మండలంలోని కొత్తపేట గ్రామపంచాయతీలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ జెండా ఆవిష్కరించారు. గ్రామ పెద్దలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్‌నాయక్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపేందుకు సంకల్పంతో ముందుకు సాగుతామని అన్నారు. ఉప సర్పంచ్ రావి వీరభద్రం, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రామ్మూర్తి, టిడిపిపార్టీ మండల అధ్యక్షుడు కోటేశ్వరరావు, పెండ్యాల శివయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చిన్నగూడూరులో పలు కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

**చిన్నగూడూరు,జనవరి26,ప్రభాతవార్త:**



మండలంలోని ఉగ్గంపల్లి, మెగ్యతండాలలో డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన అన్నెపర్తి లచ్చమ్మ, జక్కుల బిక్షం మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి మనోధైర్యం ఇచ్చారు. వారి కుటుంబాలకు ఆర్థికసాయం అందజేశారు. ఈ పరామర్శలో ఎమ్మెల్యే వెంట మురళీధర్‌రెడ్డి, బట్టునాయక్, దాసరి రాజు, మేఘ్యు, మురళి, మల్లేశం, శ్రీను తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో 19వార్డు బరిలో ఉంటా

**-అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించాం**

**-కరోన సమయంలో అనేకమందిని ఆదుకున్నాం**

**-చిందిరాల అరుణ-జ్ఞానేశ్వర్ దంపతులు**

**మహబూబాబాద్ టౌన్,జనవరి26,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మున్సిపాలిటి పరిధిలోని 19వ వార్డు నుండి సిపిఐ పార్టీ తరుపున పార్టీ జిల్లా కార్యదర్శి విజయ్ సారథి ఆశీస్సులతో బరిలో ఉంటానని సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు చిందిరాల అరుణ-జ్ఞానేశ్వర్ స్పష్టం చేశారు. సోమవారం వార్త విలేఖరితో మాట్లాడుతూ గత 40ఏళ్ల నుండి పట్టణంలో అవిశ్రాంతంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి శ్రేయస్సు కోసం ఆహర్నిశలు కృషిచేస్తున్నామని తెలిపారు. తన సొంత ఖర్చులతో అనేక అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి పేదల ఆకలి తీర్చుమన్నారు. పేదల కనీస అవసరాలైన దుస్తులు, భోజనం, గూడు ఏర్పాటు చేశామన్నారు. కరోన సమయంలో అనేకమందికి భోజనం అందించి ఆదుకున్నామన్నారు. వరద సమయంలో అనేకమందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశామన్నారు. బీద విద్యార్థులకు నోట్‌బుక్‌లు, దుస్తులు పంపిణి చేశామని రోగులకు పండ్లు పంపిణీ చేశామన్నారు. నిత్యం ప్రజల కోసం పాటుపడుతూ ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం దిశగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఎలాంటి పదవి లేకుండానే పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ బీదలను ఆదుకుంటూ వస్తున్నామని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 19వ వార్డు నుండి బరిలో ఉంటున్నానని ప్రజలు నన్ను ఆశీర్వదించి ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ప్రింట్ మీడియా, డిస్టిబ్యూటర్స్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

**మహబూబాబాద్ టౌన్,జనవరి26,ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రింట్ మీడియా, డిస్టిబ్యూటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించగా జిల్లా అధ్యక్షుడు గోపాల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఏజెంట్లు, పేపర్ బాయ్స్ పాల్గొనగా వారికి మెమోంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, శంకర్‌నాయక్, శ్రీనివాస్, రంగు సురేష్, అంకుష్‌పాషా, ముత్తయ్య, చెన్నయ్య, వెంకన్న, వెంకట్, ఇబ్రహీం, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేత

**బయ్యారం,జనవరి26,ప్రభాతవార్త:**



మండలంలో వివిధ శాఖల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన అధికారుల సేవలను గుర్తిస్తూ ప్రభుత్వం ఉత్తమ సేవా అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేసినట్లు మండల అధికారులు తెలిపారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాకేంద్రంలోని ఎన్‌టిఆర్ స్టేడియంలో జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పీ శబరీష్, జెసి లెనిన్‌వత్సల్‌టొప్పోల చేతుల మీదుగా బయ్యారం ఎంపిడివో దీపిక, రెండవ సారి మండల వ్యవసాయ అధికారి కే.రాజు, పోలీస్ శాఖ నుండి కోటేశ్వరరావులు ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

## బయ్యారంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**బయ్యారం,జనవరి26,ప్రభాతవార్త:**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండంలోని ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు నాగరాజు, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడిఓ దీపిక, పోలీస్ స్టేషన్‌లో సీఐ రవీందర్, ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో సువర్చల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ విజయ్‌కుమార్, విద్యుత్‌శాఖలో ఏఈ సుమన్, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నెల్లికుదురు,జనవరి 26, ప్రభాతవార్త**

మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు,సర్పంచ్‌లు అయా కార్యాలయాలు, గ్రామపంచా



యతీల వద్ద జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం మాట్లాడుతూ.. .భారతదేశం తన రాజ్యాంగాన్ని స్వీకరించి అధికారికంగా గణతంత్ర రాజ్యంగా మారిన జనవరి 26న వలస పాలన నుండి విడిపోయి భారతదేశం అధికారికంగా గణతంత్ర రాజ్యాంగ అవతరించిందని ఉపన్యసించారు. 26న గణతంత్ర దినోత్సవంను పురష్కరించుకుని జాతీయ జెండాను తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ చంద నరేష్,ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ కుమార్,పోలీస్‌స్టేషన్లో ఏఎస్ఐ యాకన్న,ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ రాందాస్,మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ ఉపేందం



రావు,ప్రభుత్వ అస్పత్రిలో డా.రమ్య,వెలుగు కార్యాలయంలో వెలుగు ఏపిఎం నరేందర్,మండలంలోని సహాకార సొసైటీల్లో సిఈఓలతోపాటు నెల్లికుదురు గ్రామపంచాయతీలో సర్పంచ్ పులి వెంకన్న,రామన్నగూడెంలో సర్పంచ్ బండి శ్రీనువాస్,బ్రాహ్మాణకొత్తపల్లిలో సర్పంచ్ చిర్ర యాకాంతం,నైనాలలో సర్పంచ్ యాసం సంధ్య రమేష్‌లతోపాటు మండలంలోని అయా గ్రామాల్లో అయా గ్రామాల సర్పంచ్‌లు,కార్యాల యాల్లో కార్యాలయ అధిపతులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గ్రామపంచాయతీల్లో అయా గ్రామపంచాయతీల పాలక వర్గాలు,సిబ్బంది,ప్రజలు,అయా కార్యాలయాల్లో అయా కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## తండాల అభివృద్ధికి సర్పంచులు కృషి చేయాలి...

**తొర్రూరు జనవరి 26 ప్రభాత వార్త**

గిరిజన సర్పంచులు ఆదర్శవంతమైన పాలన అందిస్తూ తండాల అభివృద్ధికి కృషి చేయాలని డిసిసి అధ్యక్షులు భూక్య ఉమా మురళి నాయక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్ లు తెలిపారు. గిరిజన సామాజికవేత్త జాటోత్ సాయి కృష్ణ,ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ల ఆధ్వర్యంలో సోమవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో మండలంలోని గిరిజన ప్రజా ప్రతినిధులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం యాదగిరి నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, పరిపాలన అంశంలో రాజకీయాలను దూరంగా ఉంచుతూ రాబోయే 5 సంవత్సరాలపాటు పని చేయాలని సూచించారు. తండాలు, గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేసుకునేందుకు సర్పంచ్ పదవి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాలు నాయక్, సేవాలాల్ బంజారా సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రామచంద్రనాయక్, సేవాలాల్ గుడి నిర్మాణ కమిటీ ఎంప్లాయిస్ అధ్యక్షుడు డి. కిషన్ నాయక్, డాక్టర్ కిరణ్ నాయక్, గిరిజన నాయకులు స్వామి నాయక్,బాలు నాయక్,రమేష్ నాయక్,వెంకన్న, శీను నాయక్ పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ...

**తొర్రూరు జనవరి 26 తర్వాత వార్త**

పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు స్థాని కోర్టులో జడ్జి ధీరజ్ కుమార్ జెండా ఆవిష్కరణ చేశారు ఎంపీడీవో ఎంఆర్ఓ స్థానిక మున్సిపల్ . కమిషనర్ జెండా ఆవిష్కరణ చేశారు అదేవిధంగా బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి అర్బన్ మండల అధ్యక్షుడు పైండ్ల రాజేష్ జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా పైండ్ల రాజేష్ మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ఫలితంగానే గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నామని ప్రజల హక్కుల సాధనకై పోరాడుతామని ఈ సందర్భంగా తెలిపారు కార్యక్రమంలో జిల్లా మాజీ కార్యదర్శి మాజీ కౌన్సిలర్ కొలుపుల శంకర్ మంగళపల్లి యాకన్న చల్వాయి సత్యనారాయణ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు దూకుంట్ల విజయ వెలగపూడిశోభ తూర్పాటి సాయి ముఖేష్ గడ్డల శేఖర్ ప్రధాన కార్యదర్శి నడిగడ్డ సందీప్ పి సంతోష్ నరుకుటి చలపతి రాజు గట్ల భరత్ జలగం రవి చెన్నోజు విజయ్ కుమార్ బొమ్మరాతి రాజ్ కుమార్ ధరావత్ తేజస్ నాయక్ రాయపురం రాజ్ కుమార్ కాగు నవీన్ నూకల నవీన్ ఎండి ఇస్మాయిల్ తాటి జగదీష్ దేవరకొండ విష్ణువర్ధనా చారి నరుకుటి సాయి గణేష్ సరివి వెంకటేష్ సిహెచ్ శీను తూర్పాటి సారయ్య బొల్లు ప్రవీణ్ మచ్చ ఉదయ్ రమేష్ తూర్పాటి మోహిత్ తూర్పాటి వెంకటేశ్వర్లు అలిసేరి సునీత తూర్పాటి ప్రణీత్ సంతోష్ దేవయ్య తదితరులు పాల్గొన్నారు



# తొర్రూరు వార్త

## 1964 నుండి 69వ బ్యాచ్.. పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**నెల్లికుదురు,జనవరి 26,ప్రభాత వార్త**

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వృద్ధ పూర్వ విద్యార్థులు 1964 నుండి 69వ బ్యాచ్ పూర్వ విద్యార్థులు సమ్మేళనం గత 15 ఏళ్ల నుండి నిర్వహించుకుంటున్నారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని 15 ఏళ్ల నుండి జడ్పీహెచ్ఎస్ మరియు గౌట్ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న మెరిట్ వి మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు



ప్రోత్సహించే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. జి సోమయ్య ఆంజనేయులు మల్లారెడ్డి లక్ష్మీ నరసయ్య శేషావతారం వెంకటరాములు గడ్డం లక్ష్మీ నరసింహ అప్పన స్వామి లు మాట్లాడుతూ 1964 నుండి 69వ బ్యాచ్ పూర్వ వృద్ధ విద్యార్థుల మేము గత 15 సంవత్సరాల నుండి గణతంత్ర దినోత్సవం పరస్కరించుకొని జడ్పీహచ్ఎస్ హైస్కూల్ మరియు గౌట్ హైస్కూల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు అత్యంత చదువు చదువుకొని ఎక్కువ మార్కులు సాధించి క్రమశిక్షణతో ఉన్నటువంటి వారికి ప్రథమ బహుమతి మూడువేల రూపాయలు ద్వితీయ బహుమతి 2500 చొప్పున నగదు బహుమతి ఈ రెండు పాఠశాల చదువుతున్న విద్యార్థులకు ఇస్తున్నామని అన్నారు విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని అన్నారు. మేము గతంలో ఈ పాఠశాల చదువుకొని వివిధ రంగాలలో విధు లు నిర్వహించి రిటైర్డ్ అయి వృద్ధాప్యంలో ఉండి కూడా పాఠశాల మరియు విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని అన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మాకు పాఠాలు బోధించిన గురువులకు శాలువతో ఘనంగా సత్కరించి వారి పాదాభివందనాలు చేస్తున్నమని అన్నారు. వారు చెప్పిన బోధనలతోనే మేము ఈరోజు ఈ స్థాయిలో ఉండి కొంతమందికి సహాయం అందించి స్థాయిలో ఉన్నామని అన్నారు. విద్యార్థులు మీరు కూడా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి వెళ్లి మీరు కొంతమందికి మీ వంతు సహాయ సహకారాలు సమాజానికి అందించాలని కోరారు.

## టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుక

**నెల్లికుదురు, జనవరి 26, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకొని మండల పార్టీ అధ్యక్షుడు పార్టీ వెంకట్ రెడ్డి పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో



నెల్లికుదురు మాజీ జెడ్పిటిసి వెన్నాకుల వాణి శ్రీనివాస్, పులి రామచంద్రు, కుదురు గ్రామ పార్టీ అధ్యక్షులు గొట్టిముక్కుల ఆది రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి వరిపెల్లి వెంకటేష్, యూత్ అధ్యక్షులు హెచ్ అశ్విన్, వార్డు సభ్యురాలు విజయలక్ష్మి ,వెంకటేష్, కొమురెల్లి, రామ్మల్లు, సలుగు శీను రమణ, మహేష్, అశోక్, పద్మ,యకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*గూడూరు, జనవరి 26, ప్రభాతవార్త*

భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం గూడూరు మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఈమేరకు మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, కార్యాలయాలు, పాఠశాలలతో పాటు మండలంలోని 41 గ్రామపంచాయతీల పరిధిలోని పంచాయతి కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. కన్నుల



పండుగగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ర్యాలీలు, దేశభక్తి గీతాలు, నినాదాలతో హోరెత్తించారు. శిశు తరగతి మొదలు ఎస్ఎస్‌సి చదివే వారి వరకు చాలామంది విద్యార్థులు భరతమాత, ఇతర జాతీయ నాయకుల వేషధారణలతో జాతీయ జెండాలను చేత పట్టుకొని ర్యాలీల్లో పాల్గొన్న తీరు అందరిని ఆకట్టుకుంది. గూడూరు తహసిల్ కార్యాలయంలో సాయుధ పోలీసుల గౌరవ వందనం మధ్య తహసిల్దార్ నాగభవాని, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ సత్యనారాయణ, గ్రామపంచాయతిలో సర్పంచ్ వాంకుడోతు సునితకొమ్మాలునాయక్, ట్రెజరీ కార్యాలయంలో ఎస్టీఓ ఎండి రఫీ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో ఎఓ మాలిక్, పిఎసిఎస్‌లో పర్సన్ ఇంచార్జి శ్రీనివాసరావు, ఉన్నత పాఠశాలల్లో హెచ్ఎంలు సత్యనారాయణ, సుజాతలు జాతీయ జెండాలను ఎగురవేసారు. అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో కూడా జాతీయపతాకాలను ఎగురవేసారు. స్థానిక అరవింద విద్యాలయంలో కరస్పాండెంట్ పింగిలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వైజ్ఞానిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు సునిత, కొమ్మాలునాయక్‌లను పాఠశాల యాజమాన్యం శాలువాతో సత్కరించింది.

## గూడూరు నుండి మేడారం బస్సులు ప్రారంభం

*గూడూరు, జనవరి 26, ప్రభాతవార్త*

ఈనెల 28 నుండి జరగనున్న మేడారం మహాజాతర నేపథ్యంలో ఈ ప్రాంతం నుండి తల్లులను దర్శించుకునేందుకు వెళ్లే భక్తుల సౌకర్యం దృష్ట్యా గూడూరు నుండి కూడా ఆర్టీసి బస్సు సేవలను ప్రారంభించారు.




మహబూబాబాద్ డిపో ఆధ్వర్యంలో గూడూరు బస్టాండ్‌లో స్థానిక సర్పంచ్ సహకారంతో ప్రత్యేక పాయింట్ ఏర్పాటు చేశారు. కాగా గూడూరు నుండి బయలు దేరిన తొలి మేడారం బస్సును స్థానిక సర్పంచ్ వాంకుడోతు సునితకొమ్మాలునాయక్ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. గూడూరు నుండి మేడారం వెళ్లే భక్తులకు పెద్దలకైతే రూ.300లు, పిల్లలకైతే (పదేళ్లలోపు) రూ.190ల చొప్పున చార్జీలు వసూలు చేయనున్నట్లు పాయింట్ ఇంచార్జిలు ఎస్‌కె అంజద్, ఎండి షరీఫ్‌లు తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు. జాతర ముగిసే వరకు గూడూరు నుండి మేడారంకు నేరుగా బస్సులు నడపడం జరుగుతుందన్నారు. బస్సు ప్రారంభ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంటి స్వామితో పాటు పలువురు వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతి సిబ్బందికి దుస్తుల పంపిణి

*గూడూరు, జనవరి 26, ప్రభాతవార్త*

గణతంత్రదినోత్సవం సందర్భంగా మండలంలోని వెంగంపేట గ్రామపంచాయతి సిబ్బంది, పంచాయతి కార్యదర్శికి సోమవారం నూతన దుస్తులు అందజేసి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ జవహర్, ఉపసర్పంచ్ కట్ల విష్ణు, కాంగ్రెస్‌పార్టీ గ్రామ అధ్యక్షుడు బొడ్డు సూర్యనారాయణతో పాటు పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## క్రికెట్ విజేతలకు ట్రోఫీలు అందజేత

*గూడూరు, జనవరి 26, ప్రభాతవార్త*

మండలంలోని నాయకపల్లి గ్రామంలో అక్కడి క్రికెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్‌పిఎల్-5 (నాయకపల్లి ప్రీమియర్ లీగ్) జిల్లా స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు సోమవారం నాటితో ముగిసాయి. సంక్రాంతి పర్వదినాన్ని



పురస్కరించుకొని ఈ నెల 11న ఈ క్రికెట్ టోర్నీని ప్రారంభించగా వివిధ ప్రాంతాల నుండి 25 టీములు తలపడ్డాయి. కాగా ఫైనల్ మ్యాచ్‌లో చిన్నముప్పారం జట్టు విజేతలుగా నిలవగా నాయకపల్లి జట్టు రన్నర్స్‌గా నిలిచారు. ప్రథమ బహుమతిగా నగదు, ట్రోఫీని సర్పంచ్ గుండెల వీరన్న చిన్న ముప్పారం జట్టుకు అందజేయగా ద్వితీయ బహుమతిని ఉపసర్పంచ్ గోగుల కుమారస్వామి క్రీడాకారులకు అందజేసారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ బహుమతిని సొల్లేటి లక్ష్మీనారాయణ, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ బహుమతిని బొబ్బ శ్రీనివాసరెడ్డిలు అందజేసారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్నీ నిర్వాహకులు, గ్రామస్తులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి పరామర్శ

*గూడూరు, జనవరి 26, ప్రభాతవార్త*

గూడూరుకు చెందిన బిఆర్ఎస్‌పార్టీ కార్యకర్త బొంత రాములు మృతి



చెందగా మాజీ ఎంపి, జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాలోతు కవిత, మాజీ మంత్రి సత్యవతిరాథోడ్, మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్‌లు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాములు మరణ వార్త తెలుసుకొని సోమవారం గూడూరుకు విచ్చేసిన వారు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన అకాల మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసారు. వారి వెంట పార్టీ మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డితో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వార్డ్‌మెంబరైన విలేకరికి అభినందన

*గూడూరు, జనవరి 26, ప్రభాతవార్త*

మండలంలోని నూతన గ్రామపంచాయతి హరిశ్చంద్రుతండాకు చెందిన బోడ రాజు విలేకరిగా పని చేస్తూ పంచాయతి ఎన్నికల్లో పోటీ చేసి వార్డు సభ్యుడిగా ఎన్నికైన నేపథ్యంలో ఆయనను సోమవారం జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో సన్మానించారు. ఈమేరకు గూడూరులో నిర్వహించిన కార్యక్రమంలో రాజుకు అభినందనలు తెలుపుతూ శాలువా కప్పి సత్కరించారు. గిరిజన వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్‌నాయక్, నర్సింహనాయక్, టియుడబ్ల్యుజె మండల అధ్యక్షుడు గుర్రపు యాకాంబ్రం, ఒక్కరు మారిన చాలు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ గోపినాథ్, భూక్య నర్సింహ, సంతోష్ పాల్గొన్నారు.






## ఎస్ఐకి ప్రశంసా పత్రం

*గంగారం, జనవరి 26, ప్రభాతవార్త*

గంగారం ఎస్సై రవికుమార్ విధి నిర్వహణలో చూపిన అంకితభావం,



సమర్థతకు గుర్తింపుగా ఉత్తమ సేవల పురస్కారం అందుకున్నారు. ఈ మేరకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్, ఎస్పీ శబరిష్ చేతుల మీదుగా, ఎస్ ఐ రవికుమార్ ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ ఐ కి మండల ప్రజలు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గంగారం మండలంలో గణతంత్ర వేడుకలు

*గంగారం, జనవరి 26, ప్రభాతవార్త*

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలో ప్రజాప్రతినిధులు అధికారులు ఘనంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బాలకిషన్ ఎంపీడీవో కార్యాలయంలో



ఎంపీడీవో బి వైష్ణవి అటవీశాఖ కార్యాలయంలో అటవీ అధికారి మంగీలాల్ పోలీస్ స్టేషన్లో ఎస్సై రవికుమార్ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ ప్రత్యూష డాక్టర్ సాయినాథ్, మండల విద్యావనుల కేంద్రంలో ఎంఈఓ రమాదేవి, కాంగ్రెస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు టిఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా అధికారులు గ్రామ పంచాయతీల్లో నూతన సర్పంచులు జెండా ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు ఉపాధ్యాయులు రాజకీయ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

*కేసముద్రం, జనవరి 26, ప్రభాతవార్త*

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఏర్పుల సునీత కుమారస్వామి మాట్లాడుతూ పిల్లలు తాము ఎంచుకున్న లక్ష్యసాధనలో ముందుకు వెళ్లాలని పిల్లలు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఆవుల ఐలయ్య శ్రీను గోపి సందీప్ కుమారస్వామి చాగంటి శ్రీనివాస్ చాగంటి రాములు ఎల్లబోయిన శ్రీనివాస్, హెచ్ ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అభివృద్ధి మాత్రమే కాంగ్రెస్ అజెండా

**ఉమ్మడి జిల్లాలో అభివృద్ధి పనులు ప్రారంభం**

**బిఆరెస్ ఆడిస్తున్న నాటకంలో నాయకులు కార్యకర్తలు పావులు..**

**పనికిమాలిన ప్రచారం చేస్తే ప్రజలే ప్రజాక్షేత్రంలో బుద్ధి చెప్తారు**

**రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

వర్ధన్నపేట/వరంగల్ జనవరి 26 ప్రభాతవార్త

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో సుమారు 294 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సోమవారం రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



మాట్లాడుతూ

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాన ప్రాధాన్యతతో అమలు చేస్తూ ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేదల సంక్షేమాన్ని విస్మరించలేదని, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పేదలకు సన్న బియ్యం, అర్హులకు కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల పేర్ల నమోదు వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. తొమ్మిది నెలల్లో 26 లక్షల మంది రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసి 21 వేల కోట్ల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించిందని గుర్తు చేశారు.

**ఎంపీ కావ్య మాట్లాడుతూ**

నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. అర్హులైన కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో దక్కుతుందన్నారు. వర్ధన్నపేటకు మమునూర్ ఎయిర్‌పోర్టు అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ కృషి ఫలితమని పేర్కొన్నారు. తాను గతంలో వైద్యురాలిగా పనిచేసిన ఏరియా ఆసుపత్రికి ఇప్పుడు సొంత భవనం నిర్మాణం జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

**ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ**

వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి కోటి 30 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంతో అభివృద్ధి సాధ్యమని, ఈ ప్రభుత్వం మాటల కాదు చేతల ప్రభుత్వం అని స్పష్టం చేశారు. యంగ్ ఇండియా స్కూల్, మున్సిఫ్ కోర్టు, స్పోర్ట్స్ స్టేడియం లాంటి పనులు మంత్రి మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. 11 తండాలను మున్సిపాలిటీ నుండి తీసి వాటిని గ్రామ పంచాయతీలుగా చేస్తామన్నారు. 10 ఎండ్లలో పెదోడికి ఇల్లు ఇస్తే కమిషన్ రాదని కాళేశ్వరం కట్టి కమిషన్ లు దండుకున్నారు. వరి ఏస్తే ఉరి అన్న కూడా రైతుకు రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చి ఆదుకున్నాం. దొర పోకట పోయి జనాన్ని విస్మరించి, అంబోతుల అధికారం కోసం మా ప్రభుత్వంపై నిందలేస్తున్నారు. కొందరు దృతరాష్ట్రుల్ల వర్ధన్నపేటలో అభివృద్ధి జరగలేదని తప్పుడు ప్రచారం చేస్తు సోషల్ మీడియాలో బిఆర్ఎస్ నాయకులు కారుకూతలు కూస్తున్నారు. కేటీఆర్ ఆడించే నాటకంలో కార్యకర్తలు నాయకులు పాత్రలు పోసిస్తున్నారని హేద్దేవా చేశారు.



# ఉత్తములు వీరే

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, జనవరి 26ః

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన గణతంత్ర ప్రధాన వేడుకల్లో వివిధ శాఖల్లో ఉత్తమంగా విధులు నిర్వర్తించిన 96 మందికి కలెక్టర్ రాహుల్‌శర్మ ప్రశంసపత్రాలను అందించారు.



# అధికారపార్టీకి అందళం

**గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రధాన వేదికనపై కూర్చున కాంగ్రెస్ అధ్యక్షుడు**

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, జనవరి 26ః




జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ ప్రధానవేడుకల్లో అధికారులు అధికారపార్టీకి అందళం వేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో ఎన్నడులేని విధంగా అధికారపార్టీ నేతలు అధికారులతో కలిసి ప్రధాన వేదిక పంచుకోవడంతో విమర్శలు వస్తున్నాయి. అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించే ప్రధాన వేడుకలకు అధికారపార్టీ ముఖ్యనేతలతో పాటు ప్రముఖులకు ఆహ్వానాలు అందుతాయి. ముఖ్య అతిధితో పాటు కలెక్టర్,ఎస్పీ, ఇతర అధికారులు ప్రధాన వేదికపై కూర్చోవడంతో పాటు ఆహ్వానితులకు వేదిక పక్కన ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటుచేసి అక్కడ కూర్చోబెడుతారు. సోమవారం జరిగిన 77వ గణతంత్ర వేడుకలకు హజరైనా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ప్రధానవేదికపై కూర్చోవడం విమర్శలకు తావిచ్చింది. కరుణాకర్‌తో పాటు మరో మండల నేత అక్కడే కూర్చోవడంతో అధికారపార్టీ నేతలైతే ప్రధాన వేదికపై కూర్చుంటారా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. రాజకీయనేతలకు ఎక్కడ కూర్చోవాలో తెలికపోతే అక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారులేం చేస్తున్నారని సామాన్యులు ప్రశ్నిస్తున్నారు.

# జిల్లా అభివృద్ధిలో ముందంజ

**. అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోతున్న జయశంకర్ భూపాలపల్లి**

**. చిట్టచివరి లబ్ధిదారుణికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం**

**. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ**

**. అంబేద్కర్ స్టేడియంలో జాతీయజెండా ఆవిష్కరించిన కలెక్టర్**

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, జనవరి 26ః



జయశంకర్ భూపాలపల్లి జిల్లా అభివృద్ధిలో దూసుకుపోతుందని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ పునరుద్ఘటించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ రాహుల్‌శర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ అన్నిరంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. చిట్టచివరి లబ్ధిదారుణి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. మహాలక్ష్మీ పథకం ద్వారా జిల్లాలో 1.85కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోని రూ.97.43 కోట్లను ఆదా చేసుకున్నారన్నారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఆరోగ్యశ్రీని రూ. 5లక్షల నుంచి రూ. 10లక్షలకు పెంచిన తరువాత జిల్లాలో ఇప్పటి వరకు 36,605 మంది ఆరోగ్య శ్రీ ద్వారా వైద్యపరీక్షలు చేసుకోవడం జరిగిందన్నారు. రైతు భరోసా పథకం ద్వారా జిల్లాలోని 1.24 లక్షల మంది రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ. 6వేల చోప్పున రూ.96 కోట్లను చెల్లించడం జరుగుతుందన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా జిల్లాలోని 56,525 వినియోగదారులకు సంబంధించిన 200లోపు విద్యుత్ యూనిట్లకు సంబంధించిన రూ.37.42 కోట్ల బిల్లును ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం కింద జిల్లాకు 3,943 ఇండ్లను మంజూరుచేసిన ప్రభుత్వం ఇప్పటి వరకు వాటి నిర్మాణం కోసం రూ.51.40 కోట్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. మహాలక్ష్మీ పథకం ద్వారా జిల్లాలోని 68,311 మంది లబ్ధిదారు లకు రూ.500లకే గ్యాస్‌ను ప్రభుత్వం అందిస్తుందన్నారు. మహాలక్ష్మీ పథకం కింద లబ్ధిదారులకు రూ. 6.55కోట్లను సబ్సిడి కింద చెల్లించిందన్నారు. జిల్లాలోని 277 రేషన్ షాపుల ద్వారా 1,37,950 లబ్ధిదారులకు 6కిలోల చోప్పున సన్నబియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం స్టేడియంలో నిర్వహించిన చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ శాఖల్లో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన ఉద్యోగులకు కలెక్టర్ రాహుల్‌శర్మ ప్రశంసపత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మీ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, ఆర్డీఓ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ సమరశంఖం

**-ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందాం అని పిలుపు**

**-పాల్గొన్న డిసిసి అధ్యక్షులు బట్టు కరుణాకర్, ఇజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు రమేష్**

కాటారం, జనవరి 26, ప్రభాతవార్త



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని, దీనికి వ్యతిరేకంగా కాంగ్రెస్ శ్రేణులు గ్రామస్థాయిలో పోరాడాలని కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిసీసీ అధ్యక్షులు బట్టు కరుణాకర్, ఇజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు రమేష్‌లు పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించేందుకు ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు సూచించారు. ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ కూలీలకు దక్కాల్సిన హక్కులను కాపాడుకోవడమే ఈ ఉద్యమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ముందు పలు డిమాండ్లను ఉంచిందన్నారు. గ్రామీణ కూలీలకు ఏడాదికి ఖచ్చితంగా 100 రోజుల పని హక్కు కల్పించాలని, పని చేసిన కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో గ్రామ పంచాయతీలకు పూర్తి అధికారాలు ఇవ్వాలని, పథకంలో కాంట్రాక్టర్ల జోక్యం లేకుండా పూర్తిగా నిరోధించాలన్నారు. కాటారం మండలంలోని కాంగ్రెస్ కుటుంబ సభ్యులు, యూత్ నాయకులు, మహిళా విభాగం, గ్రామశాఖ అధ్యక్షులు మరియు సీనియర్ నాయకులు అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రతి గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సాగించే ఈ పోరాటాన్ని బలోపేతం చేసి, ఉద్యమాన్ని విజయవంతం చేయాలని వేమునూరి ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరి-రమేష్, రేగులగూడెం సర్పంచ్ పాగె ఆమని-సురేష్, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, మాజీ సర్పంచ్ అయిలినేని నవీన్ రావు, మొగిలి రాజ్‌కుమార్, కుంభం రమేష్ రెడ్డి, ఆత్మకూరి కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు

**-గిరిజన గురుకుల బాలుర ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి**

**-ఉత్సాహంగా సాగిన రిపబ్లిక్ డే వేడుకలు**

**-కాటారం గిరిజన గురుకులంలో ఘనంగా గణతంత్ర వేడుకలు**

కాటారం, జనవరి 26, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని బాలుర గిరిజన గురుకుల కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌తో పాటు పలువురు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ వేడుకలను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవం భారతీయులందరికీ ఒక పండుగ వంటిదని పేర్కొన్నారు. డాక్టర్ అంబేద్కర్ నేతృత్వంలోని డ్రాఫ్టింగ్ కమిటీ రూపొందించిన రాజ్యాంగం మనకు స్వేచ్ఛ, సమానత్వం, న్యాయాన్ని ప్రసాదించిందని గుర్తుచేశారు. విద్యార్థులు తమ హక్కులను అనుభవిస్తూనే, విధులను విస్మరించకుండా బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆమె పిలుపునిచ్చారు. నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని, దేశాభివృద్ధిలో భాగస్వాములవుతూ సామాజిక సమానత్వం కోసం పాటుపడాలని ఆకాంక్షి ంచారు. అనంతరం విద్యార్థులు ఇచ్చిన ఉపన్యాసాలు ఆలోచింపజేయగా, వారు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. వైస్ ప్రిన్సిపాల్ ఎం.వెంకటయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ బలరాములు, డిప్యూటీ వార్డెన్ రాజబాబు, అధ్యాపక బృందం, పీడీ కుడిమేత మహేందర్, పీఈటీ మంతెన శ్రీనివాస్, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జోడు శ్రీనివాస్**

కాటారం, జనవరి 26, ప్రభాతవార్త

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కాటారం స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద బీఆర్ఎస్ పార్టీ జెండా గద్దెపై కాటారం మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు జోడు శ్రీనివాస్ గారు జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు.

-ప్రజలు అధికారులను ప్రశ్నించాలి : జోడు శ్రీనివాస్



ఈ సందర్భంగా మాట్లాడిన జోడు శ్రీనివాస్ కాటారం మండల ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు, యువకులు విద్యావంతులు అధికార పార్టీని, ప్రభుత్వ అధికారులను ప్రశ్నించే మనస్తత్వాన్ని పెంపొందించుకోవాలని, ప్రజా సమస్యలపై నిత్యం పాలకులను నిలదీయాలని గుర్తు చేశారు. ఇచ్చిన హామీలు, పథకాలు ప్రజలకు అందేలా ప్రజల తరపున ప్రభుత్వాన్ని మెడలు వంచిస్తూ ప్రశ్నిస్తూ పనిచేస్తున్నామని, ప్రజల దిన దిన అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీ పుట్ట మధుకర్ సైన్యంగా నిత్యం కృషి చేస్తున్నామని తెలిపారు. "సమస్యలు మీవి, పరిష్కరించే మార్గాలు, పోరాటాలు మావి... మీకోసం మేమున్నాము" అంటూ మరోసారి హామీ ఇచ్చారు. భారత రాజ్యాంగం వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ, భారత రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ తమలో ఇనుమడింపచేసుకోవాలని, ఓటు హక్కు యొక్క ఔన్నత్యాన్ని తెలుసుకుని పౌరులందరూ విధిగా ఓటు హక్కును వాడుకుంటూ ప్రజా అవసరాలు తీర్చే నాయకులను ఎన్నుకోవాలని హితవు పలికారు. కాటారం మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ స్థూపం వద్ద బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో కలిసి "భారత రాజ్యాంగం వర్ధిల్లాలి" అని భారీ ఎత్తున నినాదాలు చేశారు. మండల మహిళా అధ్యక్షురాలు రత్న సౌజన్య రెడ్డి, యూత్ అధ్యక్షులు రామిల్ల కిరణ్, సర్పంచ్ పంతకాని సడవలి, కొండగొర్ల వెంకటస్వామి, గాలి సడవలి, అధికార ప్రతినిధి జక్కు శ్రావణ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మున్వర్, తోట జనార్ధన్, ఉప సర్పంచ్ బానయ్య, ములకలపల్లి శ్రీలక్ష్మి చౌదరి, మానేమ్.రాజబాబు, కొండపర్తి జ్యోతి- రవి, సీనియర్ నాయకులు తిరుపతిరెడ్డి, చిట్యాల సమ్మయ్య, ఊరగొండ లింగయ్య, కాటారపు రాజమౌళి, రత్న రమేష్ రెడ్డి, వంగల రాజేంద్రాచారి, ఆత్మూరి బాలరాజు, బుర్ర లక్ష్మణ్, చకినాల ప్రశాంత్, కామిడి ప్రమోద్, జాడి శ్రీశైలం, పసుల శంకర్, అంజన్న, శ్రీరాముల రజిని, రాజనారాయణ, తోటరాజు, తోట వెంకటస్వామి, పలిమల రాజబాబు, జిల్లెల శంకర్, అజ్మీరా దేవా, దుర్గారావు, చిన్ని బాబు, బొడ్డు మధుకర్, కొండ తిరుపతి, సతీష్, అంజి, తుకారం తదితరులు పాల్గొన్నారు.

# బిజేపి ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**-జాతీయ జెండా ఆవిష్కరించిన బిజేపి మండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్**

కాటారం, జనవరి 26, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకుంటూ, రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ఆయన పేర్కొన్నారు. బీజేపీ సీనియర్ నాయకులు దుర్గం తిరుపతి, బొమ్మన భాస్కర్ రెడ్డి, బండం మల్లారెడ్డి, డాక్టర్ మహ్మద్ రఫీ, జిల్లెల శ్రీశైలం, గంట అంకయ్య పాల్గొన్నారు. అలాగే మండల ప్రధాన కార్యదర్శులు ఆత్మకూరి స్వామి యాదవ్, బొంతల రవీందర్ ముదిరాజ్, గోగుల రాజేష్, మంత్రి సునీల్, ఇంజమూరి సదానందం, బొడ్డు శివ, బొడ్డు ఆశయ్య, ఐలి తిరుపతి, ఇతర కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నదాతల సంక్షేమమే ధ్యేయం

కాటారం, జనవరి 26, ప్రభాతవార్త

కిసాన్ సేవా సంఘం అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గారెపల్లి కూడలిలో జరిగిన కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు తోట సమ్మయ్య పటేల్ జెండాను ఆవిష్కరించారు. ఈ ఉత్సవంలో ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కవ్వాల చంద్రశేఖర్, డీలర్లు, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ కంపెనీల ఉద్యోగులు, రైతులు పాల్గొన్నారు. ఈసందర్భంగా తోట సమ్మయ్య పటేల్ అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. "జై కిసాన్, జై జవాన్... భారత్ మాతాకీ జై" అనే నినాదాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు.

# విద్యతోనే జీవితాల్లో వెలుగులు

**-ఒడిపిలవంచ సర్పంచ్ నరివెద్ది మాధవి**

**-స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ కొట్టె సతీష్**

**-విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ...**

కాటారం, జనవరి 26, ప్రభాతవార్త



"విద్య అనేది ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపుతుందని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని" ఒడిపిలవంచ గ్రామ సర్పంచ్ నరివెద్ది మాధవి, స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ కొట్టె సతీష్ పేర్కొన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ఒడిపిలవంచ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గారెపల్లికి చెందిన స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సుమారు 60 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, స్కేల్స్, కంపాస్ బాక్సులు, పలకలు, పెన్నులు, మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాధవి, సంస్థ ఫౌండర్ కొట్టె సతీష్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని తమకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. ముఖ్యంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు రాబోయే వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా ఇప్పటి నుండే ప్రణాళికాబద్ధంగా చదవాలని వారు హితవు పలికారు. సామాజిక బాధ్యతగా విద్యార్థులకు అండగా నిలుస్తున్న స్వయంకృషి సంస్థ సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఇసునం మహేందర్, పంచాయతీ కార్యదర్శి అపర్ణ, వార్డు సభ్యులు పాల్గొన్నారు. అలాగే స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ సభ్యులు సందీప్, సాయి, వినయ్ రావు, శ్రీను, రాజశేఖర్, రవిలతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాటారం పిహెచ్‌సీలో ఫ్రంట్‌లైన్ హెల్త్ వర్కర్‌లకు ‘హైపటైటిస్-బి’ వ్యాక్సినేషన్ షురూ

కాటారం, జనవరి 26, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాల మేరకు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సిహెచ్. మధుసూదన్, జిల్లా సర్వేలన్స్ ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మార్గదర్శకత్వంలో సోమవారం కాటారం మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రత్యేక వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు.స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ మోనిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఫ్రంట్ లైన్ హెల్త్ కేర్ వర్కర్లు, మహిళా, పురుష హెల్త్ అసిస్టెంట్లు, అలాగే పారామెడికల్ సిబ్బందికి పచ్చకామెర్లు, లివర్ సంబంధిత వ్యాధులను నివారించే ‘హైపటైటిస్-బి’ మొదటి డోసు వ్యాక్సిన్‌ను వేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మౌనిక మాట్లాడుతూ.. విధి నిర్వహణలో నిరంతరం రోగులతో కాంటాక్ట్ అయ్యే ఆరోగ్య సిబ్బంది రక్షణ కోసం ఈ వ్యాక్సిన్ ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ టీకాను మొత్తం మూడు డోసులలో ఇస్తామని, మొదటి డోసు తీసుకున్న ఒక నెల తర్వాత రెండో డోసు, ఆరు నెలల తర్వాత మూడో డోసు ఇవ్వడం జరుగుతుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ మౌనికతో పాటు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ తిరుపతి రెడ్డి, సుమన్, స్టాఫ్ నర్స్ కృపావరం, మహిళా హెల్త్ సూపర్వైజర్లు పద్మావతి, సరళ పాల్గొన్నారు. అదేవిధంగా హెల్త్ అసిస్టెంట్లు సమ్మయ్య, కాపర్తి రాజు, మహిళా హెల్త్ అసిస్టెంట్లు సుజాత, మనోరమ, లక్ష్మి ్మ, నాగరాణి, పద్మ, కుమ్మరి రజిత, శ్యామల, జె.శ్యామల, ఇతర పారామెడికల్ సిబ్బంది ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొని టీకా తీసుకున్నారు.

## పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరణ

**-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సిఈఓ ఎడ్ల సతీష్**

కాటారం, జనవరి 26, ప్రభాతవార్త




కాటారం మండలకేంద్రంలోని గారేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.సంఘం కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిఏసిఎస్ సీఈఓ ఎడ్ల సతీష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, రైతుల సంక్షేమమే ధ్యేయంగా సహకార సంఘం పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్‌ఫర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య, వైస్ చైర్మన్ బ్రహ్మ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరితో పాటు పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ దబ్బట స్వామి, డైరెక్టర్లు తిరుపతిరావు, చీమల సత్యం, జక్కుల ఐలయ్య, వేమునూరు ప్రభాకర్ రెడ్డి, బాసాని హిమాకర్ తదితరులు పాల్గొన్నారు. రైతులు మరియు సిబ్బంది సమక్షంలో ఈ వేడుకల్లో రైతులు బొక్కల పొచిరెడ్డి, చీమల సందీప్, తిరుపతి, కుంభం రమేష్ రెడ్డి, చీమల రాజు, భూపెల్లి రాజు, కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, డాక్టర్ ఎలుబాక సుజాత, ఆత్మకూరి కుమార్, అంగజాల అశోక్, రాజేష్, జాడి రమేష్, కొట్టె ప్రభాకర్, మధుకర్, జనగామ శంకరయ్య, రాజయ్య, చీర్ల శ్రీనివాస్, సహకార సంఘం సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హెపటైటిస్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

భూపాలపల్లి, జనవరి 26, ప్రభాతవార్త



హెపటైటిస్ వ్యాధిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లిలో సోమవారంకమిషనర్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాల మేరకు భూపాలపల్లి జిల్లాలోనీ ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలలో డిస్టిక్ సర్వేలెన్స్ ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, జిల్లా ఎమినైజేషన్ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధిక అధికారుల నుండి మొదలుకొని హెల్త్ కేర్ వర్కర్స్, పారామెడికల్ స్టాఫ్ అందరికీ హెపటైటిసి బి వాక్సిన్ ఇవ్వడము జరిగింది. ఈ హెపటైటిస్ వ్యాధి బాడీలో ఫ్లూయిడ్స్ ద్వారా ఇన్ఫెక్టెడ్ బ్లడ్ ద్వారా ఇన్ఫెక్టెడ్ సిమెన్ ద్వారా వ్యాపిస్తుంది.వ్యాధి అక్యూట్ హెపటైటిస్ అయితే వామిటింగ్స్, జాండిస్( పచ్చకామెర్లు), అదే క్రానిక హెపటైటిస్ అయితే లివరు ఫెయిల్యూర్, లివర్ కాన్సర్ వ్యాధులు వస్తాయి. ఈరోజు మొదటి డోసువేయడం జరిగినది ఈ వ్యాక్సి న్ పచ్చకామెర్లు, లివర్ కాన్సర్,లివర్ సిర్రోసిస్, లివర్ ఫెయిల్యూర్ వ్యాధులు రాకుండా కాపాడడం ఈ వ్యాక్సిన్ ముఖ్య ఉద్దేశ్యం. 0 డోసు, ఒక నెల తర్వాత రెండో డోసు, ఆరు నెలల తర్వాత మూడోరోజు ఇవ్వడం జరుగుతుంది అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ గారు తెలియపరిచినారు.

## చిట్యాల లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

చిట్యాల జనవరి 26 ప్రభాతవార్త:



మండలంలో మండలములో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు , ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జయశ్రీ, పోలీస్ స్టేషన్ లో సీఐ మల్లేష్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కటుకూరి మొగిలి, కాంగ్రెస్, బి ఆర్ఎస్, బిజెపి మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, అల్లం రవీందర్, వెంకటేష్, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు జన్ని యుగేందర్, స్థానిక హైస్కూల్లో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు రఘుపతి, సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ప్రిన్సిపల్ గోల్కొండ బిక్షపతి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీదేవి, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సదయ్య, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ కోడెపాక రఘుపతి, కాకతీయ హైస్కూల్లో కరస్పాండెంట్ రాజ్ మహమ్మద్,కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ సునీత, మోడల్ స్కూల్లో ఇన్చార్జి ప్రిన్సిపల్ మేకల రమేష్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు .

## ఉత్తమ అధికారులకు ప్రశంస పత్రాలు

రేగొండ జనవరి 26 ప్రభాతవార్త : రే



రేగొండ, గోరి కొత్తపల్లి మండలాలలో పనిచేస్తున్న ఉత్తమ అధికారులు ప్రశంస పత్రాలు అందుకున్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన పలువురు అధికారులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. రేగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ హిమాబిందు, గోరి కొత్తపల్లి ఎస్సై సాకాపురం దివ్య, గోరుకొత్తపల్లి తాసిల్దార్ లక్ష్మి ్మ రాజయ్య, రేగొండ మండల కేంద్రం గ్రామపంచాయతీ కార్యదర్శి తుల్జా రాణిలకు ఉత్తమ సేవలందించినందుకు గాను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రశంస పత్రాలు అందుకున్న అధికారులు మాట్లాడుతూ తమను ప్రోత్సహించి ప్రశంస పత్రాలను అందజేసినందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు, జిల్లా అధికారులకు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. విధి నిర్వహణలో ప్రజలకు సేవలు అందించేందుకు మరింత కృషి చేస్తామని వారు తెలిపారు.

## భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా భారత రాజ్యాంగ రథయాత్ర

భూపాలపల్లి, జనవరి 26, ప్రభాతవార్త



భారత రాజ్యాంగం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా కో ఆర్డినేటర్ కొత్తూరి రవీందర్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రథయాత్ర ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. బీసీ జేఏసీ జిల్లా చైర్మెన్ పైడిపల్లి రమేష్ మాట్లాడుతూ... భూపాలపల్లి జిల్లా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు భారత రాజ్యాంగం అమలైన రోజు అతి పవిత్రమైన రోజు పీడిత ప్రజలు శూద్రులు అతిశూద్రులు జన్మించిన రోజు 2500 సంవత్సరాల బానిస సంకెళ్లు తెంచిన రోజు ఈ రోజు భారత రాజ్యాంగం శ్వాస తీసుకుని నుండి శాసించే వరకు పుట్టినప్పటినుంచి చనిపోయే వరకు ప్రతి అంశము భారత రాజ్యాంగం నుంచి వచ్చినయే నేడు భారత రాజ్యాంగ సమానత్వ భావనను నాశనం చేస్తున్నారు. ఈ అగ్రకులాలు ఈ రాజ్యాంగాన్ని ప్రాథమికంగా బోధించాలి రాజ్యాంగ విలువలు ప్రజలందరూ తెలియపరచాలి. అప్పుడే సాంఘిక అసమానతలు రూపుమాపగలుగుతాము రాజ్యాంగంలో ఉన్న హక్కు ప్రకారం 90!! ప్రజలమైన బీసీ ఎస్సీ ఎస్టీలమంతా ఏకమై ఈ రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లో ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి రేణుకుట్ల కొమురయ్య, సేవాలాల్ సేన రాష్ట్ర విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంతోష్ నాయక్, బీసీ జేఏసీ జిల్లా కో కన్వీనర్ అమృత అశోక్, నేతకానీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు దుర్గం రవి, బీసీ ఎస్సి ఎస్టీ జిల్లా కోశాధికారి, శిలపాక నాగరాజు,మండలం కో ఆర్డినేటర్ గుండ్ల ఓంకార్, బీసీ ఎస్సి ఎస్టీ జేఏసీ నాయకులు చంద్రగిరి శంకర్, బండారి దశరథం, మైస సంజీవ్, గడ్డం సుధాకర్,ముస్కె లక్ష్మణ్, ఎర్రం రాజ్ కుమార్, బుర్రి కుమారస్వామి, కొడపాక సమ్మయ్య , మాట్టేవాడ కుమార్, రత్నం రమేష్, నేరెళ్ల రమేష్, వంశీ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

రేగొండ జనవరి 26 ప్రభాతవార్త :

మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రేగొండ తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్వేతారావు, గోరుకొత్తపల్లి తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ లక్ష్మి ్మ రాజయ్య, పోలీస్ స్టేషన్ లలో ఎస్సైలు రాజేష్, దివ్య, ఎంపీడీవో కార్యాలయాలలో ఎంపీడీవోలు వెంకటేశ్వర్ రావు, రాంప్రసాద్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి రేగొండ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య, రేగొండ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు అంకం రాజేందర్, గోరికొత్తపల్లి బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు ఎం ఏ హమీద్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బండి శ్రీనివాస్, సుదరబోయిన విష్ణు, కృషి వికాస్ యూత్ అధ్యక్షులు ఎండి చాంద్ పాషా, శ్రీ చైతన్య యూత్ అధ్యక్షులు వారణాసి అజయ్, ఇన్స్పైర్ యూత్ అధ్యక్షులు మాడగాని నరేష్, గొరికొత్తపల్లి మండల కేంద్రంలోని స్నేహ యూత్ అధ్యక్షులు ఆవుల రాజు, రేగొండ, గోరి కొత్తపల్లి గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్యాలయాలలో పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఐకెపి కార్యాలయంలో ఏపీఎం ప్రేమ్ రాజ్, ప్రైవేట్ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ కార్యాలయంలో అధికారులు మువ్వన్నెల జెండాలను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమాలలో వివిధ పార్టీల నాయకులు, అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రం అందుకున్న ప్రొఫెసర్ వెంకటరత్నం

**భూపాలపల్లి, జనవరి 26, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఈఎన్టి ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ చెలమల్ల వెంకటరత్నం ఉద్యమ ఉద్యోగిగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఉత్తమ ఉద్యోగిగా డాక్టర్ వెంకటరత్నం భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ , జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సంకీర్త చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రశంస పత్రాన్ని అందుకున్న వెంకటరత్నం కు సూపరిండెడెంట్ రాజేంద్రప్రసాద్, ఆసుపత్రి సిబ్బంది పలువురు అభినందనలు తెలిపారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**టేకుమట్ల జనవరి 26 ప్రభాతవార్త:**



టేకుమట్ల మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రజా సంఘాలు, పలు రాజకీయ పార్టీలు, 26 గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. టేకుమట్ల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ విజయలక్ష్మి , స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై దాసరి సుధాకర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అనిత, ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో ఏపీఎం మంజుల,మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ పాఠశాలలో, ప్రైవేటు పాఠశాలల్లో, వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఆశాలత, వివిధ గ్రామాల టీచర్స్ జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 77 గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మొగుళ్లపల్లి, జనవరి 26, ప్రభాత వార్త:**

మండలంలో 77 గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మొగుళ్లపల్లి తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జాలి సునిత, ఎంపీడీవో కార్యాలయము లో జి.సురేందర్ పోలీస్ స్టేషన్ లలో ఎస్సై బి అశోక్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మొగుళ్లపల్లి ఎ కుమారస్వామి మొగుళ్లపల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు బల్గురి తిరుపతి రావు, వివిధ గ్రామపంచాయతీ కార్యాలయాలలో పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రైవేట్ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ కార్యాలయంలో అధికారులు మువ్వన్నెల జెండాలను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమాలలో యం.పి.ఓ సుభాష్ చంద్రబోస్,ఎ సత్యనారాయణ,యండి జాలీల్,నేతాజీ,ఈజియస్ స్టాఫ్ ఈ పంచాయతి కంప్యూటర్ ఆపరేటర్లు తిరుపతి,నతీష్, వివిధ పార్టీల నాయకులు, అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



## అవగాహన లోపమా.... ఆదిపత్యమా...?!

**అధికారులు ఉన్నప్పటికీ జెండా ఆవిష్కరించిన కొందరు**

**సర్పంచులు ప్రోటోకాల్ ఉల్లంఘనపై గ్రామాల్లో చర్చ**

**రేగొండ, జనవరి 26 ప్రభాతవార్త :**

అవగాహన లోపము ఆధిపత్యం చెలాయించాలని ఆలోచన కానీ కొంతమంది సర్పంచులు గణతంత్ర దినోత్సవం రోజే అధికారులను ఇబ్బందులకు గురిచేస్తూ మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని కొన్ని గ్రామాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ప్రోటోకాల్కు విరుద్ధంగా జరిగింది దీంతో గ్రామంలో చర్చకు దారి తీసింది. గణతంత్ర దినోత్సవం రోజు దేశ రాజధానిలో రాష్ట్రపతి, రాష్ట్రంలో గవర్నర్, జిల్లా హెడ్ క్వార్టర్ లో కలెక్టర్లు, మండల పరిషత్ కార్యాలయాలలో ఎంపీడీవోలు జెండాలను ఆవిష్కరిస్తారు. అలాగే ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీకి సంబంధించిన అధికారి అంటే పంచాయతీ కార్యదర్శి జెండాని ఆవిష్కరించాల్సిన అవసరం ఉంది. కానీ కొన్ని గ్రామాలలో సంబంధిత అధికారులు హాజరై ఉన్నప్పటికీ జెండా ఆవిష్కరణను సర్పంచ్ ల చేతుల మీదుగా నిర్వహించడం వివాదాస్పదంగా మారింది. కార్యక్రమం ప్రారంభ సమయంలో అధికారులు జెండా ఆవిష్కరణ తామే నిర్వహిస్తామని సూచించినప్పటికీ, ఆ సూచనలను సర్పంచ్ లు పరిగణనలోకి తీసుకోలేదు. దీంతో ప్రోటోకాల్ ప్రకారం జరగాల్సిన కార్యక్రమం భిన్నంగా జరిగిందని గ్రామంలో చర్చ నడుస్తోంది. ఈ ఘటనపై కొందరు ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జాతీయ పండుగల సందర్భంగా నిర్దిష్ట నిబంధనలు పాటించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు. కాగా, ఈ వ్యవహారంపై సంబంధిత అధికారుల నుంచి అధికారికంగా ఎలాంటి వివరణ వెలువడలేదు. గణతంత్ర దినోత్సవం పై నూతనంగా ఎన్నికైన సర్పంచులకు అవగాహన లేదా, అవగాహన ఉన్నప్పటికీ పెత్తనం చెలాయించాలని ఆలోచనతో జెండాను ఆవిష్కరించారా అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. రాజ్యాంగం ప్రకారం జెండాను ఎప్పుడు ఎవరు ఎలా ఆవిష్కరించాలో అవగాహన కలిగి ఉంటే ఇలాంటివి పునరావృతం కావని మండలంలోని కొంతమంది మేధావులు అభిప్రాయపడుతున్నారు.

## బయ్యారం పంచాయతీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**బయ్యారం,జనవరి26,ప్రభాతవార్త:**



బయ్యారం మేజర్ గ్రామపంచాయతీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు సర్పంచ్ గుగులోతు శాంతికిషన్నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీధర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. చాలా సంవత్సరాల తర్వాత సర్పంచ్, పాలకవర్గం అందరు కలసి మునుపెన్నడు లేని విధంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏనుగుల ఉమ, వార్డు సభ్యులు పెద్దినేని శాంత వెంకటేశ్వరరావు, సునిత, అజయ్, సరోజ, ఉమ, శ్రీనివాస్రెడ్డి, పారిశుద్య కార్మికులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పెద్దినేని

**బయ్యారం,జనవరి26,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా పెద్దినేని వెంకటేశ్వరరావును జిల్లా కిసాన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోట వెంకన్న నియమించారు. ఈ సందర్భంగా అధ్యక్షుని చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నట్లు పెద్దినేని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు శాంతికిషన్నాయక్, కమిటీ మండల అధ్యక్షుడు తెల్లబోయిన లింగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి, పట్టణ అధ్యక్షు డు శ్రీనివాస్రెడ్డి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం దేశానికి మార్గదర్శకం

**మహబూబాబాద్ టౌన్,జనవరి26,ప్రభాతవార్త:**



భారత రాజ్యాంగం దేశానికి మార్గదర్శకమని ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, డిసిసి అధ్యక్షురాలు ఉమ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్య సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతలకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం వంటి విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలందరికి చేరేలా కృషిచేస్తున్నామని తెలిపారు. మహబూబాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేత

**మహబూబాబాద్ టౌన్,జనవరి26,ప్రభాతవార్త:**







మహబూబాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో 77గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా జిల్లాలోని ఆయా శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి జిల్లా కలెక్టర్ అద్వైత్కుమార్ సింగ్, ఎస్పి శబరీష్, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్లతో కలసి ప్రశంసా పత్రాలను అందజేశారు. జిల్లా ఖాజాన అధికారి వేంటపల్లి సత్యనారాయణ, జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న, ఇంటలిజెన్స్ హెడ్కానిస్టేబుల్ నలమాస ప్రభాకర్ల అత్యుత్తమ సేవలకు గాను ప్రశంసా పత్రాలు అందజేశారు.

## సిపిఐ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి26,ప్రభాతవార్త:**



భారత కమ్యూనిస్టు పార్టీ సీపిఐ జిల్లా కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి హాజరై జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఫలాలను బిజెపి పార్టీ ప్రజలకు అందనీయడం లేదన్నారు. కార్పోరేట్ శక్తులతో కలసి రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. దేశంలో ఫాసిస్టు పాలనను అంతమొందించేందుకు ప్రజలందరూ ఏకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అజయ్సారథిరెడ్డి, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, సాంబలక్ష్మి, సందీప్, రవి, శ్రావణ్, నర్రా శ్రావణ్, రమేష్, వీరన్న, అశోక్, ఫాతిమా, ప్రవీణ్, చిరంజీవి, మహ్మద్, యాకమ్మ, రాజకుమారి, చిదిరాల జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**చిన్నగూడూరు,జనవరి26,ప్రభాతవార్త:**



చిన్నగూడూరు మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు సంపత్కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో సుజాత, పోలీస్ స్టేషన్లో ఎస్సై ప్రవీణ్కుమార్, లు జెండాలు ఎగురవేశారు. మండలంలోని గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్లు తమతమ కార్యాలయాల్లో జెండాలను ఆవిష్కరించారు. పలు పాఠశాలల్లో విద్యార్థులు స్వాతంత్ర్యసమరయోధుల వేషాధారణలో ఆకర్షనీయంగా కనిపించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకున్నారు.

## టేకులగూడెంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కాజీపేట్ జనవరి26(ప్రభాతవార్త)**

కాజీపేట మండలం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పలుచోట్ల జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న జి డబ్ల్యూ ఎం సి 64వ డివిజన్ టేకులగూడెం కార్పొరేటర్ ఆవాల.రాధిక రెడ్డి, ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మున్సిపాలిటీ జవాన్ తిప్పారపు.సునీల్ మున్సిపాలిటీ సిబ్బంది, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టుల మండల కమిటీ ఎన్నిక.

**శాయంపేట,జనవరి 26,(ప్రభాతవార్త)**



శాయంపేట మండలంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు నూతన కార్యవర్గాన్ని జిల్లా సీనియర్ జర్నలిస్ట్ గన్ను సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు దుంపల మహేందర్ రెడ్డి ,అధ్యక్షులు సామల సూర్య ప్రకాష్, ఉపాధ్యక్షులు మాలోతు దేవ్ సింగ్ , ప్రధాన కార్యదర్శి రంగు శ్రీధర్ , సహాయ కార్యదర్శి కొమ్ముల సతీష్ కుమార్, కోశాధికారి మంత్రి రమేష్ బాబు (రాజు ) , ప్రచార కార్యదర్శి తుడుం రవీందర్ , సలహాదారులుగా మంత్రి వెంకటేశ్వర్లు, బాసని నాగభూషణం , తుడుం క్రాంతి కుమార్ , కొత్తపల్లి నవీన్ కుమార్ , కార్యవర్గ సభ్యులు మునుకుంట్ల వేణు, బత్తుల కార్తీక్ , మామిడి ప్రమోద్ కుమార్ , బాసని మల్లికార్జున్ , బలిజె వేణు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ మండలంలోని జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చిన ముందుండి వారి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## హనుమకొండ పోలీస్ స్టేషన్లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జనవరి 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:హనుమకొండ పోలీస్ స్టేషన్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హన్మకొండ సీఐ మచ్చ శివకుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పోలీసులకు మధ్య ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలని, నేరాల నియంత్రణలో చురుగ్గా వ్యవహరించాలని, శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రజారక్షణ కోసం అందరం పనిచేయాలని, సమాజ భద్రతకు అంకితభావంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఎస్ఐ లు కిషోర్, పశుపతి లతోపాటు ఏఎస్ఐ లు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా ప్రశంసా పత్రం అందుకున్న మడికొండ ఎస్సై

**కాజీపేట్ జనవరి26(ప్రభాతవార్త)**

మడికొండ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై,పెగడ.రాజ్ కుమార్ ప్రశంసా పత్రంఅందుకున్నారు.ఎస్సై,పెగడ.రాజ్ కుమార్ ఉత్తమ ఉద్యోగి అవార్డును 2026 గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ, జిల్లా కలెక్టర్, స్నేహ శబరీష్, వరంగల్ పోలీస్ కమీషనర్, సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్, చేతుల మీదుగా ఉత్తమ సేవ ప్రశంసా పత్రాన్నిఅందుకున్నారు. ఉత్తమ సేవలు, ప్రతిభ కనబరిచినందుకు ప్రజలకు, పోలీసులకు,ఉన్నతాధికారులకు ఫ్రెండ్లీ పోలీసింగ్, నేరనియంత్రణలో చురుగ్గా వ్యవహరించినందుకు ప్రజా భద్రత కోసం ఫ్రెండ్లీ పోలీసింగ్ నినాదంతో పనిచేస్తూ ప్రజల నుండి మంచి స్పందన పొందినందుకుఉన్నతఅధికారులు,గుర్తించి.గణతంత్ర దినోత్సవం రోజున



ప్రశంస పత్రాన్ని అందజేసి,అభినందించారు. పోలీస్ శాఖలో నిరంతర కృషికి, సమాజ భద్రతకు అంకితభావానికి ఈ ప్రశంసా పత్రం ఎంతో గుర్తింపు ప్రోత్సాహన్ని ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ కాజీపేట్ ఏసిపి, ప్రశాంత్ రెడ్డి, మడికొండ ఇన్స్పెక్టర్,పుల్యాల.కిషన్, ఎస్సై,జె.రాజబాబు,తోటి,సిబ్బంది,నాయకులు, అభినందనలు తెలిపారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో క్రీడా విజేతలకు బహుమతుల ప్రదానం

**ఆత్మకూరు ప్రభాతవార్త + జనవరి 26 :**

ఆత్మకూరు మండలం కందిబండ గ్రామంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ఈ వేడుకలలో భాగంగా కందిబండ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడీ ఆవరణలో చిన్నారులు, విద్యార్థుల కోసం వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు.ఈ క్రీడా పోటీలలో పాల్గొని ప్రతిభ చూపిన ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, అలాగే అంగన్వాడీ చిన్నారుల తల్లులకు ప్రోత్సాహకంగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి కందిబండ వార్డు మెంబర్ ఆర్షం రజిని సతీష్ తమ తండ్రి కీ.శే. అర్షం కొమురయ్య జ్ఞాపకార్థంగా సుమారు రూ.5,000 విలువైన బహుమతులను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా తండ్రి స్మృతిలో గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు, విద్యార్థుల ప్రోత్సాహానికి తమ వంతు సహకారం



అందించడం గర్వకారణమని ఈ సందర్భంగా తెలిపారు.క్రీడల్లో విజయం సాధించిన వారికి గ్రామ సర్పంచ్ తడక నీరజ – శ్రీనివాస్, ఉపసర్పంచ్ కిన్నెర ప్రేమ్చంద్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి అనురాధ, ఉపాధ్యాయుడు కుమారస్వామి, అంగన్వాడీ టీచర్ సుమలతల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.ఈ వేడుకల్లో పూలే అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు అర్షం సతీష్ కుమార్, ప్రగతి యూత్ అధ్యక్షుడు అర్షం బాబు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జినుకుల లక్ష్మణరావు నియమాకం

**జనవరి 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



ఆదివారం బి సి ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం శంకరపట్టణ మండల కేంద్రములో జరిగిన సమావేశంలో జినుకుల లక్ష్మణరావును బీసీ ఆజాది రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు బీసీ ఆజాది జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా బీసీ ఆజాది రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ కి తన నియామకానికి సహకరించిన రాష్ట్రకార్యనిర్వాహక అధ్యక్షులు కుడికాల భాస్కర్ కి జినుకుల లక్ష్మణరావు ధన్యవాదములు తెలిపారు. బి సి హక్కులకోరకు, విద్య ఉద్యోగ రాజకీయ వాటాలో 42 శాతం వాటకొరకు బీసీ ఆజాది ఏ పిలుపు ఇచ్చిన తూ ...చా ..తప్పకుండా పాటిస్తూ ఫెడరేషన్ అభివృద్ధి ( ఎదుగుదల)కొరకు పాటుపడతానని అన్నారు.

## రాంపూర్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్,మునిగాల.సరోజనా

**కాజీపేట్ జనవరి26(ప్రభాతవార్త)**

కాజీపేట మండలం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న జి డబ్ల్యూ ఎం సి 46వ డివిజన్ మడికొండ,రాంపూర్ లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొని జెండాఎగరవేసిన,కార్పొరేటర్,మునిగాల.సరోజనా కరుణాకర్, ఈ సందర్భంగా మాట్లాడుతూ 1950లో భారతదేశం రిపబ్లిక్గాఅవతరించినప్పుడు గుర్తుచేసుకోవడానికి ప్రతి సంవత్సరం జనవరి 26 న భారత గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటారు.అని అన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది, స్థానిక నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**హనుమకొండ బ్యూరో: జనవరి 26.(ప్రభాత వార్త)**

77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు హనుమకొండలో సోమవారం ఘనంగా జరిగాయి. హనుమకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. హనుమకొండ జిల్లాకు సంబంధించిన ప్రగతి నివేదికపై జిల్లా కలెక్టర్ ప్రసంగించారు. స్వాతంత్ర్య సమరయోధులను పూలమాలలు, శాలువాలతో జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. విధుల్లో ఉత్తమ సేవలకు గాను వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సామాజిక సేవలు అందించిన పలువురికి జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. డి ఆర్ డి ఏ, మెప్మా, మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య, టెస్కో, హౌజింగ్, వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్ లో స్టాల్స్ ను ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, సెంట్రల్ జోన్ డిసిపి ధార కవిత తిలకించారు. ఆయా స్టాల్స్ లో ఏర్పాటు చేసిన వస్తువులను గురించి సంబంధిత శాఖల అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, డిఆర్ఓ వైవి గణేష్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో.. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో త్రివర్ణ పతాకాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి ఆవిష్కరించారు. పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వైవి. గణేష్, జిల్లా అధికారులు, అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మన తెలంగాణ ఆటో డ్రైవర్ యూనియన్ మడికొండ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కాజీపేట్ జనవరి 26(ప్రభాతవార్త)**



77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మన తెలంగాణ ఆటో డ్రైవర్ యూనియన్ మడికొండ అడ్డాపై జాతీయ జెండా ఆవిష్కరించిన 64వ డివిజన్ కార్పొరేటర్, ఆవాల రాధిక రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడ్డా కమిటీ నాయకులు, ఆటో డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కాజిపేట్ పోలీస్ స్టేషన్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కాజిపేట్ జనవరి 26(ప్రభాతవార్త)**

కాజీపేట మండలంలోని జనవరి 26న కాజిపేట్ పోలీస్ స్టేషన్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా, నిర్వహించబడ్డాయి. కాజిపేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్, ఎం.సుధాకర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం చేశారు. వేడుకల్లో భాగంగా, దేశభక్తిని చాటేలా పోలీసుల కవాత్ నిర్వహించి, దేశాభివృద్ధికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. పోలీసు సిబ్బంది రాజ్యాంగ ఆదర్శాలనుపాటించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా భారత రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు

**జనవరి 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

భారత 77వ రిపబ్లిక్ దినోత్సవాన్ని వేడుకలను ఈరోజు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ తెలంగాణ హన్మకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో భారత రిపబ్లిక్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది. ఎస్.జి.పి.ఏ.టి. హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఇ. నరసింహారెడ్డి సోమవారం ఉదయం 9 గంటల 30 నిమిషాలకు జాతీయ జెండా ఆవిష్కరించారు. తదనంతరం జరిగిన సమావేశానికి నరసింహారెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఈరోజు భారత 77వ గణతంత్ర దినోత్సవాన్ని భారతదేశం మొత్తం ఘనంగా నిర్వహించుకోవడం జరుగుచున్నది. ఎందరో జాతీయ నాయకుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన స్వతంత్ర భారతదేశాన్ని పరిపాలించుకునే హక్కు భారత రాజ్యాంగం ద్వారా ఏర్పడినది. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం భారత రాజ్యాంగం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రచన కమిటీ ముసాయిదా కమిటీ చైర్మన్గా ఉండి భారత రాజ్యాంగాన్ని రెండు సంవత్సరముల 11 నెలల 18 రోజుల శ్రమించి వివిధ దేశాలు తిరిగి వివిధ రాజ్యాంగాలను పరిశీలించి భారతదేశానికి అనువైన రాజ్యాంగాన్ని రచించి అందించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని పొగిడారు. ఈ సమావేశంలో రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ జిల్లా జనార్దన్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎల్. ప్రకాష్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే. సమ్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు యం. సింగారెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి రమణి, ఆగయ్య, మొదలవారు మాట్లాడారు. ఈ సమావేశంలో హనుమకొండ, చింతగట్టు ఎస్.టి.ఒ.ల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్. ప్రభాకర్ రెడ్డి, కందుకూరి దేవదాసు, ఎ. వెంకటేశ్వర్లు, కె. శ్యాంసుందర్ రెడ్డి, వీ.రాజిరెడ్డి, కిష్టయ్య ఎ. ఆగయ్య, రత్నాకర్, సుకుమా రెడ్డి, జి. సత్యనారాయణ, సూర్య ప్రకాష్, వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి. వీరయ్య, జి. సాంబయ్య హనుమకొండ, వరంగల్ జిల్లాల రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ పెన్షనర్లు దాదాపుగా 200 మంది పాల్గొన్నారు.

## సేవకు గుర్తింపు...వృత్తి ఉపాధ్యాయుడు, ప్రవృత్తి సమాజ సేవ

**జనవరి 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

హనుమకొండ లోని స్థానిక నయీమ్ నగర్ లో నివాసం ఉంటున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు కూరపాటి సత్య ప్రకాష్ రావు సమాజ సేవను ప్రభుత్వం గుర్తించి 77వ, ఘనతంత్ర దినోత్సవమ్ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబారీష్ చే ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా సత్య ప్రకాష్ మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగా ఇప్పటి వరకు 26సార్లు రక్తదానం, 3000పై చిలుకు చెట్లు నాటి సంరక్షి ంచడం, పేద విద్యార్థులకు ఆర్థిక సాయం, ఉన్నంతంగా చదివే విద్యార్థుల ను ప్రోత్సహించడం, కరపత్రాల ద్వారా చైతన్య పరచడం తదితర సేవలకు గాను ప్రశంసా పత్రం అందుకున్నట్లు



సత్య ప్రకాష్ రావు తెలిపారు.. అవార్డు రావడం పట్ల మున్నూరు కాపు నాయకులు పుప్పాల రజనీకాంత్, సాయిని రవీందర్, కూరపాటి పూర్ణ సంపత్ రావు, రాగంశెట్టి సత్య నారాయణ, జినుకుల లక్ష్మణ్ రావు, పుట్ట కిషోర్, తోట పవన్, తోట సమ్మయ్య, మొగిలి శ్రీనివాస్ రావు తదితరులు అభినందించారు.

## సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా ఆత్మకూరు నుండి మేడారం వెళ్లే ప్రత్యేక బస్సులు ప్రారంభం

**ఆత్మకూరు ప్రభాతవార్త జనవరి 26**

సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు టీజీఎస్ఆర్టీసీ రాణిగంజ్ డిపో ఆధ్వర్యంలో ఆత్మకూరు నుండి మేడారం వెళ్లే ప్రత్యేక బస్సులను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు, ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్లే భక్తుల కోసం ఆత్మకూరు నుండి మేడారం వరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. భక్తులు, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ బస్సులు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆత్మకూరు ప్రజలందరూ ఈ ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ




కార్యక్రమంలో రాణిగంజ్ డిపో ఇంచార్జ్ డీఎం ఏ. శ్రీధర్, అసిస్టెంట్ మేనేజర్ ఆర్. జ్ఞానేశ్వర్, ఏడీసీలు నాగిరెడ్డి, మల్లయ్య, సీఆర్సీ ధర్మేందర్ పాల్గొన్నారు. అలాగే రాణిగంజ్ బృంద సభ్యులు రామచంద్ర, వేణుమాధవ్, ఏఎల్‌కే రెడ్డి, సిఎస్ రెడ్డి, సతీష్, సాయి ప్రసాద్, సందీప్, అభిలాష్, వెల్ఫేర్ మెంబర్ గోపాల్, ఏడీసీ దాసు, ఆత్మకూరు పాయింట్ నిర్వహణ అధికారి వేణు తదితరులు హాజరయ్యారు. అసిస్టెంట్ మేనేజర్ ఆర్. జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ, టీజీఎస్ఆర్టీసీ తరఫున సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్లే భక్తులకు అవసరమైనన్ని బస్సులను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9866820135 నంబర్ ను సంప్రదించవచ్చని తెలిపారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్రం 12 ఫిబ్రవరి దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయండి

**జనవరి 26, ప్రభాతవార్త,, హన్మకొండ టౌ**

ణ :కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 2026 ఫిబ్రవరి 12వ తేదీన చేపట్టనున్న దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా సదస్సు పిలుపునిచ్చింది. దేశ వ్యాప్త సమ్మెను విజయ వంతం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో హానమకొండ జిల్లా లోని బాలసముద్రం పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగింది. ఈ సదస్సుకు ఏఐటియుసి హనుమకొండ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ పార్టీ కార్యాలయం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె బిక్షపతి విచ్చేసి మాట్లాడుతూ... అనేక పోరాటాలు, ఉద్యమాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 చట్టా లను సంపూర్ణంగా రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్లను ప్రవేశపెట్టి కార్మికుల హక్కులను కేంద్రం కాలరాస్తోం దని విమర్శించారు. బ్రిటీష్ ప్రభుత్వంలో కార్మికులు అనేక ఉద్యమాలు చేసి 1923లోనే ప్రమాద నష్టపరిహార చట్టం సాధించుకున్నారని, ఈ చట్టం ఇప్పటికీ అమలవుతున్న చట్టాలలో ఒక్కటిగా ఉన్నదన్నారు. బిజెపి పాలనలో ప్రజల ఆర్థిక వ్యవస్థ దిగజారుతోందని, నిరుద్యోగం పెరుగుతోందని, సామాన్య ప్రజాస్వామ్య హక్కులపై దాడులు జరుగుతున్నాయని, విద్వేషపూరిత ప్రచారాల నేపథ్యంలో సంఘాలను ఏర్పటుచేసుకునే హక్కును కాలరాస్తున్నారని మండిపడ్డారు. సమ్మె, నిరస నలు తెలియజేసే హక్కును కూడా బిజెపి ప్రభుత్వం అణచివేస్తుందని విమర్శించారు. ఆదానీ, అంబానీలకు కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలను




కారుచౌకగా అప్పగిస్తున్నారని దుయ్యబట్టారు. ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి యాదవ్ ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్ మాట్లాడుతూ... ఎన్ హెచ్ ఎం నాలుగో తరగతి ఉద్యోగులకు కనీస వేతనం 26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు సామాన్యుల భూములను స్వాధీనం చేసుకునేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు పెద్ద ఎత్తున పోరాటం చేశా రని, ఫలితంగా కేంద్రం ప్రభుత్వం వెనక్కితగ్గాల్సి వచ్చిం దని, రైతులకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాల్సి వచ్చిం దని గుర్తుచేశారు. విత్తన, విద్యుత్ సవరణ బిల్లులు, మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం లక్ష్యా లను మార్చి, గాంధీ పేరును మార్చి వివిజి రాంజి చట్టం 2025 తీసుకొచ్చి వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టుతోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్ముల రామ్మూర్తి, సహాయ కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా, ఉపాధ్యక్షులు లంకదాసరి అశోక్, సహాయ కార్యదర్శులు బత్తిని సదానందం గౌడ్, గుంట రాజేందర్, ఇల్లందుల రాములు , దుర్గాప్రసాద్, అశోక్, రసమల్ల కుమార్, బొట్ల కుమారస్వామి, ఓదేలు, బొట్ల చక్రపాణి, రసమల్ల దీన, రవి, సమ్మయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## దామెర గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**దామెరజనవరి 26, ప్రభాతవార్త,**

దామెర:దామెర గ్రామ పంచాయతీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమములో నూతన సర్పంచ్ గరిగే కల్పనా మాట్లాడుతూ ఎన్నో త్యాగాల ఫలితంగా ఎందరో మహానుభావుల ప్రాణధర్పణ ఫలితంగా స్వతంత్రం సిద్ధించిందని, అలాంటి స్వతంత్రాన్ని అనుభవించుటకు అంబేద్కర్ లాంటి మమహనుభావుల నాయకత్వనా రాజ్యాంగాన్ని రచించి అమలు చేసిన రోజును రిపబ్లిక్ డే గా జరుపుకుంటున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గరిగే కల్పనా కృష్ణమూర్తి ఉప సర్పంచ్ బత్తుల రాజు, మాజీ సర్పంచ్ శంకర్, పోలేం కృపాకర్ రెడ్డి, మరియు వార్డు సభ్యులు, పంచాయతీ సెక్రటరీ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా "గణతంత్ర్య దినోత్సవ" వేడుకలు

**.హన్మకొండ బ్యూరో.జనవరి 26.(ప్రభాత వార్త)**

గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో అధ్యక్షుడు వేముల నాగరాజు జాతీయజెండా ఆవిష్కరించిన అనంతరం కార్యక్రమానికి హజరైన జర్నలిస్టులు జాతీయగీతాలాపన చేశారు. ముందుగా రాజ్యాంగనిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మహాత్మాగాంధీ చిత్రపటాలకు అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి వేముల నాగరాజు, బొల్లారం సదయ్య, బొల్ల అమర్ లు పూలమాలలు వేసి నివాలులర్పించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ క్లబ్ అభివృద్ధి విషయంలో ఎన్ని ఒత్తిడిలు వచ్చినా తగ్గేదే లేదని చెప్పారు. ఎన్పీడీసీఎల్ సహాయంతో వెనకవైపు కాంపౌండ్ వాల్, ముందు వైపు, ఉత్తరంవైపు ప్రహరీ గోడ గౌరవ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారి నిధులతో నిర్మించుకున్నామని అన్నారు. క్లబ్ కాంపౌండ్ లోపల సీసీ, గ్రీనరీని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి గారి సహకారంతో నెలరోజుల్లో పూర్తి చేయనున్నామని తెలిపారు. క్లబ్ నిధులను ఒక్కపైసా ఖర్చు చేయకుండా దాదాపు 50 లక్షల ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు చేశామని, చేస్తున్నామని చెప్పిన వేముల జర్నలిస్టుల చిరకాల కోరిక నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. ప్రైవేటు భూమిని కొనుగోలు చేసి గౌరవ సభ్యులకు అందించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని అన్నారు. మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీ కే శ్రీనివాస రెడ్డి గారు, టీయూడబ్ల్యూజే ,ఐజేయూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు శ్రీ కే విరహత్ అలీ గారు, శ్రీ రాంనారాయణ గారు, రాష్ట్ర హౌసింగ్ అండ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ శ్రీ వల్లాల వెంకటరమణ గారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ గాడిపెల్లి మధు గారు, హన్మకొండ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శ్రీ గడ్డం రాజిరెడ్డి గారు, శ్రీ తోట సుధాకర్ గార్లు,



పూర్వ అధ్యక్షులు శ్రీ గడ్డం కేశవమూర్తి, వివిధ హోదాల్లో ఉన్న వివిధ యూనియన్ల నేతలందరితో కలసి ఈ చారిత్రక కార్యక్రమం చేపట్టనున్నమని ప్రకటించారు.ఇంతటి కార్యక్రమానికి పూనుకున్న సందర్భంగా ఎదురయ్యే సవాల్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని అదేసమయంలో ఒకరిద్దరు కుంచిత మనస్తత్వం గల వ్యక్తులు చేసే తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో సభ్యత్వం కలిగిన 200 నుండి 250 మంది జర్నలిస్టులకు మొదటి విడతలో ఇంటిస్థలాలను అందిస్తామని, వచ్చేనెల 14వ తేదీ నుండి మొదటి వాయిదీ చెల్లింపునకు రెడీగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, జర్నలిస్టుల నేతలుప్రెస్ క్లబ్ బాధ్యులు పాల్గొన్నారు.!!!!!!!!!!క్లబ్ ఆవరణలో ఘనంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు జన్మదిన వేడుకలు. పెద్దఎత్తున హజరైన జర్నలిస్టులు.కేకే కట్ చేయించి, గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో నేతలు గాడిపెల్లి మధు, గడ్డం రాజిరెడ్డి,తోట సుధాకర్, గడ్డం కేశవమూర్తి,నల్లాల బుచ్చిరెడ్డి, బొల్లారం సదయ్య, బోల్ల అమర్, గోకారపు శ్యాం, బొడిగె శ్రీను,అల్లం రాజేష్ వర్మ,యంసాని శ్రీనివాస్,పొడిచెట్టి విష్ణువర్ధన్,వలిశెట్టి సుధాకర్,శ్రీకాంత్, నయీంపాషా,దిలీప్,మంచాల రాజు, అదుప సాంబశివరావు,కిరణ్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, వెంకట్, యువరాజు,రమేష్ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మండల వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నడికుడ,జనవరి 26(ప్రభత వార్త)**



:మండల వ్యాప్తంగా77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగాజరిగాయి. మండలవ్యాప్తంగా అన్ని ప్రభుత్వకార్యాలయాలు, విద్యా సంస్థలలోజాతీయజెండాలనుఆవిష్కరించారు.మండలకేంద్రంలోనితహశీల్దార్ కార్యాలయంలోతహశీల్దార్ రాణి,మండలప్రజాపరిషత్కార్యాలయంలో ఎంపీడీవో రామకృష్ణ, వివిధగ్రామాల్లోఆయాసర్పంచ్లుజాతీయా జెండానుఎగురవేశారు. ఈ సందర్భంగాభారతరాజ్యాంగనిర్మాత డా. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

# ఉత్తమ సేవా ప్రశంసా పత్రం అందుకున్న కాజిపేట్ రెవెన్యూశాఖ ఆర్ఐ,ఎం.శి

**కాజిపేట్ జనవరి26(ప్రభాతవార్త)**



కాజీపేట తాసిల్దార్ కార్యాలయం విధులు నిర్వహిస్తున్న ఆర్ఐ, ఎం.శివ ప్రశంసా పత్రం అందుకున్నారు.కాజిపేట్ తహసీల్దార్ కార్యాలయంలో పారదర్శకంగా,సకాలంలో ప్రజలకు సేవలు అందించినందుకు రెవెన్యూ శాఖలో అత్యుత్తమ సేవలు, భూ రికార్డుల,నిర్వహణ, ప్రజా సేవలో ప్రతిభ,కనబరిచినందుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ పరేడ్ గ్రౌండ్లో హనుమకొండ జిల్లా కలెక్టర్ల, స్నేహ శబరిస్ చేతుల మీదుగా ఆర్ఐ,ఎం.శివ ఉత్తమ సేవా ప్రశంసా పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా కాజిపేట్ మండల కార్యాలయం తాసిల్దార్ సిహెచ్.రాజు,డిటి,ఉమారాణి,ఆర్ఐ.కృష్ణారావు,ఆపరేటర్.శ్రీను,కార్యాలయ సిబ్బంది, నాయకులు, అభినందనలు తెలిపారు.

# ఉత్తమ సేవా ప్రశంసా పత్రం అందుకున్న శాయంపేట ఎస్సై జక్కుల పరమేష్.

**శాయంపేట,జనవరి 26,(ప్రభాతవార్త)**



శాయంపేట పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై జక్కుల పరమేష్ 2026 గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ( ఐపీఎస్ )చేతుల మీదుగా ఉత్తమ సేవ ప్రశంసా పత్రాన్ని సోమవారం అందుకున్నారు.ఉత్తమ సేవలు, ప్రతిభ కనబరిచినందుకు ప్రజలకు, పోలీసులకు,ఉన్నతాధికారులకు ఫ్రెండ్లీ పోలీసింగ్, నేరాలనియంత్రణలో చురుగ్గా వ్యవహరించినందుకు ప్రజా భద్రత కోసం ఫ్రెండ్లీ పోలీసింగ్ నినాదంతో పనిచేస్తూ ప్రజల నుండి మంచి స్పందన పొందినందుకు ఉన్నతఅధికారులు గుర్తించి గణతంత్ర దినోత్సవంన ప్రశంస పత్రాన్ని అందజేసి అభినందించారు. పోలీస్ శాఖలో నిరంతర కృషికి, సమాజ భద్రతకు అంకితభావానికి ఈ ప్రశంసా పత్రం ఎంతో గుర్తింపును,ప్రోత్సాహాన్ని ఇస్తుంది.ఈ సందర్భంగా శాయంపేట పోలీస్ తో పాటు ప్రజలు,పలువురు నాయకులు అభినందనలు తెలిపారు.

# జర్నలిస్టుల కమిటీకి ఉప సర్పంచ్ దైనంపెల్లి సుమన్ సన్మానం.

**శాయంపేట,జనవరి 26,(ప్రభాత వార్త)**

శాయంపేట మండలంలో నూతనంగా ఏర్పడిన జర్నలిస్టుల కమిటీకి శాయంపేట గ్రామ ఉపసర్పంచ్ దైనంపెల్లి సుమన్ సోమవారం శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బిఆర్ఎస్ నాయకులు గడిపే విజయ్,దైనంపల్లి సుమన్, గాజె రాజేందర్, మారేపల్లి మోహన్, దైనంపల్లి పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ బండ కి భూమి పూజ చేసిన మంత్రి పొన్నం భూమి విరాళం దాతకు శాలువాతో సన్మానం

**భీమదేవరపల్లి: జనవరి 26 (ప్రభాత వార్త**

)హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రంగాయపల్లి గ్రామ పంచాయతీ కి బతుకమ్మ బండకి మంత్రి పొన్నం ప్రభాకర్ భూమి పూజ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మహిళలు ఆడుకోవడానికి 40 లక్షల విలువైన 33 గుంటల భూమిని లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి విరాళంగా ఇవ్వడం చాలా శుభ పరిణామం అని అన్నారు. మంత్రి భూ విరాళం ఇచ్చిన దాతను శాలువాతో సన్మానించారు.గ్రామానికి బతుకమ్మ పండుగ కు బతుకమ్మ ఆడుకోవడానికి స్థలం విరాళం ఇవ్వడంపై వాటికి అభినందనలు తెలుపుతున్న తిరుపతి రెడ్డి స్వంత స్థలం గ్రామానికి ఉపయోగపడేలా కేటాయించడం జరిగింది .బతుకమ్మ ఆడుకోవడానికి ఉపయోగపడే విధంగా ఈ స్థలాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటా అనే మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రంగయ్య పల్లి గ్రామ సర్పంచ్ రజిత మహేష్ , ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య ,వంగర గ్రామ సర్పంచ్ సృజన రమేష్, కాంగ్రెస్ నాయకులు బొమ్మ శ్రీరామ్, ఆదర్ రవీందర్, గజ్జల సురేష్, కేతిరి లక్ష్మారెడ్డి, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దామెర మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు

దామెర మండలం జనవరి 26,ప్రభాత వార్తామెర మండల కేంద్రం లో అంబేద్కర్ సర్కిల్ లో ఘనంగా గణతంత్ర వేడుకలు జరిగాయి. 12వ వార్డ్ మెంబెర్ సధ్నిర వంశీ జండా ఆవిష్కరించారు,అలాగే పలువురు నేతలు యూత్ పిల్లలకూ ఘనతంత్ర దినం గురుంచి వివరించారు. ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగల ఫలితంగా ఏర్పడిన స్వాతంత్ర భారతదేశన్ని పరిపాలించుకునే హక్కు భారత రాజ్యాంగం ద్వారా ఏర్పడిందనీ దాన్ని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమం లో 12వ వార్డు మెంబెర్ సదిరం వంశీ, కర్ణాకర్, కట్టయ్య, సదిరం పోచయ్య, లింగయ్య, ప్రసాద్, వినీల్, కొనగాని రాజు, అర్థం రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ములుకనూరు సహకార సొసైటీలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

భీమదేవరపల్లి జనవరి 26:(ప్రభాత వార్త)ములుకనూరు సహకార గ్రామీణ పరపతి మరియు మార్కెటింగ్ సొసైటీ ఆవరణలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును పురస్కరించుకొని కార్యాలయం వ్దసంఘ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, త్రివర్ణ పతాకానికి వందనం సమర్పించారు.సంఘ జనరల్ మేనేజర్ మారుపాటి రాం రెడ్డి సహకార జెండాను ఎగురవేశారు.రాజ్యాంగ స్పూర్తితో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మెలగాలని పిలుపునిచ్చారు.

# దామెర మండల కేంద్రం లో ఎమ్మెల్యే రేవూరి పర్యాటన

**పోలీస్ స్టేషన్,వి ఓ కార్యాలయం కోసం స్థల పరిశీలన..**

**సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడి కుటుంబనీకి పరామర్శ**

**దామెర జనవరి26, ప్రభాతవార్త**

దామెర మండలం లో ప్రభుత్వ కార్యాలయాలు నెలకోల్పడం కోసం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పలువురు తో కలిసి స్థలం పరిశీలన చేశారు. సోమావారం దామెర మండల పర్యాటన లో భాగంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పలు విషయాలు పై సంబంధిత అధికారులు,గ్రామ పెద్దల తో చర్చించారు.పోలీస్ స్టెషన్ నూతన కార్యాలయం కోసం స్థలాన్ని పరిశీలించారు.అలాగే వి ఓ ఆఫీస్ నెలకోల్పడం కోసం ఊరు శివారు లోని స్మశానం వాటిక వద్ద ఉన్న ప్రభుత్వ స్థలం లో ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందని అధికారుల కు తగు సూచనలు,సలహాలు చేశారు. అనంతరం దామెర మండలంలోని సీనియర్ కార్యకర్త తాటికొండ వీర సోములు మరణించిన కారణంగా వారి కుటుంబన్ని పరామర్శించారు అన్ని విధాల వారి కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు దూరిశెట్టి బిక్షపతి, మాజీ సర్పంచ్ సదిరం సునీత పోచయ్య, లేదేల్లా సర్పంచ్, బొంకురి రవి, బిళ్ళ రమణారెడ్డి వార్డ్ మెంబెర్స్ ఇమ్మడి భారతి రజినీకార్, సధ్నిర వంశీ,ఈరెల్లి హరీష్, అమ్ముల రవికుమార్, దామెర సతీష్, వినీల్ పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన రెపరెపలాడిన జాతీయ జెండా

నర్సింహులపేట జనవరి 26 ప్రభాత వార్త

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో సోమవారం జాతీయ



జెండాను ఘనంగా ఎగరవేశారు ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రమేష్ ఎంపీడీవో రాధిక వెలుగు కార్యాలయంలో ఏపీఎం రాములు పోలీస్ స్టేషన్లో ఎస్సై సురేష్ పశు వైద్య కార్యాలయంలో డాక్టర్ సౌమ్య రైతు వేదిక కార్యాలయంలో ఏవో వినయ్ కుమార్ బిసి గురుకుల పాఠశాలలో వార్డెన్ భాస్కర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్రావు శ్రీనివాస్ రెడ్డి అంబేద్కర్ యువజన వెంకట్రాం నరసయ్య గుండాల బిక్షం ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఘనంగా ఎగరవేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెదమాముల యాకయ్య ఉపసర్పంచ్ యాకయ్య వివిధ రాజకీయ పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో యువత పాత్ర కీలకం

### సర్పంచ్ రాజేందర్ నాయక్

నరసింహుల పేట జనవరి 26 ప్రభాత వార్త

గ్రామ అభివృద్ధికి యువత పాత్ర చాలా కీలకమని గోపతండ సర్పంచ్ అజ్మీర రాజేందర్ నాయక్ అన్నారు. సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి రబీనా బేగం ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించి అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం చాలా గొప్పదని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను నేటి సమాజంలో యువత ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంగన్వాడి సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## కష్టపడి చదివి తల్లితండ్రుల కలలను సాకారం చేయాలి

### మండల విద్యాధికారి రామ్మోహన్ రావు

నర్సింహులపేట,జనవరి26 ప్రభాతవార్త

కష్టపడి చదివి తల్లితండ్రుల కలలను సాకారం చేయాలని మండల విద్యాధికారి రామ్మోహన్ రావు,1994 95 కు చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు అన్నారు.సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతిలో మొదటి ర్యాంకు వచ్చిన వారికి రూ.5వేలు,రెండవ స్థానం వచ్చిన వారికి రూ.3వేలు,మూడవ స్థానం వచ్చిన వారికి రూ.15వందలు విద్యార్థులకు ప్రైజ్ మనీ కింద అందజేశారు.ఈ సందర్భంగా 94 95 పూర్వ విద్యార్థి సలుగు నరసయ్య మాట్లాడుతూ.. తల్లిదండ్రుల కలలను సహకారం చేయాలని కష్టపడి చదివి ప్రయోజకులు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారి రామ్మోహన్ రావు,ఉపాధ్యాయుల బృందం,పూర్వ విద్యార్థులు గుండాల భిక్షం,శ్రీనివాస చారీ,మదార్ తదితరులు ఉన్నారు.



## యుపిఎస్ లో గణతంత్ర వేడుకలు

నెల్లికుదురు,జనవరి 26 ప్రభాత వార్త



ఎంపీ యుపిఎస్ నైనాల పాఠశాల లో హెచ్ఎం ఏవీ సంజీవరావు అధ్యక్షతన ,సర్పంచ్ శ్రీమతి యాసం సంధ్య గారు,మరియు ఉప సర్పంచ్ శ్రీ పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్ ,పాఠశాల చైర్మన్ రాధిక ,మరియు వార్డు మెంబర్స్ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్దలు శ్రీ చిర్ర శ్రీనివాస్ గౌడ్,దండంపెల్లి వెంకట సాయిలు పాఠశాల ప్రాంగణంలో జాతీయ నాయకుల చిత్రపటాలకు పెయింటింగ్ ఖర్చులు ఇచ్చారు. గ్రామస్తులై శ్రీ ఒర్సు సమ్మయ్య గారు పాఠశాల ప్రాంగణంలో వేదికపై రేకుల షెడ్డు నిర్మాణం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది దీనికి ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులుఆనందం వ్యక్తం చేశారు.విద్యార్థులకు నైనాల గ్రామ యూత్ సభ్యులు నైనాల సూపర్ టైగర్స్ అసోసియేషన్,ఆర్.ఎం.పి డాక్టర్ శ్రీ ఖమ్మంపాటి యాకయ్య,నాలుగవ వార్డు నంబరు శ్రీ యాసం వెంకటేశ్వర్లు,మూడవ వాడు నెంబరు శ్రీమతి ఎలేంద్ర, తల్లిదండ్రుల నుండి శ్రీ జాగిరి లింగరాజు గారు బహుమతులు ప్రధానం చేశారు.పాఠశాల ఉపాధ్యాయులు మండల రాజు గారి ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యం నిర్వహించారు.విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు చూసి గ్రామస్తులు అందరూ ఆనందం వ్యక్తం చేశారు.ఇలాంటి ఉపాధ్యాయుడు ప్రతి పాఠశాలలో ఉండాలని కొనియాడారు.ప్రధానోపాధ్యాయులు శ్రీ ఏవి సంజీవరావు గారు మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం గ్రామస్తుల సహకారంతో మా పాఠశాల విద్యార్థుల సంఖ్యను పెంచుకునే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.సర్పంచ్ శ్రీమతి ఈ యాసం సంధ్య గారు,ఉప సర్పంచ్ శ్రీ పెనుమాండ్ల ఉపేందర్ గౌడ్ గారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ఎల్లవేళలా మా సహకారాన్ని అందిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్య ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమయ్య రాంబాబు రాజు రాకేష్ సునీల్ మరియు లోకేందర్ తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్‌కు ఆలయకమిటీ అభినందన

గూడూరు, జనవరి 26, ప్రభాతవార్త

గూడూరు మేజర్ గ్రామపంచాయతి సర్పంచ్‌గా నూతనంగా ఎన్నికైన వాంకుడోతు సునిత, కొమ్మాలునాయక్ దంపతులను, ఉపసర్పంచ్ చంటి స్వామిని స్థానిక సనాతన శివాలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈమేరకు ఆలయ కమిటీ చైర్మన్ ఏపూరు రవీందర్‌రెడ్డి, అధ్యక్షుడు గాదె సాగర్‌ల ఆధ్వర్యంలో కమిటీ ప్రతినిధులు సర్పంచ్, ఉపసర్పంచ్‌లను శాలువాలతో సత్కరించి దేవతామూర్తులతో ఉన్న చిత్రపటాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఇనుముల యాకాంబ్రం, దారావతు శ్రీను, పత్తెం వెంకన్న, కాంగ్రెస్‌పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, మైనారిటీసెల్ జిల్లా కార్యదర్శి ఎండి రసూల్, ఆలయ అర్చకులు భానుప్రకాష్‌శాస్త్రి, పాండే, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఇనుగుర్తిలో ఘనంగా గణతంత్ర వేడుకలు

### రాజ్యాంగం ద్వారానే అందరికీ సమానమైన హక్కులు

### ప్రసంగించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

ఇనుగుర్తి, జనవరి 26, ప్రభాతవార్త:

ఇనుగుర్తి మండల కేంద్రంలోని 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయలు ఎంపీడీవో ఆఫీస్, ఎమ్మార్వో ఆఫీస్, పోలీస్ స్టేషన్ లో,ఇనుగుర్తి గ్రామపంచాయతీ నందు, గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో, రైతు వేదికలో, పశు వైద్యశాలలో అంబేద్కర్ యువజన సంఘం యందు, ప్రవేటు పాఠశాలల యందు, పార్టీ కార్యాలయల యందు వివిధ ప్రధాన కూడలి యందు ఏర్పాటు చేసిన జాతీయ జెండా పండుగను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తమ్మడపల్లి కుమార్ మాట్లాడుతూ.... భారతదేశ బ్రిటిష్ పాలన నుంచి స్వేచ్ఛ, స్వాతంత్రం పొందడం కోసం తమ ప్రాణాలను అర్పించిన సంఖ్యాక అమరవీరులకు నివాళులర్పిస్తున్నానని తెలిపారు. గణతంత్ర దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదని.. ఇది మన స్వాతంత్ర సమరయోధుల



త్యాగాలను గౌరవించడం, రాజ్యాంగ విలువలను పరిరక్షి ంచడం, ఆ గొప్ప వైవిధ్యంలో ఐక్యతను బలోపేతం చేయడం అనే మన విధులు గుర్తు చేసి ఒక పవిత్రమైన సందర్భం అని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఇది భారత దేశ ఆత్మను ప్రతిబింబించే జాతీయ పండుగ అని అన్నారు. తదనంతరం ఇనుగుర్తి ప్రభుత్వ పాఠశాలలో క్విజ్ పోటీలు నిర్వహించిన సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు బొబ్బిలి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తన సొంత ఖర్చులతో విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. అదే విధంగా చీన్య తండ ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ జాటోత్ హరిచంద్ చీన్య తండ పాఠశాలలో ఉన్న విద్యార్థుల అందరికి ప్లేట్, గ్లాస్, అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వద్దిరాజు దేవేందర్,ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో పార్థసారథి, ఏఈఓ భాస్కర్, ఎంఈఓ రూపా రాణి, వెటర్నరీ డాక్టర్ రవీందర్, గురుకుల ప్రిన్సిపాల్ జయశ్రీ, వివిధ గ్రామాల సర్పంచులు మలిశెట్టి శోభన్, జాటోత్ హరిచంద్, ఉప సర్పంచ్ సత్తూరి యాదగిరి, వీసా కమిటీ మెంబర్ గుజ్జునూరి బాబురావు,మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి,వార్డు మెంబర్లు గోపందాస్ కృష్ణ, వేముల శ్రీనివాస్ నూర్జహాన్ రహీం, గుజ్జునూరి శ్రీకాంత్, నద్దునూరి ప్రశాంత్, బూర ఇస్తారి, దేవులపల్లి వెంకన్న, సురేష్,వివిధ పార్టీ నాయకులు బేతమల్ల చంద్రయ్య, గండు నాగన్న, పప్పుల వెంకన్న (108),చిన్నాల కట్టయ్య, గంజి రాజేందర్ రెడ్డి, పప్పుల వెంకన్న (టీచర్) , అనుమాండ్ల యాకుబ్ రెడ్డి,వల్లంల మురళి, బూర రజనీకాంత్, మంకాళి సలీం, కొలిపాక నారాయణ, మల్లెపాక రమేష్, చిట్టబోయిన క్రాంతి, గబ్బెట్టి సురేష్, తమ్మడపల్లి యాదగిరి, తమ్మడపల్లి పవన్, గుజ్జునూరి వెంకన్న, కొట్టం మహేందర్ రెడ్డి,పసునూరి జంపయ్య, నాగెల్లి మురళి, కిరణ్, మోటమారి యాకసాయిలు, బేతమల్ల సురేష్, ఉబ్బని సాంబయ్య,చీదురు రాము, ఏసు,బేతమల్ల మనోజ్, నాగెల్లి సాగర్, కొరివి కోటి, జానీ, గ్రామ పంచాయతీ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు మైక్ సెట్ అందజేసిన సర్పంచ్

ఇనుగుర్తి, జనవరి 26, ప్రభాతవార్త,

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఇనుగుర్తి మండల కేంద్రంలోని లాలు తండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు స్థానిక సర్పంచ్ భూక్య లక్షీ ్మవెంకన్న 7 వేల రూపాయల విలువైన సౌండ్ సిస్టం (మైక్ సెట్)ను బహుకరించారు. పాఠశాల ఉపాధ్యాయుల అంకితభావం మరియు విద్యార్థుల విద్యాభివృద్ధిని గుర్తించిన సర్పంచ్, వారికి మరింత ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోరిగం రాములు, ఉపాధ్యాయులు వేణు మరియు విద్యార్థులు సర్పంచ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.మైక్ సెట్ అందుబాటులోకి రావడం వల్ల పాఠశాల ప్రార్థన సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ సులభతరం అవుతుందని ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేసారు.



# ఎడపల్లిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ మోతే నీలరాణి-సాంబయ్య**

**-భావిభారత పౌరులకు ప్రోత్సాహక బహుమతుల పంపిణీ**

మహాదేవపూర్, జనవరి 26, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం ఎడపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. గ్రామ సర్పంచ్ మోతే నీలరాణి సాంబయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గ్రామస్తులతో కలిసి త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు.

**-రాజ్యాంగ విలువలను కాపాడుకుందాం..**

ఈ సందర్భంగా సర్పంచ్ మోతే నీలరాణి-సాంబయ్య మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన హక్కులను, బాధ్యతలను గౌరవించాలని కోరారు. రాజ్యాంగ స్ఫూర్తితో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష ్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల సేవలను స్మరించుకుంటూ, నేటి యువత దేశ సేవలో ముందుండాలని ఆకాంక్షి ంచారు.

**-ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు..**

స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామస్తులను విశేషంగా అలరించాయి. విద్యార్థుల దేశభక్తి గీతాలు, నృత్య రూపకాలు దేశభక్తిని చాటిచెప్పడమే కాకుండా కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం విద్యార్థుల ప్రోత్సాహార్థం వారికి ప్లేట్లు, గ్లాసులు మరియు స్టేషనరీ మెటీరియల్‌ను సర్పంచ్ పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో ఉప సర్పంచ్ గోగుల రాజా మద్దుల కృష్ణ, పంచాయతీ కార్యదర్శి మహేష్, వార్డు సభ్యులు చేకూర్తి శేఖర్, కుమ్మరి రాజమణి, ఉపేందర్, మోతె నాగమణి-సమ్మయ్య, సోన్నారి శ్యామ్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు మరియు భారీ సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహదేవపూర్ బాలికల పాఠశాలలో మిన్నంటిన గణతంత్ర వేడుకలు..

**-విజేతలకు బహుమతులు అందజేసిన సర్పంచ్ హసీనా బానో**

మహాదేవపూర్, జనవరి 26, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. దేశభక్తి స్ఫూర్తిని చాటుతూ విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. -ఉత్సాహంగా క్రీడా పోటీలు..

రిపబ్లిక్ డేను పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాస రచన మరియు వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు గ్రామ సర్పంచ్ హసీనాబానో అక్బర్ ఖాన్, ఉపసర్పంచ్ శ్రీజ, మరియు వార్డు సభ్యులు కలిసి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను వారు అభినందించారు.

**-ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు..**

వేడుకల్లో భాగంగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా లేసుమ్ డాన్స్, దేశభక్తి నృత్యాలు ఆహూతులను అలరించాయి. విద్యార్థినులు సాహసోపేతంగా ప్రదర్శించిన పిరమిడ్ విన్యాసాలు అందరినీ మంత్రముగ్ధులను చేశాయి. పాఠశాలకు విచ్చేసిన అతిథులకు విద్యార్థులు మార్చింగ్ చేస్తూ గౌరవ వందనం సమర్పించారు.

**-ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలి..**

కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో యువత పాత్ర కీలకమని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని దేశాభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహదేవపూర్ జెడ్పీ పాఠశాలకు పూర్వ విద్యార్థుల మహోన్నత విరాళం..!

**-అమ్మ ఒడికి అండగా పాఠశాలకు సౌండ్ సిస్టమ్ బహుకరణ**

**-పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల భాగస్వామ్యం స్ఫూర్తిదాయకం..**

**-మహాదేవపూర్ సర్పంచ్ హసీనా బానో-అక్బర్ ఖాన్**

మహాదేవపూర్, జనవరి 26, ప్రభాతవార్త



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో 1998-99 10వ తరగతి బ్యాచ్ విద్యార్థినులు రూ.34,500 విలువైన సౌండ్ సిస్టమ్‌ను పాఠశాలకు విరాళంగా అందజేశారు.

**-సౌండ్ సిస్టమ్ ప్రారంభం..**

ఈ సౌండ్ సిస్టమ్‌ను మహాదేవపూర్ గ్రామ సర్పంచ్ హసీనా అక్బర్ ఖాన్ చేతుల మీదుగా ప్రారంభించారు. దాతలలో ఒకరైన అన్కారి కళాధర్ మాట్లాడుతూ.."విద్యార్థులు ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. మీరూ సమాజ సేవలో పాల్గొనాలి" అని సూచించారు.

**-ప్రధానోపాధ్యాయుడి స్పందన..**పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. "ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సమాజం భాగస్వామ్యం ఉంటే అభివృద్ధి సులభమవుతుంది" అని పేర్కొన్నారు. దాతలైన జనగామ రజిత, వెలగందుల నాగభూషణం, అన్కారి కళాధర్, గడ్డం శ్రీనివాస్, ఉదరి గట్టయ్య, దాగం సంతోష్, ఎండి ఉస్మాన్, బడకల జగదీశ్వర్, మేరుగు శ్రీనివాస్, పిడుగు కొమురయ్య మరియు స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వస్తువును సద్వినియోగం చేసుకొని విద్యార్థులు స్ఫూర్తి పొంది సమాజాభివృద్ధికి భాగస్వాములు కావాలని, పాఠశాల అభివృద్ధికి వారి సహకారం ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షి ంచారు. ఉపాధ్యాయులు కూడా దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి. సరిత, మడక మధు, పి.సుధారాణి, డి.సరితదేవి, ఎండి హోలీ పాషా, జి. శ్రీనివాస్, ఎస్‌పి. వసుదప్రియ, ఇ.వీరేశం, పీ.సమ్మయ్య, బి. లీలారాణి, జె.రజిత, సాహెదా బేగం, ప్రసూన, పూర్ణిమ, ఎం. దీపిక, ఎం.ఆంజనేయులు, అజమాత్ పాషా పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన ఎస్పీ సంకీర్త్

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మాతృభూమి కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేసిన ఫలితంగా మనకు లభించిన భారత రాజ్యాంగం అమూల్యమైనదని పేర్కొన్నారు. ఆ మహనీయుల త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ప్రతి పౌరుడిపై ఉందన్నారు. రాజ్యాంగ విలువలు, ఆశయాలకు లోబడి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుత పౌరులుగా జీవించాలని, ఎలాంటి భేదాభిప్రాయాలు లేని భారత నవసమాజ నిర్మాణమే రాజ్యాంగ లక్ష ్యమని జిల్లా ఎస్పీ అన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని, ప్రతి బాధితుడికి న్యాయం అందినప్పుడే భారత రాజ్యాంగానికి సార్థకత చేకూరుతుందని తెలిపారు. విధులను అంకితభావంతో నిర్వహించి ప్రజల మనసులు గెలవాలని సూచించారు. అనంతరం పోలీస్ విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 46 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీనరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# హరిత మేనేజర్ జక్కం సురేష్‌కు ఉత్తమ ప్రదర్శన పురస్కారం..

మహాదేవపూర్, జనవరి 26, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన వేడుకల్లో భాగంగా, పర్యాటక రంగంలో విశేష సేవలు అందించినందుకు గానూ కాళేశ్వరం హరిత హోటల్ మేనేజర్ జక్కం సురేష్ జిల్లా స్థాయి ఉత్తమ ప్రదర్శన పురస్కారంను (బెస్ట్ ఫర్మార్‌మెన్స్ అవార్డు) జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా అందుకున్నారు. హరిత హోటల్ నిర్వహణలో అంకితభావం చూపడమే కాకుండా, పర్యాటకులకు మెరుగైన వసతులు కల్పించడంలో మరియు అత్యుత్తమ సేవలు అందించడంలో సురేష్ కనబరిచిన ప్రతిభను ప్రభుత్వం గుర్తించి ఈ గౌరవాన్ని అందించింది. ఈ సందర్భంగా జక్కం సురేష్ మాట్లాడుతూ.. ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని, తన విజయంలో సహకరించిన సిబ్బందికి మరియు ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. జక్కం సురేష్ అవార్డు అందుకోవడం పట్ల పలువురు ప్రముఖులు, హోటల్ సిబ్బంది మరియు స్నేహితులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందనల జల్లు కురిపించారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

మహముత్తారం, జనవరి 26, ప్రభాతవార్త

మండల కాంగ్రెస్ అధ్యక్షులు పక్కల సడవలి ఆధ్వర్యంలో మహాముత్తారం మండల కేంద్రంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పక్కల సడవలి ఆధ్వర్యంలో, జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..దేశ స్వాతంత్ర్యానికి మరియు రాజ్యాంగ నిర్మాణానికి తమ ప్రాణాలను అర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని, వాటిని పరిరక్షి ంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, రాష్ట్రం మరియు దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కొండగొర్ల బాపు, మడిపెల్లి సమ్మయ్య, మాజీ మండల అధ్యక్షులు దుర్గయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు లింగమళ్ల రాజయ్య, డైరెక్టర్ పాగే రాజయ్య, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాబు, ఉప సర్పంచ్ పూజిత, సెల్ మండల అధ్యక్షుడు అనుప వెంకటయ్య, టౌన్ యూత్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సుధాకర్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ మధుకర్, గ్రామ యూత్ అధ్యక్షుడు, మడం ప్రసాద్, వార్డు మెంబర్లు నాగిడి మాంతక్క, కొండా నితిన్, బచ్చల లక్ష ్మణ్, జనగాం రాజయ్య, మడప తిరుమల, కొండ లావణ్య, పెరుమండ్ల రాజేందర్, సీనియర్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, మార్కా బాపు, నూకల రవి, నీల్నా రవి, దుర్గం సడవాలి, జాడి ఓదెలు, గంధం లచ్చయ్య, కొండ రామచంద్రం, జాడిబాపు, శ్రీపతి శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్లు రామటెంకి ప్రసాద్, దామరకుంట తిరుపతి, నాయకులు రాధారపు పోశయ్య, మంతెన రాజబాబు, యువజన కాంగ్రెస్ నాయకులు, రజాకర్, మార్పాక రాజేంద్రప్రసాద్, మంతెన వెంకటేష్, జోడ విజేందర్, కొండ గొర్ల అశోక్ బోడ సాగర్, రామిళ్ళ సురేష్, గుండాల మహేందర్, పుట్టల దేవేందర్, కొండ సుమన్, మరియు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలకు నగదు అందజేత..

మహముత్తారం, జనవరి 26, ప్రభాతవార్త



మహాముత్తారం మండలం స్తంభంపల్లి(పీపీ) గ్రామపంచాయతీ పరిధిలోని పాఠశాల విద్యా సాధనానికి గ్రామ ప్రజలు మొత్తం మద్దతు ఇవ్వడం జరిగింది. గ్రామ సర్పంచ్ చీపురు రాజు మల్లయ్య పాఠశాల అభివృద్ధికి 5,000 రూపాయలు మరియు ఉపసర్పంచ్ ధూపా నాయక్ గారు 1,000 రూపాయలు విరాళంగా అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు సుల్తాన్ పాషాకి ఈ నగదు విరాళాలు పాఠశాల ఆవరణలో జరిగిన సాధారణ సభలో అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ..“పాఠశాల విద్యా నాణ్యత మెరుగుపరచడానికి గ్రామ ప్రజలందరూ కలిసి పనిచేయాలన్నారు. ఇలాంటి విరాళాలు విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరుస్తాయి“ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్లు నవీన్, సదర్ లాల్, పంచాయతీ కార్యదర్శి వేణు, ఉపసర్పంచ్ ధూపా నాయక్, వార్డు సభ్యులు, విద్యార్థులు, గ్రామస్తులు మొత్తం భాగస్వాములుగా పాల్గొన్నారు. అందరూ ఈ కార్యక్రమాన్ని స్వాగతించి, గ్రామంలో విద్యా అభివృద్ధికి మరిన్ని చర్యలు పట్టాలని అభిప్రాయపడ్డారు. ఈ విరాళాలతో పాఠశాలలో కొత్త వసతి సౌకర్యాలు, బోధనా సామాగ్రి కొనుగోలు చేసి విద్యార్థులకు మంచి వాతావరణం కల్పించేందుకు ప్రణాళిక రచించినట్లు ప్రధానోపాధ్యాయుడు తెలిపారు.

## దశదినకర్మకు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆర్థిక సహాయం

మహముత్తారం, జనవరి 26, ప్రభాతవార్త



మహాముత్తారం మండల అధ్యక్షులు రామగిరి రాజు, ప్రధాన కార్యదర్శిలు లింగమళ్ళ శంకర్ పులియల సురేష్ ఆదేశాల మేరకు, మహాముత్తారం మండలంలోని నిమ్మగూడెం గ్రామానికి చెందిన పిల్లి సమ్మయ్య దశ దిన కర్మకు పులియాల సురేష్ ఆధ్వర్యంలో 25 కేజీల రైస్ బ్యాగ్ అందించడం జరిగింది. అనంతరం వారిని పరామర్శించి మీ కుటుంబానికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఎప్పుడు అండగా ఉంటుందని వారు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కార్యవర్గ సభ్యులు జనగాం రాజయ్య, పులియాల రమేష్, పులియాల దుర్గేష్ వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జీలపల్లిలో గ్రామ పంచాయితీ స్థాయి క్రికెట్ క్రీడలు

మహముత్తారం, జనవరి 26, ప్రభాతవార్త

మహాముత్తారం మండలంలోని జిలపల్లిలో సర్పంచ్ కొడిపే రాజు ఆధ్వర్యంలో సోమవారం గ్రామ స్థాయి క్రికెట్ క్రీడాలను నిర్వహించారు. ఘనతంత్ర దినోత్సవంలో భాగంగా క్రిడాకారులకు క్రీడలు నిర్వహించాలనే ముఖ్య ఉద్దేశంతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి గెలుపొందిన టీమ్‌కు బహుమతి అందజేయడం జరిగిందని అయన అన్నారు. జిలపల్లి ప్రథమ మరియు బెస్ట్ రన్నర్ జిలపల్లికి దక్కినట్లు అయన తెలిపారు. గెలుపు ఓటములు సహజమాని ఈరోజు ఓటమి రేపటి గెలుపుకు నాంది పలుకుతుందని అయన అన్నారు. ఈకార్యక్రమంలో గావిడి నరేష్ క్రీడాకారులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు స్టీల్ గ్లాస్‌ల పంపిణీ..

మహముత్తారం, జనవరి 26, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని స్థానిక ఎంపీపీఎస్ మహాముత్తారం పాఠశాలలో సోమవారము ఉదయము 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు చేరి ప్రభాకర్ ఆధ్వర్యంలో రాగి జావా కొరకు 90 స్టీల్ గ్లాసులు మండల విద్యాధికారి రవీందర్ రెడ్డి చేతుల మీదుగా సర్పంచ్ కొండగొర్ల బాబు, ఉపసర్పంచ్ రామినేని పూజిత, డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి తిరుపతి, జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు దేవ్ సింగ్ పాఠశాల ఉపాధ్యాయులు ఎం.కవిత, ఎస్ అపర్ణ, బి అనిల్, ఏ శారదా, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రోజా, సిఆర్పి కవిత, ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ శ్యామల, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్ ఐఆర్పి శ్రీనివాస్ విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు నృత్యాలతో డంబుల్స్‌తో అలరించారు.

## ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రం అందుకున్న ప్రొఫెసర్ వెంకటరత్నం

భూపాలపల్లి రూరల్, జనవరి 26, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఈఎన్టి ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ చెలమల్ల వెంకటరత్నం ఉద్యమ ఉద్యోగిగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఉత్తమ ఉద్యోగిగా డాక్టర్ వెంకటరత్నం భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ , జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సంకీర్త చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రశంస పత్రాన్ని అందుకున్న వెంకటరత్నం కు సూపరిండెండెంట్ రాజేంద్రప్రసాద్, ఆసుపత్రి సిబ్బంది పలువురు అభినందనలు తెలిపారు.

## మహముత్తారం ఎస్సైకి ఉత్తమ సేవా పురస్కారం..

మహముత్తారం, జనవరి 26, ప్రభాతవార్త



77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా పోలీసు శాఖలో విశిష్ట సేవలు అందించిన అధికారులకు జిల్లా యంత్రాంగం పురస్కారాలు అందజేసింది. మహముత్తారం పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ మహేందర్ కుమార్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, మరియు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా “ప్రెసిడెంట్స్ మెడల్ ఫర్ డిస్టింగ్విష్డ్ సర్వీస్” అవార్డును అందుకున్నారు. జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జరిగిన ప్రధాన కార్యక్రమంలో, జిల్లా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. విధి నిర్వహణలో ఎంతో ధైర్యసాహసాలు మరియు అంకితభావం ప్రదర్శించిన పోలీసు సిబ్బందిని ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. మహముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ చేసిన సేవలను కొనియాడుతూ, ప్రశంసాపత్రం మరియు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇతర జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, మరియు పోలీసు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అవార్డు అందుకున్న ఎస్సైకి పోలీసు అధికారులు, సిబ్బంది, మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

## ప్రజా ప్రభుత్వానికి ఎల్లప్పుడూ ప్రజల ఆశీర్వాదాలు ఉండాలి

### మంత్రి పొంగిలేటి శ్రీనివాస రెడ్డి

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, జనవరి 26:




ప్రజల కోసం కష్టపడుతున్న ప్రజా ప్రభుత్వానికి ఎల్లప్పుడూ ప్రజల ఆశీర్వాదాలు ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగిలేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించిన మంత్రి పొంగులేటి భూపాలపల్లి మున్సిపాలిటీలో రూ.2 కోట్లతో నిర్మించనున్న బంజారా భవన్ కు, రూ. 2 కోట్లతో చేపట్టనున్న కూడళ్ల అభివృద్ధి పనులకు, రూ. 11 కోట్లతో నిర్మించనున్న డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఆయన భూపాలపల్లి శాసనసభ్యులకు గండ్ర సత్యనారాయణతో కలిసి శంకుస్థాపనలు చేశారు. అనంతరం డా బిఆర్ అంబేద్కర్ కూడలిలో జరిగిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో తరతరాలుగా భూమి సాగు చేసుకుంటున్న రైతులు హక్కు పత్రాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రతి ఒక్కరికి పట్టాలు ఇస్తామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం పేదలను ఇబ్బంది పెట్టే ప్రభుత్వం కాదని, ప్రజల ప్రభుత్వమని ఆయన స్పష్టం చేశారు. రేగొండ మొగళ్లపల్లి మండలాల్లో తహసిల్దార్ కార్యాలయాలు, భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం నిర్మాణం చేపడతామని మంత్రి తెలిపారు. తరతరాలుగా భూములను సాగు చేస్తున్న రైతులకు ప్రజలు నచ్చి మెచ్చి తెచ్చిన భూ భారతి చట్టం ద్వారా హక్కు పత్రాలు కల్పిస్తామని తెలిపారు. ప్రతి మనిషికి ఆధార్ లాగా ప్రతి భూమికి భూదార్ ఇచ్చే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 514 గ్రామాల్లో సర్వే పూర్తిచేశామని, అలాగే ప్రతి జిల్లాలో 70 గ్రామాలు ఎంపిక చేసి సర్వే పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. తరతరాలుగా అనుభవిస్తున్న భూములకు పట్టాలు లేని వారికి హక్కు పత్రాలు ఇస్తామని తెలిపారు. సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. జిల్లాకు మొదటి విడత 3500 ఇండ్లు ఇచ్చామని, ఏప్రిల్ లో 3500 ఇండ్లతో పాటు మరో 500 ఇండ్లు అదనంగా మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. ఇంకా మూడుసార్లు రాష్ట్రంలో అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి ప్రభుత్వం పని చేస్తుందని ఆయన మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ పాలకులు కడుపునిండా విషయం పెట్టుకొని ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులపై అసభ్య పదజాలంతోమాట్లాడుతున్నారని ఆయన తెలిపారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుగిస్తే పేదవాళ్లకు ఒక్క ఇల్లు కూడా కట్టించలేదని పేదలు కోరికలు కూడా తీర్చలేదని ఇల్లు కడితే కమిషన్ రాదని కమిషన్ కోసం కాళేశ్వరం కట్టించారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తుంటే ఓర్వలేకపోతున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వం మంచి కార్యక్రమం చేయడానికి ప్రజలతో చర్చిస్తూ అమలు చేస్తున్నదని ఆయన తెలిపారు. మున్సిపల్ ఎన్నికలు తమ ప్రభుత్వానికి రెఫరెండం మని మంత్రి చాలెంజ్ చేశారు. ప్రజల కోసం కష్టపడి పని చేస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఎల్లప్పుడూ ఆశీర్వదించాలని, ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి ్ర, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ హరికృష్ణ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్లు కిష్టయ్య, శ్రీదేవి, వైస్ చైర్మన్ రాజేందర్, ఆర్టిఐ సభ్యులు రామచంద్రయ్య, మెప్మా పీడీ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

